
Downloaded from https:// www.studiestoday.com




రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ
తెలంగాణ, హైదరాబాదు.

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ



Free

# జాబిలి - 4
# తెలుగు వాచకం
## నాలుగో తరగతి


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


# ఋతువులు





వసంత ఋతువు వచ్చింది
వసుధకు అందం తెచ్చింది
పచ్చపచ్చని చిగుళ్ళతో
పరవశాన్ని కలిగించింది.

గ్రీష్మఋతువు వచ్చింది
ఎండలు మెండుగ తెచ్చింది.
మండే సూర్యుని జ్వాలలతో
మలమల జగతిని మాడ్చింది.



వర్ష ఋతువు వచ్చింది
వానలు వరదలు తెచ్చింది
ఊటల నీటిని నింపింది
ఉర్వికి ఊరటనిచ్చింది.



శరదృతువు వచ్చింది
చల్లని వెన్నెల నిచ్చింది
కార్తికదీపం వెలిగింది
పుడమిన కాంతులు నింపింది.

హేమంత ఋతువు వచ్చింది
హిమబిందువులను తెచ్చింది
ముత్యపు ముగ్గులు పరిచింది
ముద్దూ మురిపెము పంచింది

శిశిరఋతువు వచ్చింది
చెట్ల ఆకులను రాల్చింది
చెట్లను మోడులు చేసింది
వసంత లక్ష్మిని పిలిచింది.



# తెలుగు తిథులు

**తాతయ్య** : శశాంక్, రమ్యా ఎక్కడ ఉన్నార్రా? రండి ఇటు.

**శశాంక్** : వస్తున్నం తాతయ్యా! బయట వెన్నెల ఎంత మంచిగుందో!

**తాతయ్య** : అందుకే రమ్మంటున్న!

**శశాంక్** : తాతయ్యా! వెన్నెల ఎప్పుడూ ఇలాగే ఉంటే ఎంత మంచిగుంటుందో!

**తాతయ్య** : వెన్నెల ప్రతి రోజూ ఇలా ఉండదురా! పూర్ణిమ వరకు ఉంటుంది.

**రమ్య** : తరవాత ఏమైతుంది తాతయ్యా?

**తాతయ్య** : పూర్ణిమ తరవాత వెన్నెల తగ్గుతూ ఉంటుంది. అమావాస్యకు పూర్తిగా చీకటి అవుతుంది. పూర్ణిమ, అమావాస్య రెండూ 15 రోజులకొకసారి వస్తాయి. అంటే నెలలో మొదటి 15 రోజుల తరవాత పూర్ణిమ వస్తే ఆ తరవాత 15 రోజులకు అమావాస్య వస్తుంది.

**రమ్య** : అంటే నెలకు 30 రోజులు గదా తాతయ్యా!


**తాతయ్య** : పాడ్యమి నుంచి పూర్ణిమకు 15 రోజులు. పూర్ణిమ మరుసటి రోజున వచ్చే పాడ్యమి నుంచి అమావాస్య వరకు 15 రోజులు.

**శశాంక్** : "పాడ్యమి" అంటే ఏమిటి తాతయ్యా?

**తాతయ్య** : ఓహో! పాడ్యమి అంటే కూడా నీకు తెలువదు కదా! ప్రతి నెలలో 1వ తేదీ, 2వ తేదీ, 3వ తేదీ ఇలా 30లేదా 31వ తేదీ వరకు వస్తాయని మీకు తెలుసుకదా! కాని, తెలుగులో వీటిని తేదీలు అనరు తిథులు అంటారు. పాడ్యమి, విదియ, తదియ అంటూ పూర్ణిమ లేదా అమావాస్య తిథి వరకు వచ్చే 15 తిథులను ఒక పక్షం అంటారు. ఒకటి శుక్ల పక్షం మరొకటి కృష్ణ పక్షం. తెలుగులో ఒక్కోరోజును ఒక్కో తిథిగా పిలుస్తారు. పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమి, షష్ఠి, సప్తమి, అష్టమి, నవమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి, పూర్ణిమ లేదా అమావాస్య.

**రమ్య** : తాతయ్యా! 15వ రోజును పూర్ణిమ లేదా అమావాస్య అని అంటారా?

**తాతయ్య** : ఔను. పాడ్యమినుంచి పూర్ణిమ వరకు ఉన్న 15 రోజుల్ని 'శుక్ల పక్షం' అంటారు. అట్లాగే పౌర్ణమి వెళ్ళిన పాడ్యమి నుంచి అమావాస్య వరకు ఉండే 15 రోజుల్ని 'కృష్ణ పక్షం' అంటారు.



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# జాబిలి - 4

## తెలుగు వాచకం

## నాలుగో తరగతి

### సంపాదకమండలి

**శ్రీ సువర్ణ వినాయక్,**
కో-ఆర్డినేటర్, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**ఆచార్య బన్న అయిలయ్య,**
తెలుగుశాఖ, కాకతీయ
విశ్వవిద్యాలయం, వరంగల్.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,**
ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి,
ముఖ్యమంత్రి కార్యాలయం,
హైదరాబాద్, తెలంగాణ.

**డా॥ దహగాం సాంబమూర్తి,**
విశ్రాంత ప్రధానాచార్యుడు,
ఉపాధ్యాయ విద్యా కళాశాల వరంగల్.

**డా॥ ఎస్. రఘు,**
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ,
ఉస్మానియా విశ్వవిద్యాలయం,
హైదరాబాద్.

**డా॥ పత్తిపాక మోహన్,**
ఎడిటర్, తెలుగువిభాగం,
నేషనల్ బుక్ ట్రస్టు, ఇండియా,
హైదరాబాద్.

### విషయనిపుణులు

**డా॥ నన్నూరు ఉపేందర్ రెడ్డి,**
విశ్రాంత ఆచార్యుడు, సలహాదారు,
విద్యా సంస్కరణలు, పాఠశాల విద్యాశాఖ,
హైదరాబాద్, తెలంగాణ.

**డా॥ ఎం. భూపాల్,**
బాలసాహితీవేత్త,
అంబర్ పేట,
హైదరాబాద్, తెలంగాణ.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**శ్రీ ఎస్. జగన్నాథ రెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ కె. కృష్ణమోహన్ రావు**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక,
పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ బి. సుధాకర్**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
తెలంగాణ, హైదరాబాద్.

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"

తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

© Government of Telangana, Hyderabad

*First Published 2015*
*New Impressions 2016, 2017, 2018, 2019*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ - 2019-20**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ముందుమాట

తెలంగాణ రాష్ట్రం జూన్ 2, 2014 రోజున ఆవిర్భవించింది. మన రాష్ట్రంలో మన భాషతో కూడిన పాఠ్యపుస్తకాల ఆధారంగా పిల్లలు భాషను నేర్చుకోవాలి. తెలంగాణ సంస్కృతి, భాష, చరిత్ర మొదలైనవి పిల్లలు తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశాలను నిర్ణయించడానికి కమిటీని నియమించింది. కమిటీ సభ్యులు ప్రస్తుతం అమల్లో ఉన్న వాచకాలను సమీక్షించి తెలంగాణ ముద్ర ఉండేలా వాచకాలను రూపొందించడానికి కృషిచేశారు. తెలంగాణ రాష్ట్రంలో మన పిల్లల కోసం రూపొందిన తొలి వాచకం ఇది.

ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 అమలులోకి వచ్చినందున పిల్లలందరు నాణ్యమైన విద్యను పొందే హక్కును కల్గి ఉన్నారు. ప్రాథమిక స్థాయి పూర్తయ్యేసరికి పిల్లలందరూ చదువడం, అర్థం చేసుకోవడం, సొంతంగా రాయడం వంటి కనీస సామర్థ్యాలను కల్గి ఉండాలి. వీటిని సాధించిన పిల్లలకు ప్రాథమికోన్నత స్థాయిలో వివిధ విషయాల అభ్యసనం సులువవుతుంది. ప్రాథమిక స్థాయిలో మాతృభాషపైన పట్టుకల్గి ఉన్న పిల్లలు ఇతర భాషలను కూడా సులువుగా నేర్చుకోగల్గుతారు. వీటిని దృష్టిలో ఉంచుకొని పిల్లలందరు పొందాల్సిన సామర్థ్యాలను విద్యా ప్రమాణాలుగా నిర్ధారించారు. ఈ నూతన పాఠ్యపుస్తకం వీటిని సాధించడానికి వీలుగా వినడం-ఆలోచించి మాట్లాడడం, చదివి అర్థం చేసుకోవడం, స్వీయరచన, సృజనాత్మకత, పదజాలాన్ని వినియోగించడం, భాషను గురించి తెలుసుకొనడం, ఉన్నతమైన వైఖరులను కల్గి ఉండడం వంటి సామర్థ్యాల ఆధారంగా రూపొందించారు.

ఈ నూతన పాఠ్యపుస్తకంలోని పాఠ్యాంశాలను ప్రధానంగా ఐదు అంశాలను దృష్టిలో ఉంచుకొని ఎంపికచేశారు. అవి, 1. దేశభక్తి, విలువలు, మానవ సంబంధాలు 2. పిల్లల స్వభావం, శక్తి సామర్థ్యాలు, ఆసక్తులు 3. పర్యావరణం, ప్రకృతి, సమాజం 4. సంస్కృతి, సంప్రదాయాలు, భాషాభిరుచి 5. హాస్యం, కాల్పనికత, సృజనాత్మకత. వీటికి సంబంధించిన వివిధ ప్రక్రియల్లోని పాఠాలు పొందుపర్చారు. కథలు, కథనాలు, పద్యాలు, ఆత్మకథ, వ్యాసాలు, గేయకథల మొదలగు ప్రక్రియల్లో పాఠాలు ఉన్నాయి. ప్రతి పాఠం కూడా పిల్లల్లో ఆసక్తిని రేకెత్తించడానికి చిత్రంతో ప్రారంభం అవుతుంది. సొంతంగా చదువుకొని అర్థం చేసుకొనేలా సరళమైన భాష ఉన్నది. సాధించాల్సిన సామర్థ్యాల ఆధారంగా **'ఇవి చేయండి'** అనే శీర్షికతో అభ్యాసాలను పొందుపర్చారు. ఈ అభ్యాసాలు పూర్తి తరగతి, జట్టు, వ్యక్తిగత కృత్యాల రూపంలో ఉన్నాయి. పిల్లల్లో అంతర్లీనంగా ఉన్న సృజనాత్మకతను వెలికితీయుటకు పిల్లలే గేయాలు, సంభాషణలు, లేఖ వంటివి రాయడాన్ని ప్రోత్సహించేలా అభ్యాసాలు చేర్చారు. చదువడం, రాయడం నేర్చుకొన్న పిల్లలు మరింత మెరుగ్గా క్రమపద్ధతిలో భావవ్యక్తీకరణ చేయడానికి వీలుగా అభ్యాసాలు ఉన్నాయి. వీటితో పాటు భాషకు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానం పిల్లలు పొందేలా **'భాషను గురించి తెలుసుకొందాం'** అనే శీర్షికతో అభ్యాసాలు ఉన్నాయి.

పిల్లలు తమను తాము అంచనా వేసుకోవడానికి వీలుగా **'నేనివి చేయగలనా'**? అనే స్వీయ మూల్యాంకన కృత్యాన్ని చేర్చారు. పిల్లల్లో నిఘంటువును చూసే అలవాటును పెంపొందించడానికి వీలుగా పాఠ్యపుస్తకం చివర **'పదాలు-అర్థాలు'** జాబితాను చేర్చారు. అట్లే పఠనాభిలాషను, భావ ప్రసార నైపుణ్యాలను పెంపొందించడానికి **'ప్రాజెక్టు పనులను'** పొందుపర్చారు. ప్రాథమిక స్థాయి పూర్తయ్యేసరికి పిల్లలందరు తప్పనిసరిగ చదువడం, రాయడం చేయగల్గాలి. దీన్ని దృష్టిలో పెట్టుకొని వాచక ప్రారంభంలో చదువడం, రాయడం నేర్పడానికి సంసిద్ధత పాఠాలు చేర్చారు.

ఉపాధ్యాయులు ఈ పాఠ్యపుస్తకాన్ని భాగస్వామ్య పద్ధతుల్లో పిల్లలందరూ పాల్గొనేలా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. పిల్లలందరూ స్వేచ్ఛగా మాట్లాడేలా, ప్రశ్నించేలా చక్కటి వాతావరణాన్ని కల్పించాలి. బాల సాహిత్యం, కథల పుస్తకాలు, మేగజైన్ల వంటివి తరగతిలోనే అందుబాటులో ఉంచాలి.

పాఠ్యపుస్తకాల రూపకల్పనకోసం ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇచ్చి ప్రోత్సహించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గౌరవనీయులు **శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు** గారికి, గౌరవ విద్యాశాఖ మంత్రి **శ్రీ కడియం శ్రీహరి** గారికి, పూర్వ విద్యాశాఖ మంత్రి **శ్రీ జి. జగదీశ్ రెడ్డి** గారికి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి **శ్రీమతి రంజీవ్. ఆర్. ఆచార్య** గారికి, పాఠశాల విద్యాశాఖ పూర్వ సంచాలకులు **శ్రీ ఎమ్. జగదీశ్వర్** గారికి, ప్రస్తుత సంచాలకులు **శ్రీ టి. చిరంజీవులు** గారికి, ప్రభుత్వ సలహాదారు **డా॥ కె.వి.రమణాచారి** గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ వాచక రూపకల్పనలో పాల్గొన్న కమిటీ సభ్యులు, సంపాదక మండలి సభ్యులు, విషయ నిపుణులు, ఉపాధ్యాయులు, చిత్రకారులకు ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన తొలి వాచకం ఇది. కాబట్టి భాషాపరంగ లేదా ఇతర అంశాల గురించి విజ్ఞులు ఇచ్చే సలహాలు, సూచనలు ఎస్.సి.ఇ.ఆర్.టి. స్వీకరించి తగు చర్యలు చేపడుతుంది. ఈ వాచకం పిల్లల్లో భాషాభిరుచిని పెంచి ప్రాథమికోన్నతస్థాయికి అవసరమైన భాషాసామర్థ్యాల సాధనకు తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 31/01/2015 సంచాలకులు

స్థలం : హైదరాబాద్. రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ఉపాధ్యాయులకు సూచనలు

- ప్రాథమిక స్థాయి పూర్తయ్యేసరికి పిల్లలు తప్పనిసరిగా చదువడం, రాయడం చేయగలగాలి. పాఠాలు చదువగలగాలి, అర్థంచేసుకోగలగాలి.
- ఇందుకోసం పాఠాలకంటె ముందు సంసిద్ధత పాఠాలు ఉన్నవి. వీటి ఆధారంగా పిల్లలకు చదువడం, రాయడం అభ్యాసం చేయించాలి.
- సంసిద్ధత పాఠాల బోధనలో తప్పనిసరిగా వర్ణమాల, గుణింతాలు, ఒత్తుల చార్టులను సిద్ధం చేసుకోవాలి, వినియోగించాలి.
- జూన్, జూలై మాసాలను పూర్తిగా ఇందుకోసమే వినియోగించుకోవాలి.
- పాఠాల బోధన ఆగస్టు నుండి ఫిబ్రవరి వరకు జరుగాలి.
- 160 పనిదినాలు దృష్టిలో ఉంచుకొని ఈ పాఠ్యపుస్తకంలోని పాఠాలను రూపొందించారు. అంటే ఒక పాఠానికి సగటున 16 పనిదినాలు అవసరం. దీన్ని దృష్టిలో పెట్టుకొని 10 పాఠాలు చేర్చారు.
- పాఠ్యపుస్తకంలో పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల జాబితా ఉన్నది. సంవత్సరాంతానికి వాటిని పిల్లలు సాధించేటట్లు చూడాలి.
- మాతృభాషా బోధనకు ప్రతిరోజు 90 ని॥ల సమయం ఉంటుంది.
- ఈ 90 ని॥లలో మొదటి 45 ని॥లు ఉపాధ్యాయుడు బోధనాభ్యసన ప్రక్రియలకు వినియోగించాలి. రెండవ 45 ని॥లలో ఆ రోజు బోధించిన అంశం ఆధారంగా పిల్లలకు జట్టు లేదా వ్యక్తిగత కృత్యాల ద్వారా అభ్యసనం కల్పించాలి. వెనుకబడిన పిల్లలకు ఉపాధ్యాయులే దగ్గర ఉండి ప్రత్యామ్నాయ బోధన ద్వారా అవసరమైన అభ్యాసం కల్పించాలి.
- ఒక పాఠానికి ఉద్దేశించిన సామర్థ్యాలను కనీసం ఎనభైశాతం మంది పిల్లలు సాధించిన తరువాతే మరొక పాఠం ప్రారంభించాలి.
- పాఠం బోధించడం అంటే ఉన్ముఖీకరణ చిత్రం మొదలుకొని, నేనివి చేయగలనా? అనే శీర్షిక వరకు నిర్వహించాలి.
- ఉన్ముఖీకరణ చిత్రం ఆధారంగా మాట్లాడించడానికి ఒక పీరియడ్‌ను, 'పిల్లలూ! ఇట్లా చేయండి' లోని అంశాలను చేయడానికి ఒక పీరియడ్ అవసరమౌతుంది. తర్వాత 4 పీరియళ్ళను పాఠం బోధించడానికి ఉపయోగించాలి.
- మిగిలిన 10 పీరియళ్ళలో 'ఇవిచేయండి' శీర్షికలోని అభ్యాసాలను పిల్లలతో పాఠశాలలోనే చేయించాలి. రోజుకొక సామర్థ్యానికి చెందిన అభ్యాసాలను సాధన చేయించాలి.
- ప్రతిరోజు భాషకు కేటాయించిన 90 ని॥లలో పాఠ్యబోధనలాగానే అభ్యాసాలను కూడా మొదటి 45 ని॥లలో ఎట్లా చేయాలో అవగాహన కల్పించాలి. పిల్లలు చేసిన పనిని పరిశీలించి తగిన సూచనలివ్వాలి. ఆ తర్వాత 45 ని॥లలో పిల్లలు వ్యక్తిగతంగా అభ్యాసాలు చేసేటట్లు చూడాలి.
- మొదటి 45 ని॥లలో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించేటప్పుడు పిల్లలందరూ భాగస్వాములు కావాలి. పిల్లలకు మాట్లాడే అవకాశం కల్పించాలి. ప్రశ్నింపజేయాలి. వీటికోసం పూర్తి తరగతిగది కృత్యం ద్వారాగాని, జట్టుపని ద్వారా గాని బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
- మొదటి 45 ని॥ కింది సోపానాలు పాటించాలి.

  I. **ఉపోద్ఘాతం** – పలకరింపు, ఉన్ముఖీకరణ లేదా పునశ్చరణ, శీర్షికాప్రకటన, నేపథ్యం.

  II. **పాఠ్యాంశ బోధన / సామర్థ్యాలపై అవగాహన** – చిత్రాలను గురించి మాట్లాడించడం, పిల్లలతో మౌనపఠనం బాహ్యపఠనం, ఉపాధ్యాయుని ఆదర్శపఠనం, పిల్లలతో అర్థసంగ్రహణం, పాఠ్యాంశ విషయంపై చర్చ, అవగాహన.

  III. **అవగాహన పరిశీలన** – ఆ రోజు బోధించిన అంశాలపై పిల్లల అవగాహనను పరిశీలించడం.
- రెండవ 45 ని॥లలో పిల్లలకు ఆ రోజు బోధించిన అంశాల ఆధారంగా ఆయా సామర్థ్యాలపై అభ్యాసం కల్పించాలి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- ప్రతి పాఠాన్ని ఆ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాల సాధనకు ప్రణాళికను రూపొందించుకోవాలి. తెలుగులో పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.
  1. పాఠం పేరు :
  2. పాఠం బోధించడానికి అవసరమైన పీరియడ్లు :
  3. సాధించాల్సిన సామర్థ్యాలు :
  4. పీరియళ్ళ వారీ విభజన :

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం మొదటి 45 ని॥లు | బోధించే వ్యూహం | సామగ్రి / వనరులు | రెండవ 45 ని॥లలో పిల్లలకు కల్పించాల్సిన అభ్యాసం |
|---|---|---|---|---|
| | | | | |

  5. పాఠ్యబోధనకు అవసరమైన అదనపు సమాచార సేకరణ (ఉపాధ్యాయుని తయారీ) :
  6. పాఠం బోధించిన అనంతరం ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు (అనుభవాలు, అనుభూతులు) :
- పిల్లలు ఎట్టి పరిస్థితిలో గైడ్లు, స్టడీమెటీరియల్ వంటి వాటిలో చూసి రాయకూడదు. సొంతంగా రాయాలి. పిల్లలు రాసిన వాటిని ఉపాధ్యాయుడు సరిదిద్దాలి.
- అట్లాగే 'నేనివి చేయగలనా' శీర్షికలోని అంశాలలో ఒక్కొక్క అంశాన్ని ఎంతమంది పిల్లలు చేయగల్గారో పరిశీలించాలి. ప్రత్యామ్నాయ బోధన నిర్వహించాలి.
- పిల్లలతో రాయించే అంశాలను అభ్యాస పీరియడ్‌లోనే పూర్తి చేసేటట్లు చూడాలి. దానిపై చర్చ నిర్వహించాలి.
- పాఠ్యపుస్తకంతోపాటు పాఠశాలలోని వానచినుకులు, కథావాచకాలు, కథల పుస్తకాలు వంటి బాలసాహిత్య పుస్తకాలను చదివించాలి. వాటి గురించి డైరీలో రాయమనాలి. మాట్లాడించాలి.
- ప్రాజెక్టుపనులు, సృజనాత్మకత / ప్రశంసకు సంబంధించిన కృత్యాలను పూర్తి తరగతికృత్యంగా నిర్వహించి అవగాహన కల్పించాలి. జట్టుపనులుగా చేయించాలి. వాటిపై చర్చ నిర్వహించాలి. తర్వాత 45 ని॥లు పీరియడ్‌లో పిల్లలచేత వ్యక్తిగతంగా రాయించాలి.
- పిల్లలు రాసిన సృజనాత్మక వ్యక్తీకరణ / ప్రాజెక్టుపనుల ఆధారంగా ఒక్కో పాఠానికి ఒక సంకలనంతో పుస్తకాన్ని తయారుచేయాలి. వాటిని ప్రదర్శించాలి.
- నిరంతర సమగ్ర మూల్యాంకనానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాలు ఉన్నాయి. నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలుగా నిర్వహిస్తారు.
- నిర్మాణాత్మక మూల్యాంకనంలో భాగంగా జులై, ఆగస్ట్, నవంబర్, ఫిబ్రవరి మాసాలలో పిల్లల ప్రగతిని నమోదుచేయాలి. ఇందుకోసం 1. పిల్లల భాగస్వామ్యం ప్రతిస్పందనలు (పుస్తక పఠనం, నివేదిక రాయడం), 2. పిల్లలు రాసిన అంశాలు (నోటు పుస్తకాలు), 3. ప్రాజెక్టుపనులు, 4. లఘుపరీక్ష వంటి అంశాల ఆధారంగా నమోదుచేయాలి. పాఠాలు, అభ్యాసాలు ఇందుకు అనుగుణంగా ఉన్నవి.
- పిల్లలు రాసిన అంశాలకు మార్కులు కేటాయించడానికి పిల్లల పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలను ఆధారంగా తీసుకోవాలి. పిల్లలు పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను సొంతంగా రాస్తేనే మార్కులు కేటాయించాలి. గైడ్లు, స్టడీమెటీరియల్ వంటివి చూసి రాస్తే మార్కులు కేటాయించకూడదు.
- సంగ్రహణాత్మక మూల్యాంకనం కోసం ఉపాధ్యాయులు సొంతంగా ప్రశ్నపత్రాలను రూపొందించుకొని నిర్వహించాలి.
- సిలబస్ పూర్తిచేయడమంటే పాఠాల ఆధారంగా సాధించాల్సిన సామర్థ్యాలను సాధించడమని అర్థం. కాబట్టి ఇందుకు కృషిచేయాలి.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పిల్లలూ! కింది అంశాలు చదువండి. ఆ సూచనల ప్రకారం చేయండి.

- పాఠ్యపుస్తకం కవర్ పేజి లోపలివైపున్న ఋతువుల పాటను నేర్చుకొని పాడండి. వెనుక కవర్ పేజీ లోపలివైపున ఉన్న తెలుగు తిథుల గురించి చదివి తెలుసుకొండి.
- ప్రతి పాఠంలో ముందుగా ఒక చిత్రం ఉంటుంది. ఆ చిత్రాన్ని చూడండి దాని కింద ఉన్న ప్రశ్నలకు జవాబులు ఆలోచించి చెప్పండి.
- **"పిల్లలూ! ఇట్లా చేయండి!"** అనే గడిలోని సూచనలు చదువండి. వాటి ప్రకారం చేయండి.
- పాఠం చదువడానికి ముందు పాఠంలోని బొమ్మలు చూడండి. వాటి ఆధారంగా పాఠంలోని విషయాన్ని ఊహించండి. చిత్రాల ఆధారంగా సంభాషణలు చెప్పండి.
- ప్రతి రోజు పాఠాన్ని బిగ్గరగా చదువండి. మీ ఉపాధ్యాయుడు చదివేటప్పుడు జాగ్రత్తగా వినండి. మీకు తెలువని పదాలు / చదువలేకపోయిన పదాలను మీ ఉపాధ్యాయుడు ఎట్లా పలుకుతున్నడో జాగ్రత్తగా వినండి.
- పాఠాన్ని చదివి అర్థం కాని పదాల కింద గీతగీయండి. వాటి అర్థాలను పుస్తకం చివర **"పదాలు - అర్థాలు"** పట్టికలో చూసి తెలుసుకొండి. ఒకవేళ పట్టికలో పదాలు లేనట్లైతే మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకొండి.
- మీ ఉపాధ్యాయుడు పాఠం చెప్పేటప్పుడు జాగ్రత్తగా వినాలి. మీకు తెలువని వాటి గురించి, పదాల గురించి, విషయం గురించి తప్పకుండా అడిగి తెలుసుకోవాలి.
- పాఠం తర్వాత ఇచ్చిన **"ఇవి చేయండి"**లోని అభ్యాసాలను మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకొండి. ఆ తర్వాత మీరే సొంతంగా రాయాలి.
- అభ్యాసాలలో ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను గైడ్లలోగాని, ఇతరుల నోటు పుస్తకాలలో గాని చూసి రాయకూడదు. ఎందుకంటే దానివల్ల మీకు రాయడం రాదు.
- అభ్యాసాలలోని ప్రాజెక్టుపనిని, ఎట్లా చేయాలో మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకొండి. అవసరమైతే మీ తోటివారితో కలిసిచేయండి. మీరు రాసిన జవాబులను, చేసిన ప్రాజెక్టుపనులను తరగతిగదిలో చదివి వినిపించండి.
- సృజనాత్మకతలో ఇచ్చిన అభ్యాసాలను మీరు మీ మిత్రులతో కలిసి జట్లలో చేయండి. ఎట్లా చేయాలో మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకొండి. ఆ తర్వాత మీరు జట్లలో రాసిన వాటిని చదివి వినిపించండి. మీ ఉపాధ్యాయుడు ఇచ్చిన సూచనల ప్రకారం సరిచేసుకొండి. సరిచేసుకొన్న తరువాతనే నోటుపుస్తకాలలో రాయండి.
- పాఠంలో చివర **'నేనివి చేయగలనా?'** అనే పట్టిక ఉన్నది. ఈ పట్టికలోని ఒక్కొక్క వాక్యాన్ని చదువండి. చేయగల్గితే ఔనని, చేయలేకపోతే కాదని గుర్తించండి. మీరు చేయలేని వాటి గురించి మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి మళ్ళీ అభ్యాసం చేయండి.
- పుస్తకంలో **'చదువు - ఆనందించు'** పేరుతో అంశాలున్నాయి. వీటిని మీరే సొంతంగా చదువండి.
- పుస్తకంలో పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు ఉన్న పేజీని చదువండి. ఏడాది చివరకు మీరు అవన్నీ చేయగలగాలి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం
వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధిలే నా ఆనందానికి మూలం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలు

## ❖ వినడం - ఆలోచించి మాట్లాడడం

- గేయాలు, పాటలు, కథలు, సంభాషణలు మొదలయిన వాటిని విని అర్థం చేసుకోవాలి. సారాంశాలను క్రమపద్ధతిలో సొంత మాటల్లో చెప్పగలగాలి.
- చర్చల్లో పాల్గొనగలగాలి. అభిప్రాయాలు చెప్పగలగాలి.
- చిన్న చిన్న ప్రసంగాలు ఇవ్వాలి, తెలిసిన వాటి గురించి చెప్పగలగాలి.
- కారణాలు వివరించగలగాలి. సమర్థిస్తూ, విభేదిస్తూ మాట్లాడగలగాలి.

## ❖ ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని చెప్పడం, రాయడం.

- పద్యాలు, పాటలు, గేయాలు, కథలు, కథానికలు, వ్యాసాలు, సంభాషణలు, గేయకథల వంటి ప్రక్రియా రూపాలు చదువగలగాలి, అర్థంచేసుకొని చెప్పగలగాలి.
- బాల సాహిత్యం, వార్తా పత్రికలు, మేగజైన్‌లు, అపరిచిత అంశాలు చదువగలగాలి. అర్థం చేసుకోవాలి.
- ఇచ్చిన అంశం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయడం, ప్రాసపదాలు గుర్తించడం, పట్టికలు తయారుచేయడం, తప్పొప్పులు గుర్తించడం, అర్థాలు గ్రహించడం, శీర్షికలు నిర్ణయించడం, ప్రశ్నలు తయారుచేయడం వంటివి చేయగలగాలి.

## ❖ ఆలోచించి సొంతమాటల్లో రాయడం (స్వీయ రచన)

- పాఠ్యాంశాలలోని పాత్రల గురించి, స్థలాల గురించి, సంఘటనలు, సారాంశాలు మొదలయిన వాటిని సొంత మాటల్లో రాయగలగాలి.
- ఇచ్చిన అంశాన్ని వివరిస్తూ, సమర్థిస్తూ లేదా విభేదిస్తూ, తమ అభిప్రాయాలను తెలుపుతూ సొంత మాటల్లో కనీసం 8 వాక్యాలు రాయగలగాలి. అట్లే ఒకటి రెండు పేరాలు రాయగలగాలి.
- ఊహించి లేదా తానే ఆ స్థానంలో ఉంటే ఏం చేస్తారో రాయగలగాలి. తమ అనుభవాల గురించి, చూసిన సంఘటనలు, పండుగలు, జాతరలు మొదలగు వాటి గురించి రాయగలగాలి.

## ❖ పదజాలం

- ఇచ్చిన పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించగలగాలి.
- సందర్భాన్ని బట్టి అర్థాలు గ్రహించగలగాలి. తిరిగి ఉపయోగించగలగాలి.
- పద పట్టికలు, గళ్ళ నుడికట్లు వంటి భాషా క్రీడలద్వారా సందర్భోచితంగా పదాలు రాయగలగాలి.

## ❖ సృజనాత్మకత / ప్రశంస

- గేయాలు పొడిగించగలగాలి. ఆత్మకథలు, నినాదాలు, లేఖలు, సంభాషణలు మొదలగువాటిని రాయగలగాలి. నాటకీకరణ చేయగలగాలి.

## ❖ భాషను గురించి తెలుసుకుందాం

- భాషా భాగాలు, విరామ చిహ్నాలు ఉపయోగించగలగాలి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# పాఠ్యపుస్తక సమీక్ష మరియు అభివృద్ధి కమిటి సభ్యులు

## విశ్వవిద్యాలయ స్థాయి

**ఆచార్య రవ్వా శ్రీహరి,** పూర్వ ఉపకులపతి, ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం.
**ఆచార్య ఎన్. గోపి,** పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య,** విశ్రాంత ఆచార్యుడు, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.
**ఆచార్య ఎస్. వి. రామారావు,** విశ్రాంత ఆచార్యుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**ఆచార్య బన్న అయిలయ్య,** తెలుగుశాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.
**డా॥ ఎస్. రఘు,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**డా॥ ఎన్. రజని,** తెలుగు విభాగాధిపతి, డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**డా॥ జి. బాలశ్రీనివాస మూర్తి,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్ జిల్లా.

## విద్యావేత్తలు, విషయనిపుణులు

**డా॥ చుక్కా రామయ్య,** విద్యావేత్త, హైదరాబాద్.
**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ఉపాధ్యాయ విద్యా కళాశాల వరంగల్.
**డా॥ నందిని సిధారెడ్డి,** విశ్రాంత ఉపన్యాసకుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్ధిపేట, మెదక్ జిల్లా.
**డా॥ నలిమెల భాస్కర్,** విశ్రాంత ఉపన్యాసకుడు, ఎస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల, కరీంనగర్ జిల్లా.
**డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చండూరు, నల్లగొండ జిల్లా.
**డా॥ ముదిగంటి సుజాతారెడ్డి,** విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్, ఆర్.బి.వి.ఆర్.ఆర్. కళాశాల, హైదరాబాద్.
**శ్రీ వేణు సంకోజు,** విశ్రాంత ఉపన్యాసకుడు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నల్లగొండ జిల్లా.
**శ్రీ సంగిశెట్టి శ్రీనివాస్,** అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జోగిపేట, మెదక్ జిల్లా.
**శ్రీ దేశపతి శ్రీనివాస్,** ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.
**డా॥ ఎన్. ఉపేందర్ రెడ్డి,** సలహాదారు, విద్యా సంస్కరణలు, పాఠశాల విద్యాశాఖ, హైదరాబాద్, తెలంగాణ.
**శ్రీ కె. కృష్ణమోహన్ రావు,** ప్రొఫెసర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**శ్రీమతి దీపిక,** ఉపన్యాసకురాలు, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**శ్రీ సువర్ణ వినాయక్,** కో–ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**శ్రీ కె.రాజేందర్ రెడ్డి,** కో–ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**శ్రీ తల్లావజ్ఝల మహేశ్‌బాబు,** ఉపన్యాసకుడు, జిల్లా విద్యా శిక్షణ సంస్థ, నిజామాబాద్ జిల్లా.

## క్షేత్ర స్థాయి

**శ్రీ పల్లెర్ల రామమోహన రావు,** ఎస్.ఎ. (తెలుగు), జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.
**శ్రీ వి. చెన్నయ్య,** ఎస్.ఎ. (తెలుగు), జి.ప.ఉ.పా., జగద్గిరి నగర్, రంగారెడ్డి జిల్లా.
**శ్రీ వొజ్ఝల శరత్‌బాబు,** భాషోపాధ్యాయుడు, ప్ర.ఉ.పా., సీతాఫల్‌మండి, హైదరాబాద్.
**శ్రీ అవుసుల భానుప్రకాశ్,** ఎస్.ఎ. (తెలుగు), జి.ప.ఉ.పా., లోనికలాన్, మెదక్ జిల్లా.
**శ్రీ కందాడై రంగరాజు,** ఎస్.ఎ. (తెలుగు), జి.ప.ఉ.పాఠశాల, రంగాపురం, రంగారెడ్డి జిల్లా.
**శ్రీ ఎల్.మృత్యుంజయ ప్రసాద్,** భాషోపాధ్యాయుడు, ప్ర.ఉ.పా., హిమాయత్‌నగర్, సి.పి.ఎల్., అంబర్‌పేట, హైదరాబాద్.
**శ్రీమతి పల్లి మాధవి,** భాషోపాధ్యాయిని, భారతీయ విద్యాభవన్, ఆత్మకూరి రామారావు పాఠశాల, జూబ్లిహిల్స్, హైదరాబాద్.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**బెజ్జారపు వినోద్‌కుమార్,** ఎస్.ఎ.,
జి.ప.ఉ.పా., గాగిల్లాపూర్, బెజ్జంకి, కరీంనగర్ జిల్లా.

**వొజ్జల శరత్ బాబు,** భాషోపాధ్యాయుడు,
ప్ర.ఉ.పా., సీతాఫల్‌మండి, హైదరాబాద్.

**కోట సుకన్య,** ఉపాధ్యాయిని,
జి.జి.బి.ఎస్., తిరుమలగిరి, హైదరాబాద్.

**పసుల ప్రతాప్,** ఉపాధ్యాయుడు
ప్రా.పాఠశాల, గిమ్మ, జైనథ్ (మం), ఆదిలాబాద్ జిల్లా.

**పల్లెర్ల రామమోహన రావు,** ఎస్.ఎ. (తెలుగు),
జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.

**ఎల్.మృత్యుంజయ ప్రసాద్,** భాషోపాధ్యాయుడు,
ప్ర.ఉ.పా., సి.పి.ఎల్., అంబర్‌పేట, హైదరాబాద్.

**సంబరాజు రవి ప్రకాశరావు,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా., గోవిందాయపల్లి తాండ, కడ్తాల, రంగారెడ్డి జిల్లా.

**నందిగామ కిశోర్‌కుమార్,** భాషోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా., ఇప్పటూరు, నవాబుపేట (మం),
మహబూబ్‌నగర్ జిల్లా.

**కోట వెంకటేశ్వర్లు,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా., తిర్మలాయపల్లి, రాయపర్తి (మం), వరంగల్ జిల్లా.

**పల్లి మాధవి,** భాషోపాధ్యాయిని,
భారతీయ విద్యాభవన్, ఆత్మకూరి రామారావు పాఠశాల,
జూబ్లిహిల్స్, హైదరాబాద్.

**వురిమళ్ల సునంద,** ఉపాధ్యాయిని,
ఉ.ప్రా.పా., లక్ష్మీపూర్, ముదిగొండ (మం), ఖమ్మం జిల్లా.

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
జి.ప.ఉ.పా. (బాలికలు), చెన్నూరు, ఆదిలాబాద్ జిల్లా.

**కోండ్రు ఉదయ్‌కుమార్,** ఉపాధ్యాయుడు,
ప్ర.ప్రా.పా., సబ్జిమండి-2, ఆసిఫ్‌నగర్-1, హైదరాబాద్.

**కళాశికం ఉపేందర్ రావు,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా., పీర్యాతాండ, తుర్కపల్లి, నల్లగొండ జిల్లా.

**వేముగంటి మురళీకృష్ణమాచారి,** భాషోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా., కొల్లూరు, ఆర్.సి.పురం (మం), మెదక్ జిల్లా.

**ఊరడిగాళ్ళ బుగ్గమ్మ,** భాషోపాధ్యాయిని,
యు.పి.ఎస్. భీమారం, ఫరూఖ్‌నగర్ (మం),
మహబూబ్‌నగర్ జిల్లా.

**చిత్రాలు : బి. కిషోర్ కుమార్,** ఉపాధ్యాయుడు, యు.పి.యస్., ఊట్కూర్, నిడ్మనూరు (మం), నల్లగొండ జిల్లా.
**ఉత్తమ్,** స్టార్ మీడియా సర్వీసెస్, హైదరాబాద్.

**డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 4వ తరగతి - విషయసూచిక

## పాఠ్యాంశాలు


| క్ర.సం. | పాఠం పేరు | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| | సంసిద్ధత పాఠాలు | చదువడం-రాయడం | అభ్యాసాలు | జూన్-జూలై | 2 |
| 1. | తెలంగాణ వైభవం | తెలంగాణ గొప్పదనం | గేయం | ఆగస్టు | 23 |
| ★ | పిల్లల్లారా రారండి... | పిల్లల ఆసక్తులు | గేయం | | 30 |
| 2. | పరమానందయ్య శిష్యులు | హాస్యం | కథ | ఆగస్టు | 31 |
| ★ | చిన్ని కృష్ణుడు | ఇతిహాసం | కథ | | 38 |
| 3. | వినాయక చవితి | సంస్కృతి, సంప్రదాయం | వ్యాసం | సెప్టెంబరు | 39 |
| ★ | రంజాన్ | సంస్కృతి | వ్యాసం | | 46 |
| 4. | దేశమును ప్రేమించుమన్నా | దేశభక్తి | గేయం | అక్టోబరు | 47 |
| ★ | కళారత్నాలు | కళలు, కళాకారులు | గేయం | | 54 |
| 5. | చిన్నారి కల | పర్యావరణ పరిరక్షణ | కథనం | నవంబరు | 55 |
| 6. | సుమతీ శతకం | నైతిక విలువలు | పద్యాలు | నవంబరు | 65 |
| 7. | నేను గోదావరిని | దర్శనీయ స్థలాలు | ఆత్మకథ | డిసెంబరు | 72 |
| 8. | ఎలుక విందు | భాషాభిరుచి | గేయకథ | జనవరి | 81 |
| ★ | పంటసిరి | శ్రమపట్ల గౌరవం | గేయం | | 88 |
| 9. | బొమ్మ గుర్రం | పిల్లల స్వభావం | కథ | ఫిబ్రవరి | 89 |
| ★ | ఎవరు నేను? | ప్రకృతి, పర్యావరణం | గేయం | | 97 |
| 10. | మాటల ప్రయాణం | సామాజిక స్పృహ | కథనం | ఫిబ్రవరి | 98 |
| | పదాలు - అర్థాలు | | | | 108 |




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



# 1. వర్ణమాల

I. కింది వర్ణమాలను చూడండి. అక్షరాలను చదువండి.

**అచ్చులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | |

**హల్లులు**

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష | ఱ |

- నీలం రంగులో ఉన్న అక్షరాలను పలుకండి.
- ఆకుపచ్చ రంగులో ఉన్న అక్షరాలను పలుకండి.
- గులాబి రంగులో ఉన్న అక్షరాలను పలుకండి.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



# 2. సరళ పదాలు చదువడం

**I.** కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. వీటిలోని అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.


అల


ఆలయం


ఉంగరం



ఈల


ఊయల


శంఖం


లవంగం


రథం


కంఠం


భవనం


ఫలం


కంకణం


ధనం


కలశం


పనస


దళం


ఢంక


వడ


కమలం


పంజరం

**II.** పై పదాలలో ఏ అక్షరం ఎక్కువసార్లు వచ్చింది? ఏ అక్షరం తక్కువసార్లు వచ్చింది?



Downloaded from https:// www.studiestoday.com

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

**III.** ముందు చదివిన పదాలలోని అక్షరాలు కాకుండా 'వర్ణమాల'లోని మిగతా అక్షరాలు రాయండి.

**IV.** కింది పదాలు చదవండి. గులాబి రంగు అక్షరాలను విడిగా పలుకండి. వాటిని వర్ణమాలలో చూపండి.

| | | | | |
|---|---|---|---|---|
| అరక | కమలం | తడక | వలస | తలగడ |
| ఆనప | ఖరం | రథం | శకటం | లతజడ |
| ఇచట | గజం | దవడ | ఉష | ధగధగ |
| ఈయన | ఘటం | ధవళం | సమయం | ఒకటవ |
| ఉలవ | చలనం | నటన | హలం | ఆదరణ |
| ఊయల | ఛలం | పడక | గళం | కలకలం |
| ఎచట | జనం | ఫలకం | క్షమ | చదరంగం |
| ఏడవ | ఝరం | బరమ | ఱంపం | ఊరవతల |
| ఐదవ | టకటక | భరణం | అలసట | మకరందం |
| ఒర | కంఠం | మడత | అవసరం | నందనవనం |
| ఓడ | డంబం | యమకం | సవరణ | మనం ఆడగలం |
| ఔనట | ఢంక | రగడ | ఆచరణ | మనం చదవగలం |
| అంబరం | కంకణం | లవంగం | కలవరం | మలయపవనం |

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# సరళ పదాలు రాయడం

**I.** కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు రాయండి.



















**II.** కింది గళ్ళలోని అక్షరాలను చదువండి. వీటితో పదాలు తయారుచేసి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| అ | వ | జ | మ | న |
| ట | ఆ | స | క | ం |
| ర | ప | చ | బ | త |
| ఉ | ల | ఈ | ద | గ |



Downloaded from https:// www.studiestoday.com

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

**III.** వర్ణమాలలోని అక్షరాలతో పదాలను తయారుచేసి కింది పట్టికలో రాయండి.

| రెండు అక్షరాల పదాలు | మూడు అక్షరాల పదాలు | నాలుగు అక్షరాల పదాలు |
| --- | --- | --- |
| | | |

**IV.** కింది పట్టికలోని పదాలు చదువండి. వాటితో వీలైనన్ని వాక్యాలు తయారుచేయండి, రాయండి.

| | | | |
| --- | --- | --- | --- |
| ఈ దండ | వండడం | అవసరం | ________ |
| ఆట | ఊగడం | ఆనందం | ________ |
| ఈ పంట | వనజ | పంట | ________ |
| వంట | శనగ | పలక | ________ |
| ఈ పలక | వసంత | దండ | ________ |
| ఊయల | ఆడడం | | |



Downloaded from https:// www.studiestoday.com

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com



# 3. గుణింత పదాలు చదువడం


**I.** కింది పట్టికలో పై గళ్ళలోని అచ్చులను చదువండి. కింది గళ్ళలోని వాటి గుర్తులను ఎలా పలుకాలో చెప్పండి.

| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ |
|---|---|---|---|---|---|---|
| ✓ | ◌ా | ◌ి | ◌ీ | ◌ు | ◌ూ | ◌ృ |

| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ |
|---|---|---|---|---|---|
| ◌ె | ◌ే | ◌ై | ◌ొ | ◌ో | ◌ౌ |


**II.** కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. వీటిలో గుణింతాక్షరాలకు '◯' చుట్టండి.


కాకర


జింక


వీణ


కుండ


పూజ


బెండ



చేప


పైకం


కొంగ


దోశ


నౌక


పంజరం



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**III. కింది పట్టికలోని గుణింత పదాలను చదువండి. ఏయే గుణింతాక్షరాలకు పదాలు లేవో చెప్పండి.**

| గుణింతం | | పదాలు | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తలకట్టు | ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న |
| దీర్ఘం | ా | కాడ | గాలం | చాయ | జామ | టాక | డాబా | తాత | దానం | నావ |
| గుడి | ి | కిటికి | గిలక | చివర | జింక | ఒకటి | డింగరి | తిలకం | దివిటి | నిజం |
| గుడిదీర్ఘం | ీ | కీటకం | గీత | చీర | జీడి | టీకా | డీలా | తీగ | దీపం | నీడ |
| కొమ్ము | ు | కుండ | గుడి | చురుకు | రాజు | కాటు | శివుడు | తురుము | దురద | నుదురు |
| కొమ్ముదీర్ఘం | ూ | కూజా | గూడు | చూరు | జూలు | టూరు | గూడూరు | తూము | దూరం | నూరు |
| ఎత్వం | ె | కెరటం | గెలుపు | చెలిక | జెండా | టెంక | దండెం | తెలుపు | పందెం | నెల |
| ఏత్వందీర్ఘం | ే | కేక | గేదె | చేను | జేబు | టేకు | డేరా | తేలు | దేవుడు | నేల |
| ఐత్వం | ై | కైక | గైడు | చైనా | జైలు | టైరు | డైరీ | తైలం | దైవం | నైజం |
| ఒత్వం | ొ | కొడుకు | గొడుగు | చొరవ | జొ | టొ | డొంక | తొందర | దొర | నొసలు |
| ఓత్వందీర్ఘం | ో | కోడలు | గోడ | చోటు | జోల | టోపి | డోలు | తోట | దోస | నోరు |
| ఔత్వం | ౌ | కౌముది | గౌరి | చౌక | జౌళి | టౌను | డౌటు | తౌడు | దౌడు | నౌకరు |
| సున్న (అనుస్వారం) | ం | కంప | గంప | చందనం | జంతువు | టంకం | డంబం | తంగేడు | దంచు | నంది |

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పదాలు

| ప | బ | మ | య | ర | ల | వ | శ | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పాట | బాజా | మామ | యాగం | రాగం | లాభం | వాన | శాపం | సాగర్ | హారం | భళా |
| పిలక | బిరడా | మిరప | హాయి | రింగు | లివరు | వింత | శిరం | సినిమా | హిమం | తాళి |
| పీట | బీర | మీగడ | ఓయీ | రీలు | లీటరు | వీధి | శీతలం | సీసా | హీనం | ఖాళీ |
| పులుపు | బురద | మునుగు | యువత | రుచి | లుంగి | వాయువు | శునకం | సుందరం | హుండి | తళుకు |
| పూలు | బూటు | మూలుగు | యూరప్ | రూపం | లూటీ | మావూరు | శూలం | సూది | హూనం | ళూ |
| పెరుగు | బెరడు | మెడ | పోయెను | రెండు | లెంప | వెదురు | కాశె | సెలవు | హెలెన్ | ళె |
| పేరు | బేడీలు | మేడ | యే | రేగుపండు | లేత | వేరు | శేషం | సేరు | హేమం | కళేబరం |
| పైసలు | బైరాగి | మైదాకు | యై | రైతు | లైను | వైరం | శైలి | సైకిలు | హైరానా | ళై |
| పొగరు | బొంగరం | మొసలి | యొక | రొద | లొసుగు | వొ | శొంఠి | సొగసు | హొయలు | ళొ |
| పోరు | బోనం | మోసం | యోగి | రోకలి | లోటు | పోవోయి | శోభ | సోమరి | హోరు | కాళోజి |
| పౌడరు | బౌ | మౌనం | యౌ | రౌతు | లౌకికం | వౌ | శౌరి | సౌధం | హౌరా | ళౌ |
| పందెం | బంతి | మందం | యంత్రం | రంపం | లంక | వంద | శంఖం | సంబురం | హంస | తాళం |


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## IV. కింది బొమ్మలు చూడండి. సరియైన పేరును గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
|  | రూపాయి | రుపాయి | రూపయి | రపయి |
|  | దొసకాయ | దోసకయ | దొసకాయ | దోసకాయ |
|  | కుదేలు | కుందేలు | కుదేంలు | కుందాలు |
|  | ముసలి | మోసలి | మొసలి | మోసాలి |
|  | తబెలు | తాబేలు | తాబెలు | తబేలు |

## V. కింది వాక్యాలు చదువండి. గుణింతాక్షరాల కింద గీత గీయండి.

1) తోటి వారికి సహాయం చేయాలి.

2) రోజూ వేళకు బడికి పోవాలి.

3) ఏ రోజు పాఠాలు ఆ రోజే చదువాలి.

4) ఆకుకూరలు, కూరగాయలు రోజూ తినాలి.

5) అందరితో కలిసిమెలిసి ఉండాలి.

6) మన పనులను వాయిదా వేయకూడదు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



# 4. గుణింత పదాలు రాయడం

I. కింది పట్టికలో గుణింతాక్షరాలను రాయండి.

| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
| క | | | | | | | | | | | | |
| గ | | | | | | | | | | | | |
| చ | | | | | | | | | | | | |
| జ | | | | | | | | | | | | |
| ట | | | | | | | | | | | | |
| డ | | | | | | | | | | | | |
| త | | | | | | | | | | | | |
| ద | | | | | | | | | | | | |
| న | | | | | | | | | | | | |
| ప | | | | | | | | | | | | |
| బ | | | | | | | | | | | | |
| మ | | | | | | | | | | | | |
| య | | | | | | | | | | | | |
| ర | | | | | | | | | | | | |
| ల | | | | | | | | | | | | |
| వ | | | | | | | | | | | | |
| శ | | | | | | | | | | | | |
| ష | | | | | | | | | | | | |
| స | | | | | | | | | | | | |
| హ | | | | | | | | | | | | |
| ళ | | | | | | | | | | | | |

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

**II.** కింది బొమ్మల పేర్లు రాయండి. వీటిలోని అక్షరాలను గుణింతాల పట్టికలో చూపండి.


__________


__________



__________


__________



__________


__________


__________


__________


__________


__________


__________


__________

**III.** కింది పట్టికలోని గళ్ళలో సంబంధిత గుణింత పదాలు రాయండి.

| ా | ి | ీ | ు | ూ | ె |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |

| ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

IV. కింది బొమ్మను చూసి పదాలు రాయండి.



_______________ _______________ _______________ _______________ _______________

_______________ _______________ _______________ _______________ _______________



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



# 5. ఒత్తుల పదాలు - చదువడం


I. కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. ఒత్తు అక్షరాన్ని గుర్తించి 'గుర్తు'ను ☐ లో రాయండి.

 - నక్క - క్క - ' క ' ఒత్తు ☐

 - మొగ్గ - గ్గ - ' గ ' ఒత్తు ☐

 - పుచ్చకాయ - చ్చ - ' చ ' ఒత్తు ☐

 - గజ్జెలు - జ్జె - ' జ ' ఒత్తు ☐

 - పిట్ట - ట్ట - ' ట ' ఒత్తు ☐

 - గొడ్డలి - డ్డ - ' డ ' ఒత్తు ☐

 - నత్త - త్త - ' త ' ఒత్తు ☐


 - అద్దం - ద్ద - ' ద ' ఒత్తు ☐

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| | | | |
|---|---|---|---|
|  | – జొన్న | – న్న | – ‘ న ’ ఒత్తు |
|  | – కప్ప | – ప్ప | – ‘ ప ’ ఒత్తు |
|  | – కొబ్బరి | – బ్బ | – ‘ బ ’ ఒత్తు |
|  | – గుమ్మడి | – మ్మ | – ‘ మ ’ ఒత్తు |
|  | – పొయ్యి | – య్యి | – ‘ య ’ ఒత్తు |
|  | – తొర్ర | – ర్ర | – ‘ ర ’ ఒత్తు |
|  | – అల్లం | – ల్ల | – ‘ ల ’ ఒత్తు |
|  | – గవ్వ | – వ్వ | – ‘ వ ’ ఒత్తు |
|  | – బస్సు | – స్సు | – ‘ స ’ ఒత్తు |
|  | – కళ్ళు | – ళ్ళు | – ‘ ళ ’ ఒత్తు |

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**II. కింది పదాలను చదువండి. గులాబి రంగులోని ద్విత్వాక్షరాన్ని స్పష్టంగా పలుకండి.**

| | | | |
|---|---|---|---|
| ముక్కు | చక్కిలం | బొక్కెన | లగ్గం |
| అగ్గి | ముగ్గు | ముచ్చట | నిచ్చెన |
| పిచ్చుక | బుజ్జాయి | గజ్జెలు | బుజ్జిమేక |
| గట్టు | చెట్టు | పెట్టె | గడ్డపార |
| బుడ్డి | వడ్డెర | అత్తరు | బత్తాయి |
| సుత్తె | ముద్ద | మిద్దె | సద్దిమూట |
| ఎద్దు | కన్ను | జున్ను | వెన్నెల |
| పప్పు | నొప్పి | బొప్పాయి | అబ్బాయి |
| మబ్బు | బొబ్బలు | మబ్బు | కొమ్మ |
| అమ్మాయి | జమ్మి | నెయ్యి | గొయ్యి |
| వెయ్యేళ్ళు | వెర్రి | గొర్రె | జుర్రు |
| పల్లకి | వెల్లి | మల్లెపూలు | దువ్వెన |
| తుస్సు | లెస్స | కస్సుబుస్సు | పళ్ళెం |
| గొళ్ళెం | చక్కనిచుక్క | చెట్టుకొమ్మ | అన్నదమ్ములు |
| అక్కచెల్లెళ్ళు | కన్నబిడ్డ | చెక్కముక్క | వెన్నముద్ద |
| ఎర్రనిపువ్వు | తియ్యనిబెల్లం | కమ్మనినెయ్యి | బచ్చలిపప్పు |
| బొట్టుపెట్టె | అన్నెంపున్నెం | పచ్చనిచెట్టు | చెత్తబుట్ట |

**III. కింది వాక్యాలు చదువండి. ఒత్తు పదాల కింద గీత గీయండి. ఒత్తు అక్షరాలను (     ) లో రాయండి.**

1) అమ్మ అన్నం పెట్టింది. (          )

2) అత్త చక్కగా ముగ్గువేసింది. (          )

3) చెట్టుమీద పిచ్చుకలు గూడు పెట్టాయి. (          )

4) పాపకాళ్ళకు గజ్జెలు ఉన్నవి. (          )

5) రంగయ్య బస్సులో మర్రిపల్లికి వెళ్ళాడు. (          )



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**IV.** కింది పదాలను చూడండి. గులాబి రంగు అక్షరాల మధ్య తేడాను చెప్పండి. ఆ అక్షరాలను స్పష్టంగా పలుకండి.

అక్క – తర్కం

'అక్క' లో 'క' కు అదే ఒత్తు ( ్క ) గా వచ్చింది.

'తర్కం' లో 'ర' కు 'క' ఒత్తు ( ్క ) గా వచ్చింది.

ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుగా వస్తే ద్విత్వం అంటారు కదా! 'క్క' – ద్విత్వం

ఒక హల్లుకు వేరే హల్లు ఒత్తుగా వస్తే సంయుక్తాక్షరం అంటారు. 'ర్క' – సంయుక్తం

సంయుక్తాక్షర పదాలను చదువండి. సంయుక్తాక్షరాల కింద గీత గీయండి. వాటిని స్పష్టంగా పలుకండి.

| | | | |
|---|---|---|---|
| ఉల్క | గట్క | వర్గం | ఖడ్గం |
| పశ్చిమం | పల్చని | గర్జన | తుల్జాపురం |
| డాక్టరు | పోస్టు | డాల్డా | కార్డు |
| భక్తి | విస్తరి | గార్దభం | స్నానం |
| పుట్నాలు | అర్పణ | నిష్ఫలం | దుర్బలుడు |
| మల్బరి | చర్మం | పద్మజ | పద్యం |
| మాన్యులు | ప్రభ | భ్రమ | పొట్లకాయ |
| ఎడ్లు | పక్వం | గర్వం | వర్షం |
| ఉత్సవం | పర్సు | అర్హత | ప్రయత్నం |
| ధర్మప్రభువు | ప్రద్యుమ్నుడు | బ్రహ్మ | ప్రతిష్ట |
| ప్రసిద్ధము | వ్యర్థము | ప్రత్నామ్నాయం | అన్నప్రసాదం |
| దర్శనీయ స్థలం | పుణ్యక్షేత్రం | మార్గదర్శకుడు | స్పృహ |
| వస్త్రం | జ్యోత్స్న | స్వాతంత్ర్యం | అస్త్రశస్త్రాలు |





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com





# 6. ఒత్తుల పదాలు - రాయడం

**I.** కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు రాయండి.

 ____________

 ____________


 ____________

 ____________

 ____________

 ____________

 ____________

 ____________

 ____________

 ____________

**II.** కింది పట్టికలో సంబంధిత ఒత్తు పదాలు రాయండి.

| ్క | ్య | ్త | ్ర | ్న |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

III. మీ అమ్మ, నాన్న, బంధువుల పేర్లు రాయండి.

అమ్మ పేరు ____________ , నాన్న పేరు ____________

అమ్మమ్మ పేరు ____________ , తాతయ్య పేరు ____________

నాయనమ్మ పేరు ____________ , తాతయ్య పేరు ____________

________ ____________ , ________ ____________

________ ____________ , ________ ____________

________ ____________ , ________ ____________

IV. మీకు ఇష్టమైన పండ్లు, పూలు, కూరగాయలు, ఆహారపదార్థాల పేర్లు రాయండి.

________ ________ ________ ________

________ ________ ________ ________

________ ________ ________ ________

________ ________ ________ ________

________ ________ ________ ________

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

V. బొమ్మను చూడండి. పదాలు రాయండి.



SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**VI. బొమ్మను చూసి వాక్యాలు రాయండి.**



1) ______________________

2) ______________________

3) ______________________

4) ______________________

5) ______________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

VII. కింది బొమ్మను చూడండి. దాని ఆధారంగా సంభాషణ రాయండి.



బాలుడు :

తండ్రి :

పెద్దవారు :

బాలుడు :

తండ్రి :

పెద్దవారు :



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 1. తెలంగాణ వైభవం

**బొమ్మను చూడండి. ఆలోచించి మాట్లాడండి.**




### ప్రశ్నలకు జవాబులు చెప్పండి

- బొమ్మలో పిల్లలు ఏం చేస్తున్నారు?
- పిల్లలు చేస్తున్న నినాదాలు ఏమై ఉంటాయి?
- ఈ నినాదాలు దేనికి సంబంధించినవి?
- ఇట్లా నినాదాలు చేస్తూ ఊరేగింపులు ఏ ఏ సందర్భాలలో చేస్తారు?

### ఉద్దేశం

తెలంగాణ రాష్ట్రం ప్రకృతి వనరులకు, కవులకు, కళాకారులకు, త్యాగధనులకు, ఘనచరిత్రకు, చారిత్రక కట్టడాలకు నిలయమని తెలియజెప్పడమే పాఠం ఉద్దేశం.



### పిల్లలూ! ఇట్లా చేయండి.


- పాఠంలోని బొమ్మలు చూడండి. బొమ్మల గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలు మీ మిత్రులను లేదా ఉపాధ్యాయులను అడిగి లేదా "పదాలు - అర్థాలు" అనే పట్టికలో చూసి తెలుసుకొండి.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



తీయ తేనియ సోన నా తెలంగాణ
వీర చరితల కోన నా తెలంగాణ

1) తరగలై గోదారి - తలస్నాన మయ్యింది
నురగలై కృష్ణమ్మ - నీ కాళ్ళు కడిగింది
తల్లి నీ కడుపులో - తరగనన్నీ గనులు
సింగరేణీ సిరులు - నల్ల బంగరు పొరలు
॥ తీయతేనియ ॥

2) పోతన్న కైతలో - పొంగి పొరలిన భక్తి
రుద్రమ్మ చాటింది - నీ పరాక్రమ శక్తి
పాల్కురికి కవనాన - దేశి పదములబాట
పలుకె బంగారమౌ రామదాసుని పాట
॥ తీయ ॥

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



3) ఎములాడ వేల్పునకు – కోడె మొక్కుల కొలుపు
జాన్‌పాడు సైదులు – పీరి దట్టిల మెరుపు
మెదకు చర్చిలో తళుకు – క్రీస్తు కథలను తెలుపు
తెలగాణది నేర్పు – సామరస్యము నిలుపు
॥ తీయ ॥

4) రామప్ప శిల్పాల – రాజిల్లెడీ సౌరు
నింగి నంటిన తీరు – నిలిచె చార్మీనారు
అడవిలో దేవుడు – భద్రాద్రి రాముడు
ఆదివాసికి దీము – కుంరమ్ము భీముడు
॥ తీయ ॥



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ఇవి చేయండి

## I. వినడం, ఆలోచించి మాట్లాడడం



(అ) గేయాన్ని రాగంతో పాడండి, అభినయం చేయండి.

(ఆ) ఈ గేయం ద్వారా మీరేం తెలుసుకున్నారు?

## II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం



(అ) గేయంలోని ప్రాసపదాలు గుర్తించి రాయండి.

ఉదా: సోన – కోన ______________________

______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

(ఆ) గేయం ఆధారంగా కింది పట్టికలో వివరాలు రాయండి.

| నదుల పేర్లు | కవుల పేర్లు | దర్శనీయ స్థలాలు | ఇతరములు |
|---|---|---|---|
| | | | |

## III. ఆలోచించి సొంతంగా రాయడం (స్వీయరచన)



(అ) సింగరేణి గనులను కవి నల్ల బంగారపు సిరులతో ఎందుకు పోల్చాడు?

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఆ) తెలంగాణ గొప్పదనం గురించి మీ సొంతమాటల్లో రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## IV. పదజాలం



(అ) పాఠం చదువండి. పాఠంలోని వర్ణమాల అక్షరాలను గుర్తించి రాయండి. ఆ అక్షరాలతో వీలైనన్ని పదాలు రాయండి. (జట్టుపని)

పాఠంలోని వర్ణమాల అక్షరాలు : ఉదా:- య, న, ల, ణ ______________________________

______________________________

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు | ఇతరపదాలు |
|---|---|---|---|
| ________ | ________ | ________ | ____ ____ |
| ________ | ________ | ________ | ____ ____ |
| ________ | ________ | ________ | ____ ____ |
| ________ | ________ | ________ | ____ ____ |
| ________ | ________ | ________ | ____ ____ |

(ఆ) కింది బహువచన పదాలకు ఏకవచన పదాలు రాయండి.

(1) గనులు ____________ (4) కథలు ____________

(2) శిల్పాలు ____________ (5) పొరలు ____________

(3) పదములు ____________ (6) సిరులు ____________

SCERT TELANGANA





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## V. సృజనాత్మకత / ప్రశంస



(అ) తెలంగాణతల్లి, కల్పవల్లి, పాలవెల్లి, జాజిమల్లి, జాబిల్లి, నేలతల్లి, కన్నతల్లి. ఈ పదాలు చివరకు వచ్చేలా గేయాన్ని రాయండి. (జట్టుపని)

____________________________________

____________________________________

____________________________________

____________________________________

____________________________________

____________________________________

____________________________________

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) అచ్చులు, హల్లులు గురించి తెలుసు కదా! పాఠం చదువండి. పాఠంలోని అచ్చు అక్షరాలు, హల్లు అక్షరాలు రాయండి.

(ఆ) 2వ పేజీలోని వర్ణమాల చూడండి. వాటిలో మీకు తెలువని అక్షరాలు ఏమున్నాయో చెప్పండి.

☐ లోని అక్షరాలు ప్రస్తుతం వాడుకలో లేవు. ఁ, ం, ః లను ఉభయాక్షరాలని అంటారు. ' ఁ ' పద్యాలలో, ప్రాచీన గ్రంథాలలో కనిపిస్తుంది.

"ౘ, ౙ, ఱ" వీటిని ఎట్లా పలుకుతారు? తెలుసుకొని పలకండి. ౘ, ౙ, ఱ లకు బదులుగా ఇప్పుడు 'చ, జ, ర' అక్షరాలను రాస్తున్నారు. ఈ అక్షరాలున్న పదాలున్నాయి. వాటిని చదువండి.

| ౘ | ౙ | ఱ |
|---|---|---|
| ౘలి - చలి | ౙల్లెడ - జల్లెడ | ఱంపం - రంపం |
| ౘలువ - చలువ | ౙంకు - జంకు | ఱంకె - రంకె |
| ౘన్నీళ్ళు - చన్నీళ్ళు | ౙమ - జమ | ఱెక్క - రెక్క |
| ౘందమామ - చందమామ | ౙంగుపిల్లి - జంగుపిల్లి | ఱొమ్ము - రొమ్ము |

(ఇ) కింది పేరా చదువండి.

తెలంగాణ రాష్ట్రం కవులకు, కళలకు ప్రసిద్ధి. పేరిణి నృత్యం, మిమిక్రి, ఒగ్గు కథ, యక్షగానం మొదలగు ఎన్నో జానపద కళలకు నిలయం. స్వామిరామానందతీర్థ, నిజాంను ఎదురించిన నారాయణరావు పవార్, మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు, సురవరం ప్రతాపరెడ్డి వంటి వాళ్ళు మన తెలంగాణా వారే! హిందు, ముస్లిం, క్రిస్టియన్ మున్నగు


Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మతాల వాళ్ళు ఇక్కడ కలిసిమెలిసి ఉంటున్నారు. మన తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరమైన హైదరాబాదులో మార్వాడీలు, గుజరాతీలు, సిక్కులు, తమిళులు వంటి వాళ్ళు ఎందరో నివసిస్తున్నారు.

పై పేరా లోని అచ్చు-హల్లులతో మొదలయ్యే పదాలు, ద్విత్వాక్షర, సంయుక్తాక్షర పదాలు వెతికి కింది పట్టికలో రాయండి.

| అచ్చుతో మొదలయ్యే పదాలు | హల్లుతో మొదలయ్యే పదాలు | ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|---|---|
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |

**ప్రాజెక్టు పని**



**వేములవాడ, భద్రాచలం, మెదక్, జాన్‌పహాడ్ వంటివి మన తెలంగాణ రాష్ట్రం గొప్పతనాన్ని తెలిపేవి. అలాంటివి ఇంకా ఏమేం ఉన్నాయి? వాటి పేర్లు తెలుసుకొని రాయండి.**

## నేనివి చేయగలనా?

1. గేయాన్ని రాగంతో పాడగలను. అవును / కాదు
2. గేయం ఆధారంగా ప్రాసపదాలు గుర్తించగలను. పట్టిక నింపగలను. అవును / కాదు
3. గేయంలోని తెలంగాణ గొప్పదనం గురించి సొంతమాటల్లో రాయగలను. అవును / కాదు
4. పదాలు ఉపయోగించి గేయాన్ని రాయగలను. అవును / కాదు

**సూక్తి**

**అన్ని జాతుల, మతముల వారు అన్నదమ్ములవలె కలిసి మెలిసి ఉండాలి.**





SCERT TELANGANA


Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చదువు

ఆనందించు

# పిల్లల్లారా రారండి...



రారండోయ్ రారండి... పిల్లల్లారా రారండి
మబ్బులనెక్కి వస్తున్నా – పడవలు చేయగ రారండి!!

సముద్రాలను నింపుకొని
మేఘాలల్లో దాచుకొని
చిటపట చినుకుల రూపంలో
మురిపెంగానే వస్తున్నా!

ఆనందాలే హద్దులుగా
ఆడుకుందాం రారండోయ్!!

కుండపోతగా కురుస్తూ
వాగులు వంకలు దాటుతూ
చెరువులు కుంటలు నింపుతూ
మీ ఇళ్ళ ముంగిట కొస్తున్నా!

సంతోషంగా గంతులు వేస్తూ
చిందులు వేయగ రారండోయ్!!

ఎరుపు, పసుపు, నీలం, పచ్చ
మెరుపు కాగితాలన్నిటితో
భలే భలేగా పడవలు చేస్తూ
వర్ణశోభితం చేసేద్దాం!

కలిసి మెలిసి మీరంతా
సందడి చేయగ రారండోయ్!!

రారండోయ్ రారండోయ్ ... పిల్లల్లారా రారండోయ్

**– మూలం: ఎన్.సి.ఇ.ఆర్.టి, పాఠ్య పుస్తకం**



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ౨. పరమానందయ్య శిష్యులు

బొమ్మను చూడండి. ఆలోచించి మాట్లాడండి.



### ప్రశ్నలకు జవాబులు చెప్పండి

- పై బొమ్మలో ఎవరున్నారు? వాళ్ళు ఏం చేస్తున్నారు?
- పిల్లలు ఎందుకు నవ్వుతుండవచ్చు?
- గాడిదపై కూర్చున్న వ్యక్తిని చూస్తే మీకేమనిపిస్తున్నది?

### ఉద్దేశం

కథల ద్వారా హాస్య రసాన్ని పిల్లలకు అందించి, ఆనందింపచేయడమే ఈ పాఠం ఉద్దేశం.

### పిల్లలూ! ఇట్లా చేయండి.

- పాఠంలోని బొమ్మలు చూడండి. బొమ్మల గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలు మీ మిత్రులను లేదా ఉపాధ్యాయులను అడిగి లేదా "పదాలు – అర్థాలు" అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**పరమానందయ్య గారికి అమాయకులైన శిష్యులున్నారు. వాళ్ళు అమాయకత్వంతో చేసే పనులు మనకు నవ్వు తెప్పిస్తాయి. ఈ కథలో అమాయకపు శిష్యులు ఏం చేశారో తెలుసుకుందాం.**

పరమానందయ్యకు పన్నెండుమంది శిష్యులు. ఒకరోజు ఆ శిష్యులందరూ పక్క ఊరికి పోవలసి వచ్చింది. తిరుగు ప్రయాణం అయ్యేసరికి చాలా చీకటి పడ్డది. ఆ ప్రయాణంలో ఒక వాగును దాటాల్సి వచ్చింది. శిష్యులందరికీ వాగును చూడగానే భయమయ్యింది. "ఎట్లా దాటాలి?" అని కాలుగాలిన పిల్లుల్లా అటూ ఇటూ తిరగసాగారు. వారిలో ఒక శిష్యుడు "ఒరేయ్! ఇప్పుడు రాత్రి అయ్యింది కదా! వాగు దినమంతా ప్రవహించి అలసిపోయి ఉంటుంది. అది నిద్రపోయే సమయం చూసి మనం దాటుదాం" అన్నాడు.

"మరి వాగు నిద్రపోతున్నదో! లేదో? ఎట్లా తెలుస్తుందిరా?" అని ఇంకొక శిష్యుడు అన్నాడు.

"ఓహో! అదెంతపని? నేను చిటికెలో కనిపెడతా చూడు" అని వాగు దగ్గరికి వెళ్ళాడొక శిష్యుడు.

పారుతున్న వాగు నిద్రపోతున్నదో! లేదో! ఆ శిష్యునికి తెలువలేదు. మండుతున్న కట్టెను ఒకదానిని తీసుకొని వాగులో ముంచాడు. "సుంయ్" మని చప్పుడువచ్చి కట్టె ఆరిపోయింది. ఆ చప్పుడుకు వాడికి భయం వేసింది.





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

"వాగుకు ఏం పని మిగిలిందో ఏమో! నిద్రపోలేదు. తెలివితోనె ఉన్నది!" ఉరుకుంటూ వచ్చి చెప్పాడు.


"ఒరేయ్! నేను వాతలు పెట్టానని కోపం వచ్చి వాగు నా మీద పగబడుతుందో ఏమో!" అని భయపడసాగాడు.

"ఏం కాదురా! మన గురువుండగా మనకేం భయం" అన్నాడు ఇంకొక శిష్యుడు.

మరికొంతసేపయినంక వేరొక శిష్యుడు వాగు నిద్రపోతున్నదో! లేదో! చూసివస్తానని వెళ్ళాడు.

వాగును చూసి, తిరిగివచ్చాడు. "ఒరేయ్! వాగు నిద్రపోతున్నదిరా!" అన్నాడు ఉత్సాహంగా.

"ఎట్ల కనిపెట్టావురా!" అని శిష్యులలో ఒకడు అడుగంగానే "అదే కట్టెను పట్టుకొని నీటి అంచున అటూ ఇటూ తిప్పి, ఒక్కసారిగా నీళ్ళల్లో ముంచాను. వాగు కిక్కురుమనలేదు. అంటే వాగు నిద్రపోతున్నట్లే గదా?" అన్నాడు.






తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

"మరి! మన అలికిడికి వాగుకు తెలివి వస్తే?" భయంగా అన్నాడొకడు.

పరమానందయ్య శిష్యుల్లో ఒకడు అందరికి ధైర్యం చెప్పి వాగు దగ్గరకు తీసుకొచ్చాడు. వాళ్ళు వాగులోకి దిగబోతూ "అమ్మో! వాగులో మునిగిపోతామేమో" అంటూ భయపడ్డారు. "మనం ఒకరి చేయి ఒకరం పట్టుకొని వాగు దాటుదాం" అన్నాడొకడు. "సరే" అన్నారు. అందరు కలిసి వాగును దాటారు. శిష్యుల్లో ఒకరికి "అందరం వాగు దాటామా? అన్న అనుమానం వచ్చింది. "ఒరేయ్! మీరంతా వరుసలో నిలబడండి నేను లెక్కపెడతా" అన్నాడు. అందరూ వరుసగా నిలబడ్డారు.



"ఒకటి, రెండు, మూడు... పదకొండు. ఒరేయ్! పదకొండు మందిమే ఉన్నాం. వాగు పగబట్టి ఒకర్ని మింగేసిందిరోయ్!" అన్నాడు ఏడుపుగొంతుతో... "ఏదీ నేను లెక్కపెడతా" అంటూ శిష్యులంతా ఒకరి తర్వాత ఒకరు లెక్కపెట్టారు. ఎన్నిసార్లు లెక్కపెట్టినా సంఖ్య పదకొండే వచ్చింది. "అవునురా! నిజంగానే మనలో ఒకరిని వాగు మింగిందిరా?" అంటూ భోరుభోరున ఏడుస్తూ గురువు దగ్గరకు వెళ్ళారు. జరిగిన విషయం చెప్పి మళ్ళీ భోరుమని విలపించారు.

పరమానందయ్య అందరినీ తేరిపార చూశాడు. శిష్యులను మళ్ళీ లెక్క పెట్టమన్నాడు. ఒక్కొక్కడు లెక్కబెడితే మళ్ళీ పదకొండే వచ్చింది. శిష్యులు చేసిన తప్పును గురువు గుర్తించాడు. ఆ తర్వాత ఏం జరిగి ఉంటుందో ఊహించండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ఇవి చేయండి

## I. వినడం, ఆలోచించి మాట్లాడడం



(అ) ఈ కథ విని నవ్వుకున్నారు కదా! ఇట్లా మీకు నవ్వు తెప్పించిన సంఘటనలు ఏమేమి ఉన్నాయి? చెప్పండి.

(ఆ) శిష్యుల అమాయకత్వాన్ని చూసి గురువు ఏమని ఉంటాడో ఊహించి కథను పొడిగించి చెప్పండి.

## II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం



(అ) పాఠం ఆధారంగా కింది వాక్యాలు తప్పో, ఒప్పో గుర్తించండి.

(1) శిష్యులందరికీ వాగును చూడగానే సంతోషమైంది. (    )

(2) పరమానందయ్యకు పదకొండు మంది శిష్యులు. (    )

(3) శిష్యులు చేసిన తప్పును గురువు గుర్తించాడు. (    )

(4) వాగు పగబట్టి శిష్యులలో ఒకరిని మింగింది. (    )

(5) శిష్యులు ఒకరి చేయి ఒకరు పట్టుకొని వాగును దాటారు. (    )

## III. ఆలోచించి సొంతంగా రాయడం (స్వీయరచన)



(అ) కథ చదివారు కదా! పరమానందయ్య శిష్యులు ఎట్లాంటివారో తెలుపుతూ సొంతమాటల్లో రాయండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## IV. పదజాలం



(అ) కింద కొన్ని బహువచన రూపంలో ఉన్న పదాలు ఉన్నాయి. వాటి ఏకవచన రూపాలు పాఠంలో ఉన్నాయి. గుర్తించండి. రాయండి.

(1) శిష్యులు ____________ (2) కట్టెలు ____________

(3) వాగులు ____________ (4) గురువులు ____________

(5) వాతలు ____________ (6) వరుసలు ____________

## V. సృజనాత్మకత / ప్రశంస



(అ) వాగు నిద్రపోతున్నదా? తెలివితో ఉన్నదా? అని శిష్యులు అనుమానపడ్డారు కదా! నిజంగా వాగు తెలివితో ఉంటే శిష్యులతో ఏం మాట్లాడి ఉండేదో వారి మధ్య సంభాషణ ఊహించి రాయండి.

వాగు : ఏయ్...! ఎవరు మీరు? ఎందుకు నా దగ్గరకొస్తున్నారు?

శిష్యుడు : మేము పరమానందయ్య శిష్యులం. నిన్ను దాటి అవతలకి పోవాలి...

వాగు : ____________________________

శిష్యుడు : ____________________________

వాగు : ____________________________

శిష్యుడు : ____________________________

వాగు : ____________________________

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది పదాలలో అల్ప, మహా ప్రాణాక్షరాలు గుర్తించి కింది ఖాళీలలో రాయండి.

(1) కంఠం (2) ఘనం (3) జగం

(4) పథం (5) ఝషం (6) జడ

(7) కలం (8) ఫలం (9) బలం

అల్ప ప్రాణాక్షరాలు : ______ ______ ______ ______ ______ ______ ______

మహా ప్రాణాక్షరాలు : ______ ______ ______ ______ ______ ______ ______

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**(ఆ) కింది పేరా చదువండి. గీత గీసిన పదాలు గమనించండి.**

రాజు, రఫీ, శివ, శ్రావణి, రాధిక, సుల్తానా హైదరాబాద్‌లో జరిగే బాలల మేళాకు వచ్చారు. వీరు కరీంనగర్, వరంగల్లు, నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల నుంచి వచ్చారు. వాళ్ళంతా వాళ్ళ ఊర్లలో దొరికే పండ్లు వెంట తెచ్చుకున్నారు. ఒకరేమో అరటి, జామ, మరొకరు బత్తాయి, సపోటా, అట్లా ఒక్కొక్కరు ఒక్కొక్కరకం పండ్లు తెచ్చారు. అందరు కలిసి ఆ పండ్లను తిన్నారు. వాళ్ళందరూ మంచి స్నేహితులయ్యారు.

గీత గీసిన పదాల్లో వ్యక్తుల పేర్లు, జిల్లాల పేర్లు, పండ్ల పేర్లు ఉన్నాయి కదా! ఇట్లా వ్యక్తుల, వస్తువుల, ప్రాంతాల పేర్లను తెలిపే వాటిని "నామవాచకాలు" అంటారు. మీకు తెలిసిన మరికొన్ని నామవాచక పదాలు రాయండి.

______ ______ ______ ______

______ ______ ______ ______

______ ______ ______ ______

**ప్రాజెక్టు పని**



**హాస్య కథలు సేకరించండి. మీకు నచ్చిన ఒక కథను చదివి వినిపించండి.**

**నేనివి చేయగలనా?**

| | | |
|---|---|---|
| 1. | కథను సొంతమాటల్లో చెప్పగలను, పొడిగించగలను. | అవును / కాదు |
| 2. | కథను ధారాళంగా చదువగలను. తప్పొప్పులు గుర్తించగలను. | అవును / కాదు |
| 3. | పరమానందయ్య శిష్యుల గురించి సొంతమాటల్లో రాయగలను. | అవును / కాదు |
| 4. | వాగు, శిష్యుల మధ్య సంభాషణలు ఊహించి రాయగలను. | అవును / కాదు |

**సూక్తి**

**నవ్వు అందరికి ఆనందాన్నివ్వాలి. నవ్వు ఒకరికి సంతోషం, మరొకరికి దుఃఖం కాకూడదు.**





Downloaded from https:// www.studiestoday.com

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

చదువు
ఆనందించు

# చిన్నికృష్ణుడు






కంసుడు మహాక్రూరుడైన రాక్షసుడు. కంసుని చెల్లెలు దేవకి. ఆమెకు వసుదేవునితో వివాహం జరిగింది. దేవకి వసుదేవుల ఎనిమిదవ సంతానంగా పుట్టే బిడ్డ తనను తుదముట్టిస్తాడని తెలిసి, కంసుడు వారిని కారాగారంలో బంధించాడు. వారికి పుట్టిన బిడ్డలందరినీ హతమార్చాడు. కంసుని కారాగారంలో బందీలుగా ఉన్న దేవకి, వసుదేవులకు ఎనిమిదవ సంతానంగా కృష్ణుడు జన్మించాడు.

వసుదేవుడు ఆ పసివాణ్ణి చెరసాల నుండి తప్పించి కాపాడాలనుకున్నాడు. ఆ రాత్రికి రాత్రే గోకులంలో తన స్నేహితుడైన నందగోపుడి ఇంటికి చేరుకున్నాడు. చడీచప్పుడు చేయకుండా ఆ పసివాడిని నందగోపుడి భార్య యశోద పక్కన పడుకోబెట్టాడు. ఆమె పక్కలో ఉన్న ఆడపిల్లను తీసుకొని వడివడిగా చెరసాలకు చేరుకున్నాడు. దేవకి పక్కన పడుకోబెట్టాడు. తెల్లవారగానే ఆడ శిశువు పుట్టిందని కంసుడు తెలుసుకున్నాడు. ఆ శిశువును చంపబోయాడు. అంతట ఆ శిశువు "ఒరే మూర్ఖుడా! నీ పాలిట మృత్యువు మరొక చోట పెరుగుతున్నాడు" అని చెప్పి మాయమైపోయింది.

గోకులంలో యశోద దంపతులు తమ ముద్దుల పుత్రుడిని చూసి ఆనందం పట్టలేకపోయారు. అతనికి కృష్ణుడు అని పేరు పెట్టారు. నందగోపుని ఇంటి వద్దే వసుదేవుని మరో భార్యయైన రోహిణి కూడా ఉన్నది. ఆమె కృష్ణుడి కంటే పెద్దవాడైన బలరామునికి జన్మనిచ్చింది. ఇద్దరు పిల్లలను యశోద దంపతులు అల్లారుముద్దుగా పెంచుతున్నారు.



కంసుడికి శ్రీకృష్ణుని గురించి తెలిసింది. చిన్ని కృష్ణుని సంహరించడానికి మొదట పూతన అను రాక్షసిని పంపించాడు. ఆ రాక్షసి అందమైన గోపిక రూపంతో గోకులానికి వెళ్ళింది. కృష్ణుడు పాలు తాగే నెపంతో ఆమె ప్రాణాలు పోయేలా గట్టి దెబ్బతీశాడు. పెద్దగా అరుస్తూ పూతన తన నిజ స్వరూపంలోకి మారి నేలపైబడి మరణించింది.

ఊయల్లో పడుకొని ఉన్న కృష్ణుణ్ణి చంపడానికి కాకాసురుడు కాకి రూపంలో వచ్చాడు. కాని చిన్నారి కృష్ణుడు చిరునవ్వులు చిందిస్తూ ఎడమచేతితో ఆ కాకి గొంతును గట్టిగా పట్టుకొని గిరాగిరా తిప్పి విసిరివేశాడు. అది కంసుని సభామండపాన పడి మరణించింది.




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 3. వినాయకచవితి

బొమ్మను చూడండి. ఆలోచించి మాట్లాడండి.



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- బొమ్మ చూడండి. ఇది ఏ పండుగకు సంబంధించింది?
- బొమ్మ ఆధారంగా 'బోనాలు' పండుగ ఎట్లా జరుపుకుంటారో ఊహించి చెప్పండి.
- మీ ఊర్లో కూడా ఇట్లా ఏ ఏ పండుగలు జరుపుకుంటారు?

**ఉద్దేశం**

హిందువులు జరుపుకొనే ముఖ్యమైన పండుగలలో వినాయకచవితి ఒకటి. ఆ పండుగ విశేషాలు, పండుగ ప్రాధాన్యతను, సంస్కృతిని తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం.



**పిల్లలూ! ఇట్లా చేయండి.**

- పాఠంలోని బొమ్మలు చూడండి. బొమ్మలు గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలు మీ మిత్రులను లేదా ఉపాధ్యాయులను అడిగి లేదా "పదాలు – అర్థాలు" అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


**పండుగలంటే అందరికీ సరదా. ఒక్కో పండుగను ఒక్కో రకంగా మనం జరుపుకుంటాం. అన్ని పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తాయి. ప్రతి పండుగకూ దాని ప్రత్యేకతను తెలియజేసే కథ ఉంటుంది. అలాంటి ఒక పండుగకు సంబంధించిన కథను, ఆ పండుగ జరుపుకొనే విధానాన్ని, విశేషాలను తెలుసుకుందాం.**

భారతదేశంలో జరుపుకొనే ముఖ్యమైన పండుగల్లో వినాయకుని పుట్టిన రోజైన వినాయకచవితి ఒకటి. దీన్నే 'వినాయకచతుర్థి' లేదా 'గణేశ చతుర్థి' అని కూడా అంటారు. ఈ పండుగ భాద్రపదమాస శుక్లపక్ష చతుర్థినాడు వస్తుంది.

వినాయకుని పుట్టుకకు ఒక కథ ఉంది. పూర్వం గజాసురుడనే రాక్షసుడు ఉండేవాడు. దేవతల కోరిక మేరకు పరమశివుడు గజాసురుణ్ణి సంహరించి కైలాసానికి తిరిగి వస్తున్నాడు. పార్వతీదేవికి ఈ శుభవార్త తెలిసింది. శివుడు వచ్చేలోగా స్నానం చేయాలనుకొంది. తను స్నానం చేస్తున్నప్పుడు గుమ్మం దగ్గర కాపలాగా ఎవరినైనా ఉంచాలనుకొంది. వెంటనే నలుగుపిండితో బాలుని బొమ్మ చేసి, దానికి జీవం పోసింది. ఆ బాలుడెంతో ముద్దుగా ఉన్నాడు. ఆ బాలుణ్ణి ఎత్తుకొని పార్వతీదేవి కాసేపు ముద్దాడింది. "పుత్రా! నేను స్నానం చేయడానికి వెళుతున్నాను. ఎవ్వరినీ లోపలికి రానివ్వకుండా కాపలా ఉండు" అని చెప్పి వెళ్ళింది పార్వతీదేవి.



ఆ చిన్ని బాలుడు కాపలాకాస్తూ గుమ్మం దగ్గరే నిలుచున్నాడు. ఇంతలో పరమశివుడు వచ్చాడు. లోపలికి వెళ్ళబోతున్న పరమశివుణ్ణి ఆ బాలుడు అడ్డుకున్నాడు. తనను లోపలికి వెళ్ళనీయకుండా మొండిగా అడ్డుపడుతున్న బాలుడి తలను శివుడు నరికేశాడు. పార్వతీదేవి వచ్చి జరిగిన ఘోరాన్ని చూసి భోరుమని ఏడ్చింది. అసలు విషయం తెలుసుకున్న పరమశివుడు ప్రమథగణాలు తెచ్చిన ఏనుగు తలను బాలుని మొండేనికి అతికించాడు. తిరిగి ప్రాణం పోశాడు.



శివపార్వతులు ఆ బాలునికి 'గణేశుడు' అని పేరు పెట్టారు. అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. గణేశుడు 'అనింద్యుడు' అనే ఎలుకను వాహనంగా చేసుకొని కైలాసమంతా ఆనందంగా తిరుగుతున్నాడు.

SCERT TELANGANA




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కొంతకాలం తరువాత శివపార్వతులకు మరో కుమారుడు కుమారస్వామి జన్మించాడు. కుమారస్వామి కొంచెం పెద్దయ్యాక నెమలిని తన వాహనంగా చేసుకున్నాడు.

ఒకరోజున దేవతలంతా పరమశివుని దగ్గరకు వచ్చారు. "మాకు ఒక నాయకుడు అవసరం, సూచించండి" అని పరమశివుణ్ణి కోరారు. తన కుమారులలో ఒకరిని ఎంపిక చేయాలని పరమశివుడు అనుకొన్నాడు. అందుకోసం వారిద్దరికీ ఒక పరీక్షపెట్టాడు. అందులో గెలిచినవారు మానవుల సమస్యలను పరిష్కరించే 'గణనాయకుడు' అవుతాడని చెప్పాడు.



పిల్లలను పిలిచి "ఇద్దరూ వెళ్ళి ముల్లోకాల్లో ఉన్న అన్ని నదుల్లో స్నానంచేసి రావాలి. ఇలా చేసి ఎవరు ముందుగా తిరిగి వస్తారో అతనే గణనాయకుడు ఔతాడు" అని పరమశివుడు తెలియజేశాడు. తండ్రిమాటలు పూర్తి కాకముందే కుమారస్వామి ఆత్రుతతో తన వాహనం ఎక్కాడు. ఆకాశంలోకి ఎగిరిపోయాడు. చిన్ని ఎలుక వాహనం కలిగిన తను కుమారస్వామితో ఎలా పోటీపడాలో అర్థంకాక గణేశుడు ఆలోచనలో పడ్డాడు.

గణేశుడికి ఒక ఉపాయం తట్టింది. వెంటనే నారాయణ జపం చేస్తూ, శివపార్వతుల చుట్టూ భక్తితో మూడుసార్లు ప్రదక్షిణం చేశాడు. అంతే! ముల్లోకాల్లో ఉన్న మూడుకోట్ల యాభై లక్షల నదుల్లో స్నానం చేసిన ఫలితం వచ్చేసింది. మెరుపు వేగంతో వెళ్ళిన కుమారస్వామి అలసి, సొమ్మసిల్లి కైలాసానికి చేరుకున్నాడు. గణేశుడు అప్పటికే అక్కడ ఉండడం చూసి, కుమారస్వామి అవాక్కయ్యాడు.


నిజం తెలుసుకున్న కుమారస్వామి "సోదరా! నీ శక్తియుక్తులను నేను గ్రహించలేకపోయాను. సమస్యలను పరిష్కరించి, విఘ్నరాజువు కాదగిన అర్హత కలవాడివి నీవే" అని గణేశుణ్ణి కౌగిలించుకున్నాడు. ఇలా వినాయకుడు గణనాయకుడు అయ్యాడు. ఆ రోజే 'గణేశ చతుర్థిగా' ప్రసిద్ధి చెందింది. ఇది కూడా భాద్రపద మాసంలో శుక్లపక్ష చతుర్థినాడే జరిగింది. అందుకే మన దేశంలో అందరూ వినాయకచవితి పండుగను ఎంతో విశేషంగా జరుపుకొంటున్నారు.

ఆ రోజున మట్టితో చేసిన వినాయకుని విగ్రహానికి పూజలు చేయడం ఆచారం అయింది. వినాయకచవితి రోజున పూలతోబాటు ప్రత్యేకంగా ఇరవై ఒక్క రకాల ఆకులతో పూజ చేస్తారు. వినాయకునికి ఇష్టమైన ఉండ్రాళ్ళు, లడ్డూలు, కుడుములు, పండ్లు నైవేద్యంగా సమర్పిస్తారు. గణపతి నవరాత్రి వేడుకలను గొప్పగా చేస్తారు. తర్వాత వినాయక విగ్రహాలను ఘనంగా ఊరేగిస్తారు. దగ్గరలోని సముద్రం, నది, చెరువు లేదా బావి నీటిలో నిమజ్జనం చేసి పండుగను ముగిస్తారు.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మన రాష్ట్ర రాజధాని హైదరాబాదులో కూడా గణపతి ఉత్సవాలను భారీ ఎత్తున, వేడుకగా జరుపుతారు. ఖైరతాబాదులో ఏర్పాటు చేసే విగ్రహం భారీగా ఉంటుంది. తొమ్మిది రోజులు పూజాకార్యక్రమాలు నిర్వహిస్తారు. వేలాది మంది పాల్గొంటారు.



హైదరాబాదు నగరం విభిన్న మతాలకు, సంస్కృతులకు ముఖ్యమైన కూడలి. హిందువులు జరుపుకొనే వినాయకచవితి సంబరాల్లో ముస్లిం సోదరులు కూడా పాలుపంచుకొంటారు. నిమజ్జనోత్సవంలో మంచినీరు అందించడం చలువ పందిళ్ళ నిర్వహణలో ముస్లిం సోదరుల సహాయ సహకారాలు మరువరానివి. అదే విధంగా రంజాన్ మాసంలో ముస్లింలు జరుపుకొనే ఉత్సవాల్లో కూడా హిందువులు పాల్గొంటారు. ఇలా మనం జరుపుకొనే పండుగలు జాతీయసమైక్యతకు అద్దం పడుతున్నాయి.

## ఇవి చేయండి

### I. వినడం, ఆలోచించి మాట్లాడడం



(అ) మీరు జరుపుకునే పండుగల పేర్లు చెప్పండి. ఏ ఏ పండుగలను ఎలా జరుపుకుంటారో చెప్పండి.

(ఆ) "పండుగలు సమైక్యతకు అద్దం పడుతాయి" అని తెలుసుకున్నారు కదా! ఏ ఏ పండుగలను అందరూ కలిసి చేసుకుంటారు? ఎందుకు కలిసి జరుపుకోవాలి?

### II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం



(అ) పాఠం చదువండి. కింది విషయాలు ఏ ఏ పేరాల్లో ఉన్నాయో గుర్తించండి. ఆ పేరా సంఖ్యను పట్టికలో రాయండి.

| విషయం | పేరా సంఖ్య |
|---|---|
| 1. వినాయకుని పూజా కార్యక్రమం | |
| 2. హిందూముస్లింల మతసామరస్యం | |
| 3. గణేశుని ఉపాయం | |
| 4. వినాయకుని పుట్టుక | |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**(ఆ) కింది పేరాను చదువండి. గీతగీసిన పదాలు తారుమారై ఉన్నాయి. వాటిని ఉండవల్సిన చోట ఉంచి చదువండి, తిరిగి రాయండి.**

ఒక చవితినాడు వినాయకుడు దేవతల పూజలందుకొని చంద్రుడు వస్తున్నాడు. దారిలో వినాయకుని బాన పొట్టను చూచి పురాణాలు నవ్వాడట. దానికి కోపించిన పార్వతీదేవి చవితినాడు చంద్రుణ్ణి చూసినవారికి పూజాక్షతలు వస్తాయని శపించింది. దానికి భయపడిన మునులు, దేవతలు తిరిగి చేయమని కోరారు. పూజచేసి నీలాపనిందలు తలపై ఎవరు చల్లుకుంటారో వారికి ఎలాంటి నీలాపనిందలు రావని చెప్పినట్లు శాపపరిహారం చెబుతున్నాయి.

## III. ఆలోచించి సొంతంగా రాయడం (స్వీయరచన)



**(అ) వినాయకచవితి పండుగను ఎందుకు జరుపుకొంటారు? మీ సొంతమాటల్లో రాయండి.**

**(ఆ) వినాయకుని విగ్రహాలను మట్టితోనే ఎందుకు చేయాలి?**

**(ఇ) మీ ప్రాంతంలో వినాయకచవితి ఉత్సవాలను ఎట్లా జరుపుకొంటారో రాయండి. ఆ రోజు మీరేం చేస్తారు?**





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## IV. పదజాలం



(అ) ఒక అక్షరానికి అదే అక్షరం ఒత్తుగా ఉన్న పదాలు మరియు ఒక అక్షరానికి వేరొక అక్షరం ఒత్తుగా ఉన్న పదాలను పాఠంలో గుర్తించి కింది పట్టికలో రాయండి.

| ఒక అక్షరానికి అదే అక్షరం ఒత్తుగా ఉన్న పదాలు | ఒక అక్షరానికి మరొక అక్షరం ఒత్తుగా ఉన్న పదాలు |
|---|---|
| ఉదా: గుమ్మం | చతుర్థి |
| | |
| | |
| | |
| | |
| | |

(ఆ) ఇచ్చిన ఆధారంతో పదాలు రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| (1) నీరు | ☐ | లం | (6) వరిపండేది | ☐ | లం |
| (2) పండు | ☐ | లం | (7) పెన్ను | ☐ | లం |
| (3) జాగా | ☐ | లం | (8) తోక | ☐ | లం |
| (4) సమయం | ☐ | లం | (9) నాగలి | ☐ | లం |
| (5) రంధ్రం | ☐ | లం | (10) శక్తి | ☐ | లం |

## V. సృజనాత్మకత / ప్రశంస



(అ) మట్టితో వినాయకుని బొమ్మను తయారుచేయండి. ఆ బొమ్మకు రంగులు వేయండి. ప్రదర్శించండి. (జట్టుపని)

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది వాక్యాలలోని నామవాచక పదాల కింద గీత గీయండి.

(1) గోపి హైదరాబాదుకు వెళ్ళాడు.

(2) కుక్క విశ్వాసం గల జంతువు.



Downloaded from https:// www.studiestoday.com
SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

(3) గీత, రాధ, ఫాతిమా, రజియాలు సినిమాకు వెళ్ళారు.

(4) గోదావరి నది తెలంగాణలో ప్రవహిస్తున్నది.

**(ఆ) కింది వాక్యాలు చదువండి. గీత గీసిన పదాలు చూడండి.**

ఉదా: లక్ష్మి తెలివైన బాలిక. ఆమె రోజూ కథల పుస్తకాలు చదువుతుంది.

పై వాక్యంలో 'లక్ష్మి' నామవాచక పదం. 'ఆమె' అనే పదాన్ని లక్ష్మికి బదులుగా వాడారు. నామ వాచకానికి బదులుగా వాడే పదాలను **"సర్వనామాలు"** అంటారు.

కింది వాక్యాలను పరిశీలించి సర్వనామాలను గుర్తించండి. గీత గీయండి.

(1) రహీం బడికి వెళ్ళాడు. అతడు పరీక్ష రాశాడు.

(2) అనిత పొలానికి వెళ్ళింది. ఆమె వరిపైరు కోసింది.

(3) పిల్లి పాలు తాగింది. అది బయటికి వెళ్ళింది.

(4) రవి, ఖాన్, జాన్‌లు కలిసి ఊరికి వెళ్ళారు. వాళ్ళు అక్కడ బట్టలు కొన్నారు.

## ప్రాజెక్టు పని



**సామూహికంగా జరుపుకొనే పండుగలకు సంబంధించిన బొమ్మలు సేకరించి, తరగతిలో ప్రదర్శించండి. వాటి గురించి చెప్పండి.**

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | ఏ పండుగలు ఎట్ల జరుపుకుంటారో నా సొంతమాటల్లో చెప్పగలను. | అవును / కాదు |
| 2. | పేరాను చదివి వాక్యాలు పొడిగించగలను. పట్టిక నింపగలను. | అవును / కాదు |
| 3. | వినాయకచవితి పండుగ గురించి సొంతమాటల్లో రాయగలను. | అవును / కాదు |
| 4. | మట్టితో వినాయకుని బొమ్మను తయారుచేసి రంగులు వేయగలను. | అవును / కాదు |

## సూక్తి

**మన సంస్కృతీ, సంప్రదాయాలను మనం గౌరవించుకోవాలి. రక్షించుకోవాలి.**





Downloaded from https:// www.studiestoday.com
SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

చదువు
ఆనందించు

# రంజాన్

ముస్లిములు జరుపుకొనే పండుగల్లో 'రంజాన్' ఒకటి. ఈ పండుగను 'ఈద్' అని 'ఈద్–ఉల్–ఫితర్' అని వ్యవహరిస్తారు.

ఈ పండుగ ఫసలీ కాలమానం ప్రకారం రంజాన్ నెల మొదటి రోజు నుండి ప్రారంభం అవుతుంది. ఆ రోజు రాత్రి చంద్రుడి దర్శనం చేసుకొన్నప్పటి నుండి ముప్పై రోజులు ఈ పండుగ జరుపుకొంటారు. ముస్లిములందరు ఈ నెల రోజులు మహమ్మద్ ప్రవక్త బోధనలను పఠిస్తారు. పగలు కనీసం ఒక్క చుక్క మంచినీరైనా ముట్టగూడదనే నియమం పాటిస్తారు. చాలావరకు ఈ నెలలోనే 'జకాత్' ఇస్తారు. సంవత్సరానికి ఒకసారి తమ ఆస్తి, సంపదలపై ఓ లెక్క ప్రకారం పేదలకు చేసే దానధర్మాలనే 'జకాత్' అంటారు. పవిత్రమైన జీవన విధానంతో అత్యంత నిష్ఠతో, భక్తితో వారంతా నెల రోజులు ఉపవాసాలు ఉంటారు. ప్రతి రోజు మసీదుకు వెళ్ళి కనీసం ఐదు పర్యాయాలు నమాజు చేస్తారు. వీటితో పాటు ప్రత్యేక నమాజ్ 'తరావిహ్' కూడా చేస్తారు. మసీదుకు వెళ్ళలేని వారు ఇండ్ల వద్దనే భక్తిశ్రద్ధలతో నమాజ్ చేస్తారు. ఈ రంజాన్ మాసంలోనే పవిత్ర గ్రంథం 'ఖురాన్' అవతరించిందని మహమ్మదీయుల విశ్వాసం.

రంజాన్ మాసంలో తెల్లవారుజామున నాల్గు గంటలకే నిద్రలేస్తారు. కాలకృత్యాలు తీర్చుకుంటారు. సూర్యోదయానికి సుమారు గంటన్నర ముందే భోజనాలు చేస్తారు. ఇలా చేసే ఉపవాస ప్రారంభాన్ని 'సహెరి' అని అంటారు. పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం సూర్యాస్తమయం తరవాత ఉపవాసం విడిచి, నమాజ్ చేస్తారు. ఉపవాసం విడవడాన్ని 'ఇఫ్తార్' అంటారు.

రంజాన్ నెల తర్వాత షవ్వాల్ నెల ప్రారంభమవుతుంది. ఆ నెల మొదటి రోజు చంద్రదర్శనం చేసుకుంటారు. మరునాడు పెద్ద ఎత్తున పండుగ చేసుకుంటారు. ఉపవాస దీక్షలు విరమిస్తారు. ఇంటిల్లిపాదీ కొత్తబట్టలు ధరిస్తారు. అత్తరులు పూసుకుంటారు. 'ఈద్గాహ్'కు వెళ్ళి సామూహిక ప్రార్థనలు చేస్తారు. నమాజ్ చదివిన తరువాత ఒకరికొకరు 'ఈద్ ముబారక్' అని శుభాకాంక్షలు తెలుపుతు ఆలింగనం చేసుకుంటారు. ఆ తరవాత సేమియా పాయసంతో కూడిన విందును ఇంటిల్లిపాదీ కలిసి ఆరగిస్తారు. మిత్రులను, బంధువులను కూడా ఈ విందుకు ఆహ్వానిస్తారు. బీదలకు దానధర్మాలు విరివిగా చేస్తారు.

మహమ్మదీయ సోదరులతోపాటు ఇతర మతాల వారు కూడా ఈ పండుగలో భాగస్వాములవుతారు. మహమ్మదీయ మిత్రులకు వారు పండుగ రోజుల్లో 'ఇఫ్తార్' విందులిస్తారు. పండుగనాడు ముస్లిం మిత్రుల గృహాల్లో జరిగే విందులకు హాజరవుతారు. వారికి తమ శుభాకాంక్షలు తెలిపి ఆలింగనం చేసుకుంటారు. రంజాన్ పండుగ పవిత్రతకు, క్రమశిక్షణకు మరియు మత సామరస్యానికి ప్రతీక. ఇది నెల రోజుల పండుగ.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 4. దేశమును ప్రేమించుమన్నా

బొమ్మను చూడండి. ఆలోచించి మాట్లాడండి.




**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- పై బొమ్మలో మీకు ఏమేమి కనిపిస్తున్నాయి?
- ఆ చిత్రాన్ని చూసి నీవేమి అర్థం చేసుకున్నావు?
- మన దేశము యొక్క గొప్పతనమేమిటి?

**ఉద్దేశం**

దేశభక్తి గేయాలు మనలో దేశభక్తిని పెంచుతాయి. జాతీయ సమైక్యతకు తోడ్పడుతాయి. నైతిక విలువలను పెంచుతాయి. సమాజంలో మనుషులు మెలగవల్సిన విధానాన్ని తెలుపడమే ఈ పాఠం ఉద్దేశం.




**పిల్లలూ! ఇట్లా చేయండి.**

- పాఠంలోని బొమ్మలు చూడండి. బొమ్మల గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలు మీ మిత్రులను లేదా ఉపాధ్యాయులను అడిగి లేదా "పదాలు - అర్థాలు" అనే పట్టికలో చూసి తెలుసుకొండి.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వట్టి మాటలు కట్టిపెట్టోయి
గట్టిమేల్ తలపెట్టవోయి

పాడిపంటలు పొంగి పొర్లే
దారిలో నువు పాటు పడవోయి
తిండి కలిగితె కండ కలదోయి
కండ కలవాడేను మనిషోయి


ఈసురోమని మనుషులుంటే
దేశమేగతి బాగుపడునోయి
జల్దుకొని కళలెల్ల నేర్చుకు
దేశి సరుకులు నింపవోయి

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



దేశాభిమానము నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయి
పూనియేదైనాను, వొకమేలు
కూర్చి జనులకు చూపవోయి

సొంతలాభం కొంత మానుకు
పొరుగు వాడికి తోడు పడవోయి
దేశమంటే మట్టి కాదోయి
దేశమంటే మనుషులోయి

చెట్టపట్టాల్ పట్టుకొని
దేశస్థులంతా నడవవలెనోయి
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలెనోయి

*– గురజాడ అప్పారావు*

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ఇవి చేయండి

## I. వినడం, ఆలోచించి మాట్లాడడం



(అ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) "దేశమును ప్రేమించుమన్నా - మంచి అన్నది పెంచుమన్నా" అంటే మీకు ఏమి అర్థమైందో చెప్పండి.

## II. ధారాళంగా చదువడం, అర్థంచేసుకొని చెప్పడం, రాయడం



(అ) గేయం చదివి "కట్టిపెట్టోయి, తలపెట్టవోయి" వంటి పదాలు వెతికి రాయండి.

ఉదా: కట్టిపెట్టోయి తలపెట్టవోయి

______________ ______________

______________ ______________

______________ ______________

______________ ______________

(ఆ) కింద ఇచ్చిన భావానికి సరిపడే పాదాన్ని గేయంలో గుర్తించి రాయండి.

(1) పాడి పంటలు లభించేటట్లు నువ్వు కష్టపడాలి.

______________________________

(2) పనికిరాని మాటలు పక్కనపెట్టి పదిమందికి పనికివచ్చే పని చెయ్యాలి.

______________________________

## III. ఆలోచించి సొంతంగా రాయడం (స్వీయరచన)



(అ) 'మంచి అన్నది పెంచుమన్న' అని గేయంలో ఉన్నది కదా! నీవు ఏ ఏ మంచి పనులు చేస్తావు? ఎందుకు?

______________________________

______________________________

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఆ) 'వట్టి గొప్పలు' అంటే ఏమిటి? వట్టి గొప్పలు ఎందుకు చెప్పుగూడదు?

(ఇ) 'సొంతలాభం మానుకొను' అంటే ఏమిటి?

SCERT TELANGANA

## IV. పదజాలం



(అ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1) లాభం :

2) పాడి పంటలు :

3) అన్నదమ్ములు :

4) మేలు :



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఆ) ఒక అక్షరానికి అదే అక్షరం ఒత్తుగా వచ్చే అక్షరాలను 'ద్విత్వాక్షరాలు' అంటారని తెలుసుకదా! కింద ఉన్న ద్విత్వాక్షరాలతో ఉన్న పదాలను ఇంతకుముందు పాఠాల నుండి వెతికి రాయండి.

| క్క | గ్గ | చ్చ | జ్జ | ట్ట | త్త | డ్డ | ద్ద | న్న |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |

(ఇ) పాడిపంటలు - పాడి, పంటలు అనే రెండుపదాలు కలిసి 'పాడిపంటలు' అని ఒకే పదంగా రాశాం. ఈ పదాన్ని జంట పదం అంటారు. ఇట్లాంటి జంట పదాలు ఇంకొన్ని రాయండి. (జట్టుపని)

ఉదా: తోడు - నీడ

## V. సృజనాత్మకత / ప్రశంస



(అ) గేయం ఆధారంగా నినాదాలు రాయండి. తరగతి గదిలో ప్రదర్శించండి. (జట్టుపని)



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది పదాలు పరిశీలించండి. నామవాచక పదాలకు సరిపోయే సర్వనామ పదాలు గుర్తించండి. వాటిని జతపరచండి.

| | |
|---|---|
| గోపాల్ | అవి |
| సుల్తానా | అది |
| కాకి | వారు |
| నక్క, కుక్క, తాబేలు | ఆమె |
| రవి, రహీం, సునీల్ | అతడు |

(ఆ) కింది పట్టికలోని పదాలు చదువండి. ఖాళీలలో సరిపోయేచోట రాయండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అది | ఈయన | వారు | అతడు | ఆమె | అవి | ఆయన |

(1) సుమిత్ర వంట బాగా చేస్తుంది. ____________ పాట బాగా పాడుతుంది.

(2) పోతన భాగవతం రాశాడు. ____________ సహజ పండితుడు.

(3) సింహం గర్జిస్తుంది. ____________ అడవిలో ఉంటుంది.

### ప్రాజెక్టు పని



మన దేశం గొప్పతనాన్ని తెలిపే ఏవైనా పాటలు / గేయాలు / కవితలు సేకరించి, వాటిని చార్టుమీద రాసి ప్రదర్శించండి. చదివి వినిపించండి.

### నేనివి చేయగలనా?

1. గేయాన్ని రాగంతో పాడుతూ అభినయంచేయగలను. అవును / కాదు
2. భావానికి సరిపడే పాదాన్ని గుర్తించి రాయగలను. పేరాలోని ప్రశ్నలకు జవాబులు రాయగలను. అవును / కాదు
3. గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. అవును / కాదు
4. గేయం ఆధారంగా నినాదాలు రాసి, తరగతి గదిలో ప్రదర్శించగలను. అవును / కాదు

**సూక్తి**

నిండుమనసుతో సమాజసేవ చేసేవారికి గౌరవ ప్రతిష్ఠలు దాసోహమంటాయి.

– మున్షీ ప్రేమ్‌చంద్



SCERT TELANGANA





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చదువు

ఆనందించు

# కళారత్నాలు

జైజైలు తెలంగాణ కాంతిమూర్తులకు
జైజైలు అసమాన ప్రతిభాకీర్తులకు



రామప్ప శిల్పాల రాజిల్లు నృత్యమును
ఆంధ్ర నాట్యమ్ముగ కూర్చినాడు
కదనోత్సవమ్ముల కాకతీయుల కేళి
పేరిణీ నాట్యముగ చూపినాడు.
అతడు మన నటరాజ రామకృష్ణ
తనివితీరని దతని నాట్యతృష్ణ.



పల్లెబొమ్మకు ప్రాపు కాపురాజయ్య
పలు వన్నియల జూపు కాపురాజయ్య
తెలంగాణ పల్లె ప్రజల అందాలు
కట్టుబొట్టు మేని రంగు చందాలు
కుంచెతో కుదురుగా కూర్చినా మేటి
చిత్రకళలో లేరు అతనికెవరూసాటి ॥ జై జైలు ॥



పోతన్న బొమ్మకు పోసిండు ప్రాణము
రుద్రమ్మ బొమ్మలో చూపిండు వీరము
అబ్బురముగా అడవి అందాలు చిత్రించి
చిత్రకళకే కొత్త అందాలు తెచ్చిండు
అతడు కొండపల్లి శేషగిరి రావు
సప్తవర్ణముల చిత్రాల ప్రోవు ॥ జై జైలు ॥



ఉగ్గుపాలతోటి ఒగ్గుకథ నేర్చిండు
ఎదపొంగ ఎల్లమ్మ కథను చెప్పిండు
మిద్దెరాములు దేశదేశాలు చుట్టిండు
జానపదమూ కీర్తి జగమంత చాటిండు ॥ జై జైలు ॥



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 5. చిన్నారి కల

**బొమ్మను చూడండి. ఆలోచించి మాట్లాడండి.**



### ప్రశ్నలకు జవాబులు చెప్పండి

- బొమ్మ చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.
- చెట్లకు రెక్కలు వచ్చి ఎగిరితే ఎట్లా ఉంటుంది? అవి మీతో మాట్లాడితే మీరేం చేస్తారు?

### ఉద్దేశం

ప్లాస్టిక్ వాడుతుంటే ప్రకృతి పాడైతున్నది. దాంతో మనం కష్టపడుతున్నాం. మిగిలిన జీవులూ గోసపడుతున్నాయి. ప్లాస్టిక్ మనకు ఎట్లా నష్టం కలిగిస్తున్నదో, దాని వాడకాన్ని ఎందుకు తగ్గించుకోవాలో తెలుపడమే ఈ పాఠం ఉద్దేశం.



### పిల్లలూ! ఇట్లా చేయండి.

- పాఠంలోని బొమ్మలు చూడండి. బొమ్మల గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలు మీ మిత్రులను లేదా ఉపాధ్యాయులను అడిగి లేదా "పదాలు - అర్థాలు" అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కలలు రావడం సహజం. ప్రజ్ఞకు కూడా కల వచ్చింది. కలలో కనిపించిన కొన్ని వస్తువులు ప్రజ్ఞతో తమ గురించి చెప్పుకున్నాయి. వాటి మాటలు విన్న ప్రజ్ఞలో మార్పు వచ్చింది. ప్రజ్ఞకు అవి ఏమి చెప్పాయో తెలుసుకోవటానికి ఈ పాఠం చదువండి.**

ప్రజ్ఞకు ఆ రోజు కొత్త పుస్తకాలు వచ్చాయి. తన వద్ద చాలా కథల పుస్తకాలు కూడా ఉన్నాయి. కథల పుస్తకాలు, తరగతి పుస్తకాలను సదురుకోవాలనుకున్నది. పుస్తకాల అల్మార పైభాగం ఖాళీ చేయాలి. ఆ జాగ దుమ్ముతోని, కాగితం సంచులతోని నిండి ఉన్నది. ప్రజ్ఞ కాగితపు సంచులన్నీ చెత్తబుట్టలో పారేసింది. అల్మార లోపల పుస్తకాలను చక్కగా సదిరింది. అలసిపోయిన ప్రజ్ఞ తనకిష్టమైన కథల పుస్తకం చదువుకుంటూ నిద్రపోయింది.

నిద్రపోయిన ప్రజ్ఞ కలగన్నది. కలలో తాను పారేసిన కాగితపు సంచులన్నీ ఒక దగ్గర చేరి మాట్లాడుకుంటున్నాయి.

ఆ మాటలను ప్రజ్ఞ శ్రద్ధగా వింటున్నది.

"ఇప్పుడు మనల్నెవ్వరూ పట్టించుకుంట లేరు. ఇంతకుముందైతే ప్రజ్ఞ వాళ్ళ అమ్మానాన్నలు మనల్ని జాగ్రత్తగా దాచిపెట్టి వాడేవారు." అన్నది ఓ సంచి.





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

"ఇప్పుడంతా ప్లాస్టిక్ యుగమే కదా! కాగితపు సంచులు ఎవరికి కావాలి? కుర్చీలు, బల్లలు, గిన్నెలు, డబ్బాలు అన్నీ ప్లాస్టిక్ మయమే! ఎటు చూసినా ప్లాస్టిక్! ప్లాస్టిక్! చివరికి ఎన్నికల ప్రచారానికి ఉపయోగించే జెండాలు, ఫోటోలు కూడా బట్టతో చేసినవి కాక ప్లాస్టిక్‌వే కదా! అందరికీ ప్లాస్టిక్ పిచ్చే పట్టింది." అన్నది మరో సంచి.

ఈ మాటలు విన్న ప్రజ్ఞ కాగితపు సంచుల్తో ఇట్లా అన్నది. "అవును మరి! ప్లాస్టిక్‌తో ఎన్నో లాభాలున్నాయి. కాబట్టే అందరికీ ప్లాస్టిక్‌పై మోజు పెరిగింది. ప్లాస్టిక్ వస్తువులు ఆకర్షణీయంగా ఉంటాయి. మట్టి వస్తువులలెక్క అవి తొందరగా పగిలిపోవు. అట్లానే కాగితపు వస్తువుల లెక్క నీళ్ళు తగలగానే చినిగిపోవు. స్టీలు వస్తువులలెక్క ఎక్కువ ఖరీదు కూడా ఉండవు".

"ప్లాస్టిక్‌తోని ఎంతో నష్టం ఉంది. అది తెలుసా నీకు?" అని మరో కాగితపు సంచి ప్రజ్ఞతో అన్నది.

"తెలియదు" అన్న ప్రజ్ఞతో కాగితపు సంచి ఇట్లా అన్నది. "అందుకే విను! కాగితపు సంచులు, మట్టి వస్తువులు, కట్టెవస్తువులు పాడైనప్పుడు వాటిని పారేస్తారు కదా! అవి కొన్ని రోజుల తర్వాత కరిగి మట్టిలో కలుస్తాయి. కాని, ప్లాస్టిక్ వస్తువులను పారేస్తే అవి మట్టిలో కలిసిపోవు, మట్టి అంతా ప్లాస్టిక్ మయం అయితున్నది".





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ప్లాస్టిక్ వస్తువులు, సంచులు ఎన్ని సంవత్సరాలైనా నశించకుండా భూమి పొరల్లో అట్లాగే ఉండి, పంటలు పండకుండా చేస్తాయి. ఈ ప్లాస్టిక్ / పాలిథిన్ సంచులు చెరువులు, కాలువలు, జలాశయాల్లో ఉండి నీటిలో ఉన్న చేపలు, కప్పలు, తాబేళ్ళను చనిపోయేటట్లు చేస్తున్నాయి. కాలుష్యానికి కారణాలవుతున్నాయి. పోనీ! వాటిని కాల్చేద్దాం అని అనుకుంటే కరిగిన ఆ ప్లాస్టిక్ నుండి విషవాయువులు విడుదలై జీవకోటికి ముప్పు జరిగే ప్రమాదం ఉన్నది తెలుసా?" అన్నది కాగితపు సంచి.

"అయితే సరే! ప్లాస్టిక్ పర్యావరణాన్ని పాడు చేస్తున్నది. నష్టపరుస్తున్నదని నమ్ముదాం. కానీ మనం ప్లాస్టిక్ వాడడం మానేసి, కాగితాన్నే వాడడం మొదలుపెడితే ఎంత కాగితమైనా సరిపోదు కదా! అందుకు ఎన్నో చెట్లను నరికివేయాల్సి వస్తుంది కదా! దీనివల్ల పర్యావరణం నష్టపోదా! చెప్పండి." అని ప్రజ్ఞ ఎదురు ప్రశ్న వేసింది.

పెద్ద కాగితపు సంచి ప్రజ్ఞకు నచ్చజెబుతూ ఇట్లా అన్నది. "మన అవసరాలకు కావల్సినంత వినియోగించుకోవడంలో తప్పు లేదు. కానీ వృథాచేయడం సరికాదు. గాంధీగారు "ప్రకృతి వనరులు మనిషి అవసరాలకు కావలసినంతగా ఉన్నాయి. కానీ వాటిని వృథా చేసేంతగా వనరులు మనకు లేవు" అన్నారు. మనం కాగితాన్ని పద్ధతిగా, పొదుపుగా వాడుకుంటే అనవసరంగా ఎక్కువ చెట్లను నరకాల్సిన పని కూడా ఉండదు.

"మరోమాట ప్రజ్ఞా! ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటారనుకో! చెట్లకు కొదవే ఉండదు కదా! నీకు గుర్తుందా! మన పక్కింటి రుత్విక్ పుట్టినప్పుడు వాళ్ళ నాన్న శీను అంకుల్ గుర్తుగా అదే రోజు ఓ వేపమొక్కను నాటాడు. నువ్వు కూడా నీ ప్రతి పుట్టినరోజు నాడు ఓ మొక్క నాటితే ఎంత బాగుంటుందో, ఆలోచించు" అని అన్నది.

"ఔను, నిజంగానే మంచి ఆలోచన. చాలా మంచిమాటలు చెప్పావు. ఇప్పుడే అఖిల్, మనోజ్ఞ, నిఖిల్, లిఖిత, నితీశ్, శివ వాళ్ళందరికీ ఈ విషయం చెపుతా. మీ సలహా తప్పక పాటిస్తాం. తప్పక చెట్లను నాటుతాం." అన్నది ప్రజ్ఞ.

"మరి అలాగని మాకు మాట ఇవ్వు" అని ఓ చిన్న కాగితపు సంచి అనంగానే, ప్రజ్ఞ చిరునవ్వు నవ్వి, "నేను మీకు మాట ఇస్తున్నా. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి మీ కాగితంతో తయారయిన వస్తువులనే ఎక్కువగా వినియోగిస్తాం." అన్నది. ఇంతట్లోనే "ప్రజ్ఞా! లే, తెల్లారింది" అంటూ ప్రజ్ఞను వాళ్ళమ్మ నిద్రలేపింది.

ప్రజ్ఞ దబ్బున లేచి వెంటనే చెత్తబుట్ట దగ్గరకు పోయి చెత్తబుట్టలో పారేసిన కాగితపు సంచులను తీసి దుమ్ము దులిపి జాగ్రత్తగా అల్మారలో సదిరింది. అది చూసి వాళ్ళమ్మ చిరునవ్వు నవ్వింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి

### I. వినడం, ఆలోచించి మాట్లాడడం



(అ) ప్రజ్ఞతో కాగితపు సంచులు మాట్లాడాయి కదా! అట్లనే పక్షులైతే తమ గురించి ఏం మాట్లాడి ఉండేవో ఊహించి చెప్పండి.

(ఆ) మీ ఇంట్లో వాడే ప్లాస్టిక్ వస్తువులు ఏవి? ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి ఏమి చేయాలి?

### II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం



(అ) పాఠాన్ని చదువండి. కింది పట్టిక నింపండి.

| అంశం | కారణం |
|---|---|
| ♦ ప్రజ్ఞ సంతోషంగా ఉన్నది. | ♦ ________________ |
| ♦ ప్రజ్ఞ అల్మారాను శుభ్రం చేసింది. | ♦ ________________ |
| ♦ చెత్తబుట్టలోని కాగితపు సంచులు ప్రజ్ఞ తీసింది. | ♦ ________________ |
| ♦ శీను వేపమొక్క నాటాడు. | ♦ ________________ |

(ఆ) కింది పేరాను చదువండి. దీని ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఈ మానవులకు ఎంతమాత్రం దయాదాక్షిణ్యాలు లేవు. మనం వీళ్ళకు నీడనిస్తున్నాం. పూలు ఇస్తున్నాం. పండ్లను ఇస్తున్నాం. ఆకులు ఇస్తున్నాం. ఆహారాన్ని ఇస్తున్నాం. ఐన ఇంతనన్న కనికరం లేదు. మనం చిన్నగున్నప్పుడు చూడకుండ తొక్కుకుంట నడుస్తారు. ఎప్పుడైన బుద్ధిపుడితే నాటుతారు. రోజు ఇన్ని నీళ్ళైనా పోయరు. మనను కాపాడుకుందామని ఇంత ప్రయత్నమన్నా చెయ్యరు. మనతోనే గదా! ఈ భూమి పచ్చగ, అందంగ కళకళలాడుకుంట, చూడసక్కంగ ఉంటున్నది. అవసరాలకోసమైతే విచక్షణారహితంగా మనని నరికేస్తారు గాని మళ్ళీ మనని నాటాలని గాని, పెంచాలని గాని ఇంతనన్న ఆలోచించరు. మనం లేకుంటే వాళ్ళు భవిష్యత్తులో ఎన్ని కష్టాలు పడుతారో! వీళ్ళను చూస్తే జాలేస్తున్నది. వీళ్ళు మనలను నాటకున్నా, పెంచకున్నా, అడవులల్ల పెరుగుతున్న మనని రోజురోజుకు నరికివేస్తున్నారు. తమ ముప్పును తామే కొనితెచ్చుకుంటున్నారు. కనీసం ఈ బడిపిల్లలైనా మనగోడు వింటారేమో చూద్దాం. పిల్లలూ! మీరైనా ఏడాదికో మొక్క నాటండి. నీళ్ళుపోసి జాగ్రత్తగ పెంచండి. మేము పెద్దగై మీకు మేలు చేస్తాం.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(1) పేరాలోని మాటలు ఎవరు చెబుతున్నారు? ఎవరిని ఉద్దేశించి చెబుతున్నారు?

(2) ఈ పేరాకు ఒక పేరు పెట్టండి.

(3) చెట్లు ఎవరితో మొరపెట్టుకుంటున్నాయి? ఏమని మొరపెట్టుకుంటున్నాయి?

(4) చెట్లు మనకు ఏ విధంగా ఉపయోగపడుతాయి?

## III. ఆలోచించి సొంతంగా రాయడం (స్వీయరచన)



(అ) ప్రజ్ఞ కలలో కాగితపు సంచులు మాట్లాడుకుంటున్నట్లు చూసింది కదా! ప్లాస్టిక్ సంచులు కూడ ఉండి ఉంటే అవి ఏమి మాట్లాడేవో ఊహించి రాయండి.

(ఆ) "ఇప్పుడంతా ప్లాస్టిక్ యుగమే అయింది" అని కాగితపు సంచి అన్నది కదా! ఈ పరిస్థితి మారాలంటే మనం ఏం చెయ్యాలి?

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఇ) ప్లాస్టిక్‌ను వాడాలా? వద్దా? ఎందుకు?

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## IV. పదజాలం



(అ) ముందు పాఠాలలోని కింది ఒత్తులు ఉన్న పదాలు రాయండి.

| ్త | ్డ | ్ప | ్ట | ్వ | ్ర | ్శ | ్ద | ్చ | ్న | ్గ | ్య |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |

(ఆ) కింది పట్టిక పూరించండి.

| మీ ఇంట్లో / మీ పక్కింట్లో వాడుతున్న ప్లాస్టిక్ వస్తువులు | వాటిని ప్లాస్టిక్‌తో కాకుండా ఏయే ఇతర పదార్థాలతో చేసి వాడుకోవచ్చు |
|---|---|
| ఉదా: చెంచా | కట్టె, ఇనుము, స్టీలు, రాగి, వెండి, సత్తు మొదలగువాటితో |
| | |
| | |
| | |
| | |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఇ) పాఠంలోని పాప పేరు ప్రజ్ఞ కదా!

"ప్రజ్ఞ" పేరులో "జ్ఞ" అనే అక్షరం ఉన్నది కదా! ఇట్లా "జ్ఞ" ఉన్న పదాలు మరికొన్ని రాయండి.

**ఉదా:** ఆజ్ఞ, మనోజ్ఞ, ____________ ____________ ____________

____________ ____________ ____________

## V. సృజనాత్మకత / ప్రశంస



(అ) కాగితపు సంచుల్లాగానే పక్షులు కలలో కనిపించి రవితో మాట్లాడాయి. గతంలో ఐతే వాటితోటి అందరు ప్రేమగా ఉండేవాళ్ళు, ఇప్పుడెవ్వరు పట్టించుకుంటలేరని తమ గోడు చెప్పుకున్నాయి. ఆ పక్షులు రవితో ఏం మాట్లాడి ఉంటాయో రవికి, పక్షులకు మధ్య జరిగిన సంభాషణను ఊహించి రాయండి. (జట్టుపని)

పక్షులు : ________________________________

రవి : ________________________________

పక్షులు : ________________________________

రవి : ________________________________

పక్షులు : ________________________________

రవి : ________________________________

పక్షులు : ________________________________

రవి : ________________________________

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది వాక్యాలు గమనించండి.

(1) తాత గుడికి వెళ్ళాడు.

(2) నాన్న పొలం నుంచి వచ్చాడు.

(3) రాధ పుస్తకం చదువుతున్నది.

(4) పిల్లలు ఆటలు ఆడుతున్నారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

గీత గీసిన పదాలు తాత, నాన్న, రాధ, పిల్లలు చేసిన పనిని తెలియజేస్తున్నాయి కదా! ఇట్లా పనిని తెలియజేసే పదాలను **"క్రియాపదాలు"** అంటారు. ఇట్లాంటి **"క్రియా పదాలు"** పాఠంలో గుర్తించి రాయండి.

________ ________ ________ ________

________ ________ ________ ________

________ ________ ________ ________

## (ఆ) కింది వాక్యాలు చదువండి.

- పాలపిట్ట అందంగా ఉన్నది.
- నేను జాతరలో ఎర్రని గాజులు కొన్న.
- వేపకాయ చేదుగా ఉంటుంది.
- మల్లెపూలు మంచి వాసన ఇస్తాయి.
- రేష్మ చక్కగా పాడుతున్నది.
- రహీం, యూసుఫ్‌లు ఇష్టంగా బడికి పోతారు.

పై వాక్యాలలోని గీత గీసిన పదాలు గమనించండి.

'అందంగా, ఎర్రని, చేదుగా, మంచి' అనేవి గుణాన్ని తెలిపే పదాలు. ఇట్లా **గుణాలను తెలిపే పదాలను 'విశేషణాలు' అంటారు.**

## (ఇ) కింది వాక్యాలు చదువండి. విశేషణ పదాల కింద గీత గీయండి.

(1) ఏనుగు పెద్ద జంతువు.

(2) నిఖిల్ పొడవుగా ఉన్నాడు.

(3) చిలుక అందమైన పక్షి.

(4) కాటుక నల్లగా ఉంటుంది.

(5) అత్తరు వాసన మంచిగా ఉంటుంది.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఈ) కింది విశేషణ పదాలు ఉపయోగించి వాక్యాలు రాయండి.

తెలివైన, వేగంగా, చిక్కని, చక్కని, పొడవైన

1. ______________________
2. ______________________
3. ______________________
4. ______________________
5. ______________________

**ప్రాజెక్టు పని**



వార్తా పత్రికలు, వాడేసిన చార్టులను ఉపయోగించి రకరకాల కాగితపు సంచులు, కవర్లు తయారుచేసి ప్రదర్శించండి.


## నేనివి చేయగలనా?

1. పాఠంలోని విషయం గురించి మాట్లాడగలను. అవును / కాదు
2. పాఠం ఆధారంగా పట్టిక నింపగలను. పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. అవును / కాదు
3. ప్లాస్టిక్‌ను ఎందుకు వాడకూడదో సొంతమాటల్లో రాయగలను. అవును / కాదు
4. పక్షులకు, రవికి మధ్య జరిగిన సంభాషణ ఊహించి రాయగలను. అవును / కాదు

**సూక్తి**

కలలు కనడం సహజం.

ఆ కలలను సాకారం చేసుకోవడం ముఖ్యం.





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 6. సుమతీ శతకం

బొమ్మను చూడండి. ఆలోచించి మాట్లాడండి.




**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- బొమ్మలో ఏం జరుగుతున్నది? ఎవరెవరు ఉన్నారు?
- బొమ్మలో అమ్మాయి ఏం చేస్తున్నది?
- మీలో ఎవరెవరు ఇట్లా మైకు పట్టుకొని మాట్లాడారు? ఏం మాట్లాడారో చెప్పండి.

**ఉద్దేశం**

విద్యార్థులలో నైతిక విలువలు పెరుగాలి. ఆ నైతిక విలువలను పెంచటానికి శతక పద్యాలు చాలా ఉపయోగపడుతాయి. చాలా ప్రసిద్ధమైన శతకాలలో 'సుమతి' శతకం ఒకటి. దీనిని రాసింది బద్దెన. సుమతీ శతకంలోని పద్యాలను పరిచయం చేస్తూ, నైతిక విలువలను పెంచడమే ఈ పాఠం ఉద్దేశం.



**పిల్లలూ! ఇట్లా చేయండి.**

- పాఠంలోని బొమ్మలు చూడండి. బొమ్మల గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలు మీ మిత్రులను లేదా ఉపాధ్యాయులను అడిగి లేదా "పదాలు - అర్థాలు" అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

1. ఉపకారికి నుపకారము
విపరీతము కాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాఁడు నేర్పరి సుమతీ.



**తాత్పర్యం :** సుమతీ! మనకు మేలు చేసిన వానికి మేలుచేయడం గొప్పేంకాదు. మనకు కీడు చేసినవానికి కూడా మేలు చేయడమే గొప్పదనం.



2. చీమలు పెట్టిన పుట్టలు
పాములకిరవైనయట్లు పామరుఁడు తగన్
హేమంబు కూడఁ బెట్టిన
భూమీశులపాలఁ జేరు భువిలో సుమతీ.

**తాత్పర్యం :** సుమతీ! చిన్నవైన చీమలు ఎంతో కష్టపడి గొప్పగా పుట్టలు కట్టుకుంటాయి. కాని వాటిలో పాములు వచ్చి నివసిస్తాయి. అట్లాగే అమాయకుడు అత్యాశతో ధనాన్ని కూడబెడితే అది రాజుల పాలవుతుంది.

3. తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
దన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ.



**తాత్పర్యం :** సుమతీ! తనలో ఉండే కోపమే తనకు శత్రువు. తనలోని శాంతమే తనకు రక్ష. దయనే చుట్టము. సంతోషంగా ఉంటే అదే స్వర్గము. దుఃఖిస్తే అదే తనకు నరకము.



4. ఎప్పుడు సంపద గలిగిన
నప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్
దెప్పలుగఁ జెఱువు నిండినఁ
గప్పలు పదివేలు చేరుఁ గదరా సుమతీ.

**తాత్పర్యం :** సుమతీ! సంపద కలిగిన వెంటనే చుట్టాలందరూ వచ్చి చుట్టూ చేరుతారు. చెఱువు నీటితో నిండగానే కప్పలు వచ్చి చేరుతాయి కదా!



SCERT TELANGANA
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



5. వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింపఁదగున్
కని కల్ల నిజము తెలిసిన
మనుజుఁడె పో నీతిపరుఁడు మహిలో సుమతీ.

**తాత్పర్యం :** సుమతీ! ఎవరు ఏమి చెప్పినా వినాలి. కాని విన్నవెంటనే తొందరపడి ఒక నిర్ధారణకు రాకూడదు. బాగా ఆలోచించి, ఆ చెప్పినది సత్యమో, అసత్యమో నిర్ధారించుకోవాలి. అటువంటి వాడే నీతిపరుడు.

6. బలవంతుఁడ నాకేమని
పలువురతో నిగ్రహించి పలుకుట మేలా
బలవంతమైన సర్పము
చలిచీమలచేతఁ జిక్కి చావదె సుమతీ.



**తాత్పర్యం :** సుమతీ! ‘నేను బలవంతుడిని. నన్ను ఎవ్వరూ ఏమీ చేయలేరు’ అని ఎక్కువ మందిని తీసిపారవేసి మాట్లాడటం మంచిది కాదు. ఎంతో బలం కల పాము కూడా చిన్నవైన చీమల చేతిలో ప్రాణాలు కోల్పోతున్నది కదా!



7. కూరిమిగల దినములలో
నేరము లెన్నఁడును గలుగనేరవు మఱియా
కూరిమి విరసంబైనను
నేరములే తోఁచుచుండు నిక్కము సుమతీ.

**తాత్పర్యం :** సుమతీ! స్నేహము, ప్రేమ బాగుగా ఉన్న కాలంలో ఒకరికి మరొకరిలో తప్పులేమీ కనిపించవు. కాని ఏ కారణం చేతనైనా ఆ ప్రేమ లేదా స్నేహం ద్వేషంగా మారితే ఎదుటివారిలో తప్పులు మాత్రమే కనిపిస్తాయి.

8. లావు గలవాని కంటెను
భావింపఁగ నీతిపరుఁడు బలవంతుండౌ
గ్రావంబంత గజంబును
మావటివాఁడెక్కినట్లు మహిలో సుమతీ.



**తాత్పర్యం :** సుమతీ! శారీరకబలం కలవాని కంటే నీతి తెలిసినవాడు చాలా బలవంతుడు. పర్వతమంత శారీరక బలం గల ఏనుగును తెలివైన మావటివాడు ఎక్కుతున్నాడు కదా!

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి

### I. వినడం, ఆలోచించి మాట్లాడడం



(అ) పాఠంలోని పద్యాలను రాగయుక్తంగా పాడి, వాటి తాత్పర్యం చెప్పండి.

(ఆ) ఇంతకు పూర్వం మీకు తెలిసిన పద్యాలను చదువండి. భావాలను చెప్పండి.

(ఇ) పాఠంలోని పద్యాలలో మీకు ఏ పద్యం నచ్చింది? ఎందుకు?

### II. ధారాళంగా చదువడం, అర్థంచేసుకొని చెప్పడం, రాయడం



(అ) పద్యాలు చదువండి. కింది అర్థాలు వచ్చే పదాలు ఏ పద్యాలలో ఉన్నవో గుర్తించండి. ఆ పదాలు రాయండి.

(1) కారణం ______ (2) బంగారం ______ (3) అబద్ధం ______ (4) స్నేహం ______

(ఆ) కింది పద్యాన్ని పూరించండి.

తన కోపమె ______________________

______________________

______________________

______________________ తథ్యము సుమతీ!

### III. ఆలోచించి సొంతంగా రాయడం (స్వీయరచన)



(అ) "అపకారికి ఉపకారం చేయడం గొప్ప" దీనిని సమర్థిస్తూ రాయండి.

______________________

______________________

______________________

______________________

______________________



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఆ) "తన కోపమె తన శత్రువు" అని ఎందుకంటారు?

(ఇ) 'నీతిపరుడు' అని ఎవరిని అంటారు?

## IV. పదజాలం



(అ) గీత గీసిన పదాలకు అవే అర్థం వచ్చే పదాలు రాసి ఆ వాక్యాలు తిరిగి రాయండి.

(1) భూమీశులు చక్కగా పరిపాలించాలి.

(2) మనం కల్లలు మాట్లాడరాదు.

(3) శతక పద్యాలు మనలో విలువలను నిక్కముగా పెంచుతాయి.

(4) మంచి స్నేహితుల వల్ల మంచి జరుగుట తథ్యము.

(5) హేమంతో చేసిన నగలు అందరూ ఇష్టపడతారు.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(అ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

(1) కూరిమి : ______

(2) కోపము : ______

(3) శాంతము : ______

(4) ఉపకారము : ______

(5) నిజము : ______

## V. సృజనాత్మకత / ప్రశంస



(అ) పాఠంలోని పద్యాల ఆధారంగా మీరు చేయాల్సిన పనులు, చేయకూడని పనులు పట్టిక తయారు చేయండి.

| చేయాల్సిన పనులు | చేయకూడని పనులు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) పిల్లలూ! గుణాన్ని తెలిపే పదాలను 'విశేషణం' అంటారని తెలుసుకున్నారు కదా!

ఇంతవరకు మీరు నేర్చుకున్న 2, 3, 5 పాఠాలలోని విశేషణ పదాలను గుర్తించి గీత గీయండి.

(ఆ) కింది వాక్యాలు చదువండి. విశేషణ పదాలు గుర్తించి రాయండి.

(1) కపిల్‌దేవ్ వేగంగా బౌలింగ్ చేసేవాడు. ______

(2) రామప్ప చెరువు చాలా పెద్దగా ఉన్నది. ______

(3) మంజీరా నదిలోని నీళ్ళు తియ్యగా ఉంటవి. ______

(4) భువనగిరి కోట విశాలంగా ఉన్నది. ______

(5) రామాపురం బడిలో అందమైన తోట ఉన్నది. ______



Downloaded from https:// www.studiestoday.com

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

(ఇ) కింది వాక్యాలలోని ఖాళీలలో సరైన విశేషణ పదాలను రాయండి.

( సంతోషంగా, ఘనంగా, పెద్ద, ఎర్రని, పొడవైన )

1) రామయ్యకు ______________ పూలతోట ఉన్నది.

2) పిల్లలు ఆ తోటకు వెళ్ళి ______________ గులాబి పూలు కోశారు.

3) సూది దారం తెచ్చి ______________ మాలలు కట్టారు.

4) బొమ్మల పెళ్ళిని ______________ చేశారు.

5) ______________ పిల్లలందరూ ఇళ్ళకు వెళ్ళారు.

## ప్రాజెక్టు పని



నీతిని బోధించే పద్యాలు సేకరించండి. రాయండి. తరగతి గదిలో పాడండి.

## నేనివి చేయగలనా?

1. పద్యాలను రాగయుక్తంగా, భావయుక్తంగా పాడగలను. అవును / కాదు
2. భావానికి తగ్గ పద్యపాదాలను రాయగలను. పద్యాన్ని పూరించగలను. అవును / కాదు
3. నీతిని బోధించే పద్య భావాలను సొంతమాటల్లో రాయగలను. అవును / కాదు
4. పద్యాల ఆధారంగా చేయాల్సిన, చేయకూడని పనులను పట్టిక రూపంలో తయారుచేయగలను. అవును / కాదు

**సూక్తి**

నీతి మాటలు వినడం ఎంతో ముఖ్యం.
వాటి ఆచరణ అంతకంటె ముఖ్యం.





Downloaded from https:// www.studiestoday.com

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

# 7. నేను... గోదావరిని

బొమ్మను చూడండి. ఆలోచించి మాట్లాడండి.



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- బొమ్మ చూడండి. బొమ్మలో ఏం కనిపిస్తున్నది?
- ఇట్లాంటిది మీరు ఎక్కడ చూశారు?
- దీనివల్ల మనకు ఏం లాభం?

**ఉద్దేశం**

గోదావరి నది మహారాష్ట్రలో నాసిక్ దగ్గర పుట్టింది. అది మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా ప్రవహిస్తున్నది. నదీ తీర ప్రాంతాల్లో అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. మన తెలంగాణ రాష్ట్రంలోని దర్శనీయ స్థలాల గురించి తెలుపడం ఈ పాఠం ఉద్దేశం.



**పిల్లలూ! ఇట్లాచేయండి.**


- పాఠంలోని బొమ్మలు చూడండి. బొమ్మల గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలు మీ మిత్రులను లేదా ఉపాధ్యాయులను అడిగి లేదా "పదాలు - అర్థాలు" అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సమస్త జీవకోటికి మూలాధారం నీరు. ప్రపంచ నాగరికతలకు మూలం నీరు. నీటికి ఆధారమైన నదిని నేను. నా పేరు గోదావరి. మహారాష్ట్రలోని త్ర్యయంబకం దగ్గర నా జన్మస్థానం. హిమాలయాల్లో పుట్టిన గంగానది వలెనే ఎక్కువ దూరం ప్రయాణం చేసే దక్షిణ భారతదేశ నదిని.



నన్ను అందరు "దక్షిణ గంగ" అని పిలుస్తారు. నన్ను 'తెలివాహ' నది అని కూడా అంటారు. ఎందుకంటే నేను తెల్లగా ఉంటాను కాబట్టి. నేను నిజామాబాద్ జిల్లాలోని కందకుర్తి దగ్గర తెలంగాణలో ప్రవేశిస్తాను. ఇక్కడ మంజీరా, హరిదా నదులతో కలిసి విశాలమైనాను. ఇక్కడనే ప్రాచీన సంగమేశ్వర ఆలయం కూడా ఉన్నది.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



సరస్వతీ దేవాలయం - బాసర

అక్కడి నుంచి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తాను. భారతదేశంలో రెండవ అతి ప్రాచీనమైన సరస్వతీ దేవాలయం నా ఒడ్డున ఉన్నది. ఈ ఊరునే ఇప్పుడు 'బాసర' అని పిలుస్తున్నారు. ఇక్కడి సరస్వతీ మూర్తిని వేదవ్యాసుడు ఇసుకతో ప్రతిష్ఠ చేశాడని పురాణాలు చెపుతున్నవి. చాలామంది తమ పిల్లల్ని బళ్ళో చేర్చే ముందు ఇక్కడనే ఓనమాలు దిదిస్తారు. దీనినే 'అక్షరాభ్యాసం' అంటారు. మంచిగా చదువు రావలెనని బాసర ఊర్లో భిక్షాటన చేసి, నిద్రిస్తారు.

ఇక్కడి నుంచి పారుకుంటూ పోతుంటే పోచంపాడు దగ్గర ఒక పెద్ద ఆనకట్ట కట్టారు. దీనిని 'శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్' అని కూడా పిలుస్తున్నారు. నాకు జాలి, దయ ఎక్కువగదా! అందుకే రైతుల కష్టాలు తీర్చడానికి సిద్ధపడి, పంటపొలాలకు సాగునీరైన. ఊళ్ళో వాళ్ళకు తాగునీరైన.

అక్కడి నుంచి మెల్లెగ నిర్మల్ జిల్లా సరిహద్దులో గల బాదనకుర్తి వద్ద ఏడుగ చీలి సప్తగోదావరిగ జగిత్యాల జిల్లాలోని ధర్మపురి దిక్కుగా ప్రవహిస్తున్నాను. ధర్మానికి ప్రసిద్ధమైన ధర్మపురి అతిపురాతనమైన ఊరు. రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఊరు. ధర్మపురి మహిమగలిగిన నారసింహక్షేత్రం.




ఇది వేదపండితులకు, కవులకు, కళాకారులకు నిలయం. "భూషణవికాస శ్రీధర్మపుర నివాస! దుష్టసంహార నరసింహదురితదూర!" అని నరసింహున్ని కీర్తిస్తూ శేషప్ప అనే కవి నరసింహ శతకం రాసింది ఇక్కడనే. ఇక్కడ రెండు ఆలయాలు ఉన్నవి. మొదటిది యోగ నరసింహస్వామి (పాతది), రెండవది ఉగ్రనరసింహ స్వామి (కొత్తది). ఇక్కడ నేను రకరకాల

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


గూడెం - సత్యనారాయణ స్వామి గుడి

గుండాల రూపంలో కనబడుతాను. యమగుండమని, బ్రహ్మగుండమని, సత్యవతి గుండమని, చక్రగుండమని, మొదలగు పేర్లతో ఇక్కడికి వచ్చే భక్తులు భక్తితో పిలుచుకుంటారు. ఇక్కడ ఇసుకతో చేసిన ఇసుక స్తంభం ఉన్నది. నా ఒడ్డున హన్మంతునిగుడి, సంతోషీమాత, దత్తాత్రేయుడు, శ్రీరాముని గుళ్ళు కూడా ఉన్నవి. సోమ, బుధవారాల్లో ప్రత్యేకించి నన్ను పూజించి మొక్కులు తీర్చుకుంటారు. "గంగాస్నానం - నర్సయ్య దర్శనం", "ధర్మపురి చూస్తే యమపురి ఉండదు" అనే మాటలు గ్రామ ప్రసిద్ధిని తెలియపరుస్తున్నవి.

అక్కడి నుండి మెల్లగ నేను రాయపట్నం చేరుతాను. ఇక్కడ నా మీద ఒక వంతెన కట్టారు. అది కరీంనగరు, ఆదిలాబాద్ జిల్లాలను కలుపుతుంది. ఈ వంతెన దాటి ఆదిలాబాద్ జిల్లాలో ఒక కిలోమీటర్ నడిస్తే గూడెంగుట్ట కనపడుతుంది. దానిమీద సత్యనారాయణస్వామి వెలిశాడు. తెలంగాణలో ఉన్న అతిప్రాచీనమైన సత్యనారాయణ స్వామి గుడి ఇదే. ఇక్కడ ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుగుతవి. ఇక్కడే నాకు దక్షిణంవైపు ఒడ్డున 'కోటి లింగాలు' ఉన్నది.

ఈ కోటిలింగాల గుడి ఎంత గొప్పదో మీకు ఎరుకేనా?! చెపుతా వినండి!

కోటిలింగాలు భారతదేశాన్ని సగభాగం దాక పరిపాలించిన శాతవాహనుల తొలి రాజధాని. ఇక్కడికి ఎంతోమంది బౌద్ధభిక్షులు వచ్చేవాళ్ళు. ఇక్కడ క్రీ.శ. 1వ శతాబ్దంలో హాలుడనే రాజు 700 కథలతో "గాథాసప్తశతి" పేరుమీద ప్రాకృత భాషలో సంకలనం చేశాడు. పాత చరిత్రకారుడు మెగస్తనీసు 'ఇండికా' అనే గ్రంథంలో భారతదేశంలో తను చూసిన గొప్ప కోటగోడల నగరంలో కోటిలింగాలు ఒకటని రాశాడు.


కోటిలింగాల గుడి

నేను అందరికీ వెలుతురును గూడా ఇస్తాను. ఇదేమిటి? నీళ్ళు వెలుతురు-ఇచ్చుడేమిటి? అనుకుంటున్నారా! అవును! అచ్చంగ నిజం. నా ఒడ్డున ఎంత బొగ్గున్నదో తెలుసా? పట్టేంత బొగ్గు ఈ మట్టి పొరల్లో ఉన్నది. ఈ బొగ్గుతోనే విద్యుత్ తయారుచేస్తారు. ఇక్కడ నా పేరుమీద ఒక ఊరు గూడా వెలిసింది. దానిపేరు గోదావరిఖని. ఇక్కడ తీసిన బొగ్గును పక్కనే



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


సింగరేణి – బొగ్గుగనులు


రామగుండం – విద్యుత్ కేంద్రం

ఉన్న రామగుండం NTPC లోనే కాకుండా ఇంకా చాలా ప్రదేశాలకు తీసుకుపోయి విద్యుత్తు ఉత్పత్తి చేస్తారు. రామగుండంలో తయారయ్యే విద్యుత్తు దక్షిణ భారతదేశానికంతా వెలుగు పంచుతున్నది.

ఇక అక్కడి నుండి చక్కగ మంత్రకూటం చేరుతాను. దీనిని ఇప్పుడు మంథని అని పిలుస్తున్నారు. గతంలో దీనిని మంత్రపురి అనేవారు. ఇక్కడ నా ఒడ్డునే గౌతమేశ్వర ఆలయం ఉన్నది. అట్లనే మంథనిలో అతి ప్రాచీనమైన భిక్షేశ్వరుని గుడి, ఓంకారేశ్వరుని గుడి, శీలేశ్వర సిద్దేశ్వర ఆలయం, మహాలక్ష్మి గుడి ఉన్నవి. మంథని వేదపండితులకు నిలయం. ఇక్కడ ఎప్పుడూ అన్నదానం జరుగుతుంటుందని ప్రతీతి. అట్లాగే ఇక్కడ కరువుకాటకాలు రావని నమ్మకం. ఇంకో విషయమున్నది, మంథనికి కొద్ది దూరంలో మొసళ్ళను సంరక్షించే కేంద్రమున్నది.


అక్కడి నుంచి కొంచెం ముందరికిపోయి చెన్నూరులో ఉత్తరం దిక్కు ప్రవహిస్తాను. అందుకే నన్ను ఇక్కడ ఉత్తరవాహిని గోదావరి అని పిలుస్తారు. ఇక్కడ గొప్ప వేదపండితులు, కవులు, సంగీత కళాకారులు ఉన్నారు. ఇక్కడ అగస్త్య మహాముని స్థాపించిన అంబా అగస్త్యేశ్వరాలయం, జగన్నాథస్వామి ఆలయం ప్రసిద్ధమైనవి.






SCERT TELANGANA
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




చెన్నూరు నుంచి ముక్తిని ప్రసాదించే కాళేశ్వరం దిక్కు కదులుతాను. ఇది త్రివేణి సంగమం. అంటే నాలోపల ప్రాణహిత, సరస్వతీ నదులను కలుపుకుంటాను. కనుకనే త్రివేణి సంగమమంటారు. ఇక్కడ ఒకే పానవట్టంపై రెండు లింగాలుండడం ప్రత్యేకత. ఒక శివలింగం కాళేశ్వరుడు, ఇంకొకటి ముక్తేశ్వరుడు.

కాళేశ్వరస్వామి నుంచి సెలవు తీసుకున్న తర్వాత గిరిజన పోరాట వీరవనితలు సమ్మక్క సారలమ్మలు జన్మించిన వరంగల్లు జిల్లాలో ప్రవేశిస్తాను. ఇక్కడ సమ్మక్క సారలమ్మ పేరు మీద ఆసియాఖండంలోనే అతిపెద్ద గిరిజనుల జాతర జరుగుతుంది.

తర్వాత అడవుల జిల్లా ఖమ్మంలో ప్రవేశించగానే ఒళ్ళు పులకరిస్తుంది. ఎందుకనుకుంటున్నరా? సీతమ్మ, శబరినది, రాముడు గుర్తుకొస్తాడు. ఇక్కడే, ఎన్నో కష్టాలు పడి రామదాసు భద్రాచలంలో రాముని గుడి కట్టించాడు. శ్రీరామనవమి రోజున లక్షలమంది స్వామిని దర్శించుకుంటారు.

తర్వాత పాపికొండల అందాలను తిలకిస్తూ తెలంగాణ రాష్ట్రం దాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి ప్రవేశిస్తాను. ఆ రాష్ట్రంలోని అంతర్వేది దగ్గర బంగాళఖాతంలో కలుస్తాను.

ఇంకో విషయం చెప్పాలె. నాకు పన్నెండేళ్ళకొకసారి పుష్కరాలు కూడా జరుగుతవి తెలుసా? పుష్కరాల్లో నా నీళ్ళలో స్నానం చేస్తే మంచిదని నమ్ముతారు. మొత్తానికి నేను తెలంగాణలో ఎక్కువ కిలోమీటర్లు ప్రవహిస్తాను. మీరు నన్ను చూడటానికి ఒక్కసారైనా వస్తారు కదూ!

ఇగో! ఇంకో విషయం చెబుతున్నాను. వినండి! మీ వాళ్ళందరు నా నీళ్ళలో చెత్త చెదారం, కర్మాగారాల నుంచి వెలువడే రసాయనాలతో కలిసిన మురుగు నీటిని కలుపుతున్నారు. నా నీటిని పాడుజేయకుండ మీరు చూడాలె. సాగు, తాగునీటిని పాడుచేస్తే మీకు అనారోగ్యం తప్పదు సుమా! మీకే కాదు అన్ని జీవులకు ప్రమాదమే! ఉంటామరి!!





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ఇవి చేయండి

## I. వినడం, ఆలోచించి మాట్లాడడం



(అ) గోదావరి నది తన తీరంలో ఉన్న పుణ్యక్షేత్రాల గురించి చెప్పింది కదా! మీకు తెలిసిన ఏదైన నదీతీర పుణ్యక్షేత్రం గురించి చెప్పండి.

(ఆ) నదుల వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?

## II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం



(అ) పాఠం చదువండి. పాఠం ఆధారంగా కింది పట్టిక పూరించండి.

| పుణ్యక్షేత్రం | అది ఉన్న జిల్లా | దాని ప్రత్యేకతలు |
|---|---|---|
| ♦ బాసర | | |
| ♦ ధర్మపురి | | |
| ♦ కాళేశ్వరం | | |
| ♦ భద్రాచలం | | |

## III. ఆలోచించి సొంతంగా రాయడం (స్వీయరచన)



(అ) గోదావరి నది గురించి రాయండి.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## IV. పదజాలం



(అ) కింద ఇచ్చిన పదాల వరుసను చదువండి. ప్రతి వరుసలో వేరుగా ఉన్న పదాన్ని గుర్తించి దాని కింద గీత గీయండి.

(1) కాళేశ్వరం, మంథని, ధర్మపురి, హైదరాబాదు

(2) గోదావరి, కృష్ణ, కరీంనగర్, తుంగభద్ర

(3) శ్రీరాంసాగర్, భద్రాచలం, నాగార్జునసాగర్, ఎల్లంపల్లి

(4) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బాసర, మహారాష్ట్ర

(5) మొసళ్ళు, కోళ్ళు, చేపలు, రొయ్యలు

(ఆ) 'విద్యుత్తు' దీనికి సంబంధించిన పదాలు రాయండి.

## V. సృజనాత్మకత / ప్రశంస



(అ) గోదావరి తన గురించి తాను చెప్పుకున్నది కదా! దీనిని ఆత్మకథ అంటారు. అట్లాగే మీ ఊరులోని చెరువు లేదా బడి చెబుతున్నట్లుగా ఆత్మకథ రాయండి. దానిని చదివి వినిపించండి.

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది వాక్యాలను చదువండి. క్రియాపదాలకు ముందు విశేషణం చేర్చి రాయండి.

**ఉదా:** లత పాట పాడింది.

లత పాట చక్కగా పాడింది.

(1) రజని ఉరికింది.

_______________________________

(2) అభిజ్ఞ నాట్యం చేసింది.

_______________________________

(3) వహీదా బొమ్మలు గీసింది.

_______________________________

(4) సింహం గర్జించింది.

_______________________________

(5) ప్రసాదు మాట్లాడుతున్నాడు.

_______________________________

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**(ఆ) కింది వాక్యాలు చదువండి.**

(1) <u>ప్రతి</u> దినం నేను వ్యాయామం చేస్తాను.

(2) తల్లి తన పిల్లల్ని <u>అనుక్షణం</u> కంటికిరెప్పలా కాపాడుతుంది.

(3) <u>ఆహా!</u> ఈ భవనం ఎంత అందంగా ఉన్నది.

(4) <u>ఓహో!</u> ఈ తోట నందనవనంలా ఉన్నది.

ప్రతి, అను, ఆహా, ఓహో, మొదలైన పదాలు ఉన్నాయి. వీటిని **'అవ్యయాలు'** అంటారు.

**(ఇ) "పరమానందయ్య శిష్యులు" పాఠంలో ఉన్న అవ్యయాలను గుర్తించి రాయండి.**

__________, __________, __________, __________, __________

**ప్రాజెక్టు పని**



మీ ప్రాంతంలో ఉన్న పుణ్యక్షేత్రాల వివరాలను, చిత్రాలతో సహా సేకరించి ప్రదర్శించండి. వివరించండి.

**నేనివి చేయగలనా?**

| | | |
|---|---|---|
| 1. | నదుల వల్ల కలిగే ప్రయోజనాలు సొంతమాటల్లో చెప్పగలను. | అవును / కాదు |
| 2. | పాఠం చదివి పట్టిక పూరించగలను. వాక్యాలను సరిచేసి రాయగలను. | అవును / కాదు |
| 3. | గోదావరి నది గురించి సొంతమాటల్లో రాయగలను. | అవును / కాదు |
| 4. | చెరువు గురించి లేదా బడి గురించి ఆత్మకథను రాయగలను. | అవును / కాదు |

**సూక్తి**

**నదులు మనకు జీవనాధారం.**
**మనం వాటిని కాలుష్యం చేయకుండా కాపాడుకోవాలి.**



SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 8. ఎలుక విందు

బొమ్మను చూడండి. ఆలోచించి మాట్లాడండి.



## ప్రశ్నలకు జవాబులు చెప్పండి

- బొమ్మను చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.
- ఎలుక చేతిలో ఏమి ఉన్నది? అది ఎందుకు పట్టుకొచ్చింది?
- ఎలుకలు ఏం చేద్దామనుకుంటున్నాయో ఊహించి చెప్పండి.

## ఉద్దేశం

'పిల్లి - ఎలుకల' గేయకథను చెప్పడం ద్వారా భాషాభిరుచిని పెంపొందించడం.



## పిల్లలూ! ఇట్లా చేయండి.

- పాఠంలోని బొమ్మలు చూడండి. బొమ్మల గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలు మీ మిత్రులను లేదా ఉపాధ్యాయులను అడిగి లేదా "పదాలు - అర్థాలు" అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



Downloaded from https:// www.studiestoday.com

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

పిల్లి ఎప్పుడూ ఎలుకలను వేటాడి తింటుందని మనకు తెలుసు కదా! పిల్లితో స్నేహంగా ఉందామని ఒక ఎలుకపిల్ల పిల్లిని విందుకు పిలిచింది. విందుకు వచ్చిన పిల్లి ఏం చేసిందో చూడండి...





ఎలుక వచ్చి పిల్లిబావ నేమనన్నదీ?
అలుక వీడి తన యింటికి రమ్మనన్నదీ

అసలు పిల్లి అలిగి యేల కూరుచున్నదీ
ఎలుక పిల్ల ఎన్నడేమి పెట్టలేదనీ

విందుచేతు నేడు నీవు రమ్మనన్నదీ
ఎలుక మాటలాకు పిల్లి నవ్వుకొన్నదీ

భూమి అడుగులోన ఎలుకకిల్లు ఉన్నదీ
ఇంటిలోన దానికొక్క తల్లియున్నదీ

ఇల్లు జూచి పిల్లియెంతొ మెచ్చుకున్నదీ
భూమిలోన ఎలుకమేడ పెద్దగున్నదీ

గదులలోన ధాన్యాలు నిండియున్నవీ
గోధుమల బియ్యాల రాసులున్నవీ

కందిపప్పు పెసరపప్పు సారపప్పు జీడిపప్పు
కలకండ పంచదార బెల్లాలు కొల్లలు





మర్మరాలు చక్కిలాలు అటుకులున్నవీ
మణుగుబూరె పూర్ణాలు అరిసెలున్నవీ

వంట ఇంటి నుండి నేతి వాసనొచ్చెనూ
వాసనతో పిల్లినోట నీరు వచ్చెనూ



SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



కొత్త చుట్టమొచ్చెనని ఎలుక తల్లి మురిసింది
వెండిపూల పీటమీద పిల్లిని కూర్చోమన్నది

అరిటాకు విస్తరిలో అన్నం వడ్డించారు
కూరలన్ని చుట్టువేసి చారుగిన్నె పెట్టారు



పిల్లి అన్ని వంటకాలు చల్లగాను కలయజూచె
కొద్దికొద్దిగా నాలుక కద్దుకొని రుచిచూచె

అన్నిటికన్నా పిల్లికి ఎదుటనున్న ఎలుకపిల్ల
రుచిగా నున్నట్లుతోచె దానినె తినుటకు చూచె



నోటకరచుకొని ఎలుకను పిల్లి ఉరుక ప్రయత్నించెను
'తల్లి ఎలుక' రోకలితో తలమీదొక్కటి దంచెను

ఎలుకపిల్ల నోటి నుండి ఎగిరి కిందపడ్డది
పిల్లి పరుగుతీసి బయటి వసారాలో పడ్డది

ఈటెలతో బల్లేల్తో ఎలుకలన్ని వచ్చెను
పిల్లిపోయి ఒక తీగెల పొదలోపల చొచ్చెను



పిల్లిని బయటికి లాగగ ఎలుకలన్ని ప్రయత్నించె
తుదకు వీలుగాక పక్క త్రోవలందు పొంచె

ఎలుక లేగెనని పిల్లి ఇవతలికేతెంచె
ఇంతలోన ఎలుకలన్ని పిల్లిపైకి దూకె



(ఆ తరువాత ఏమైందో ఊహించి చెప్పండి.)

**– దాశరథి కృష్ణమాచార్య**

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి

### I. వినడం, ఆలోచించి మాట్లాడడం



(అ) గేయకథను లయబద్ధంగా రాగంతో పాడి, సొంతమాటల్లో చెప్పండి.

(ఆ) ఎలుకపిల్ల పిల్లిని పిలిచి వంటలు చేసింది కదా! ఇట్లా రకరకాల పిండివంటలు మీ ఇంట్లో ఎప్పుడెప్పుడు చేస్తారు? ఏమేం చేస్తారు?

### II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం



(అ) కింది భావాలను చదువండి. గేయంలో వీటికి సంబంధించిన వాక్యాల కింద గీత గీయండి.

(1) ఎలుకల ఇల్లు చాలా పెద్దగా ఉన్నది.


(2) అన్నీ ఉన్నా పిల్లికి ఎలుకను తినాలనిపించింది.

(3) ఎలుక పిల్లిని విందుకు రమ్మన్నది.

(4) అరిటాకులో అన్నం, కూరలు వడ్డించింది.

(5) పిల్లి ఒక పొదలో దాక్కున్నది.

### III. ఆలోచించి సొంతంగా రాయడం (స్వీయరచన)



(అ) కథలో తరువాత ఏం జరిగిందో ఊహించి రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఆ) గేయ కథను మీ సొంతమాటల్లో రాయండి.

________________________________________

________________________________________

________________________________________


________________________________________

________________________________________

________________________________________

________________________________________

## IV. పదజాలం



(అ) ఎలుక ఇంట్లో ఏమేం ఉన్నాయో తెలుసుకున్నారు కదా! మరి మీ ఇంట్లో ఏమేం ఉన్నాయో కింది పట్టికలో రాయండి.

| వస్తువులు | సరుకులు | పిండివంటలు | జంతువులు – వాటి అరుపులు |
|---|---|---|---|
| రోకలి | బియ్యం | చక్కిలాలు | ఎలుకలు – కీచుకీచు |
| | | | |
| | | | |
| | | | |

(ఆ) కింది పదాల వరుసను చదువండి. తరువాత వచ్చే పదాన్ని ఊహించి రాయండి.

(1) విస్తరు, వంటకాలు, వడ్డన, ____________.

(2) పాలు, పెరుగు, వెన్న, ____________.

(3) వ్యవసాయం, ధాన్యం, సంత, ____________.

(4) వడ్లు, బియ్యం, పిండి, ____________.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఇ) కింది వాక్యాలు చదువండి.

**ఉదా:** రామును పెన్ను ఇవ్వమని అడుగు.

మహాత్ముల అడుగుజాడల్లో నడవాలి. వీటిలో గీతగీసిన పదం ఒక్కో వాక్యంలో ఒక్కో అర్థాన్ని ఇచ్చింది కదూ!

కింద ఇచ్చిన పదాలతో వేరు వేరు అర్థాలు వచ్చేలా వాక్యాలు రాయండి.

(1) తేలు : ______________, ______________

(2) పెరుగు : ______________, ______________

(3) కలుగు : ______________, ______________

(4) తెలుపు : ______________, ______________

(5) చెప్పు : ______________, ______________

## V. సృజనాత్మకత / ప్రశంస



(అ) ఎలుక, పిల్లి ముఖాల తొడుగులను (మాస్కులను) అట్టలు, రంగు కాగితాలతో తయారు చేయండి. వాటికి రంగులు వేయండి. ప్రదర్శించండి.

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది వాక్యాలు చదువండి.

మా ఊరు రామాపురం.

నేను రేపు ఊరికి వెళతాను.

పై వాక్యాల చివర చుక్క ( . ) ఉన్నది.

ఇలాంటి చుక్కను వాక్యాంతబిందువు అంటారు. ఈ వాక్యాంత బిందువునే 'ఫుల్‌స్టాప్' అంటారు.

(ఆ) కింది వాక్యం చదువండి. పేర్ల మధ్య ఉన్న గుర్తును పరిశీలించండి.

పూజిత, రోజీ, ఇక్బాల్ పరుగుపరుగున బస్సు దగ్గరకు వచ్చారు.

పై వాక్యంలో ( , ) గుర్తు పేర్ల మధ్య ఉన్నది. వాక్యంలో స్వల్పంగా విరామం ఇచ్చేచోట ( , ) స్వల్ప విరామ చిహ్నం [ కామా ( , ) ] ఉంచుతాం.



Downloaded from https:// www.studiestoday.com

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

(ఇ) కింది వాక్యాలలో . , లను సరియైన చోట ఉంచి రాయండి.

1. తోటలో పూలమొక్కలు సీతాకోకచిలుకలు పక్షులు ఉన్నాయి

______________________________

2. అంతలోనే గాలి వీచింది మంచు బిందువులు పువ్వుల ఆకులపై నుండి కిందికి జారాయి

______________________________

3. ఆకాశంలో సూర్యుడు చంద్రుడు నక్షత్రాలు మేఘాలు ఉంటాయి

______________________________

4. సంచిలో పుస్తకాలు ఉన్నాయి పెన్నులు జామకాయలు చాక్లెట్లు కూడా ఉన్నాయి

______________________________

**ప్రాజెక్టు పని**



మీ పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలు చదవండి. వాటిలో "ఎలుక-పిల్లి" వీటికి చెందిన కథలు చదవండి. వాటిని గురించి డైరీలో రాయండి. చదివి వినిపించండి.


**నేనివి చేయగలనా?**

1. గేయాన్ని లయబద్ధంగా, రాగంతో పాడగలను.
   కథను సొంతమాటల్లో చెప్పగలను. అవును / కాదు
2. పేరా చదివి, అర్థం చేసుకొని ప్రశ్నలు తయారు చేయగలను. అవును / కాదు
3. గేయకథను సొంతమాటల్లో రాయగలను. అవును / కాదు
4. జంతువుల తొడుగులను (మాస్కులను) తయారుచేసి, రంగులు వేయగలను. అవును / కాదు

**సూక్తి**

నిన్ను నువ్వు ఎట్లా ప్రేమిస్తావో నీ పొరుగువారిని కూడ అట్లాగే ప్రేమించు.

– జీసెస్







SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చదువు
ఆనందించు

# పంటసిరి



తొలిజల్లు వచ్చింది
తొలకరించింది
పదవోయి రైతన్న
పాటు చేయంగ

హలమె మన సౌభాగ్య
బలమనుచు చాటి
పొలము దున్నాలోయి
పొలికేక బెట్టి

కదలరా! వడివడిగ
పదను చెడకుండ
అదనులో విత్తనము
వెదజల్ల వలెను

తరుణమందున పనులు
తెరువెరిగి చేయ
ఏపుగా పైరెదిగి
కాపుబడునన్న

తొలికారు మలికారు
పొలిగల్గిరాల
ఇనుపగజ్జెల తల్లి
వెనుదిరుగు నన్న

బలము నీవే జాతి
కలిమి నీవేరా!
పాతరల బంగారు
పంట నింపుమురా!

– రావెళ్ల వేంకట రామారావు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 9. బొమ్మ గుర్రం

బొమ్మను చూడండి. ఆలోచించి మాట్లాడండి.



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- బొమ్మ చూడండి. బొమ్మలో పిల్లలు ఏం చేస్తున్నారు?
- మీరు ఎప్పుడైనా బొమ్మలు చేశారా? ఎట్లా చేశారు?
- మీ దగ్గర ఏయే బొమ్మలు ఉన్నాయి? మీకు ఏ బొమ్మలంటే ఇష్టం. అవి ఎక్కడెక్కడ నుండి తెచ్చుకున్నారు?

**ఉద్దేశం**

పిల్లల మనసులోని భావాలను, ఇష్టాయిష్టాలను తోటి పిల్లలే అర్థం చేసుకోగలరు. కల్మషంలేని పిల్లల మనసులు ఎంత స్వచ్ఛంగా ఉంటాయో తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం.



**పిల్లలూ! ఇట్లా చేయండి.**

- పాఠంలోని బొమ్మలు చూడండి. బొమ్మల గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలు మీ మిత్రులను లేదా ఉపాధ్యాయులను అడిగి లేదా "పదాలు – అర్థాలు" అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


**మీరు రకరకాల బొమ్మలతో ఆడుకుంటారు కదా! కొన్ని బొమ్మలను కొంటారు. కొన్ని మీరే తయారు చేసుకుంటారు. అట్లాగే రాములమ్మకు కూడా బొమ్మలంటే చాలా ఇష్టం. తానే ఒక బొమ్మను తయారుచేసుకున్నది. రాములమ్మకు ఇష్టమైన ఆ బొమ్మనే కావాలని ఇంకొక పాప అడిగింది. తర్వాత ఏమైందో పాఠం చదువండి.**

అనగనగా రాములమ్మ అనే ఒక పాప ఉండేది. రాములమ్మ వాళ్ళ అమ్మా, నాన్న రోడ్డు పక్కనే జీవించేవాళ్ళు. వాళ్ళకు ఒక బండి ఉండేది. ఆ బండి మీద అందమైన బొమ్మలు పెట్టి అమ్ముకునేవాళ్ళు.

రాములమ్మ వాళ్ళ నాన్న పొడుగ్గా ఉండేవాడు. ఆయనకి పెద్ద పెద్ద మీసాలుండేవి. తలపాగ చుట్టుకొనేవాడు. రాములమ్మ వాళ్ళ అమ్మ ఎన్నో కుచ్చులున్న లెహంగా వేసుకునేది. గలగలలాడే ఎన్నో నగలు పెట్టుకునేది. ఆమె నడుస్తుంటే ఇవన్నీ సన్నగా శబ్దం చేసేవి. రాములమ్మ కూడా, అమ్మతీరుగ ఒక చిన్న గగ్గెర వేసుకునేది.

రాములమ్మ తండ్రి సుత్తెలు, పట్టుకార్ల వంటి సామాన్లు తయారుచేసి అమ్మేవాడు. రాములమ్మ తల్లి బొమ్మ గుర్రాలు తయారుచేసేది. ఆమె వాటిని రంగురంగుల బట్ట ముక్కలతో కుట్టేది. చిన్న చిన్న అద్దాలు, రిబ్బన్లతో వాటిని సింగారించేది. ఇట్లా తయారు చేసిన గుర్రాలను ఆమె రోడ్డు పక్కన వరుసగా ఉంచేది. రాములమ్మకు ఆ బొమ్మ గుర్రాలంటే ఎంతో ఇష్టం.

కాని వాళ్లమ్మ ఆ గుర్రాల్ని ముట్టుకోనిచ్చేది కాదు. "అవి నువ్వు ఆడుకొనేటందుకు కాదు" అనేది. "నువ్వు వాటితో ఆడితే అవి మాసిపోతవి.





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



అవి మాస్తే నేను వాటిని అమ్మలేను. అమ్మకపోతే మనకు పైసలు రావు. మరి మనం తినడానికి బియ్యం, పప్పు, కూరలు ఎట్లా కొనుక్కుంటాం చెప్పు". "కావాలంటే నువ్వే ఒక చిన్న బొమ్మ గుర్రం చేసుకో!" అన్నది. అమ్మ ఇట్లా అనగానే రాములమ్మ ఎగిరి గంతేసి పని మొదలుపెట్టింది. రాములమ్మ తయారుచేసిన గుర్రం కాళ్ళు వంకరగా, తల ఒక పక్కకు వంగిపోయి మొహం కూడా అదో రకంగా వచ్చాయి. అయితేనేం? రాములమ్మకు ఆ బొమ్మ గుర్రమంటే ప్రాణం.

వాళ్ళమ్మ చేసిన గుర్రాలను రోడ్డు పక్కన ఒక వరసలో పెట్టేది. రాములమ్మ కూడా తన చిట్టి గుర్రాన్ని వాటి పక్కన నిలుచోబెట్టేది.

ఒకరోజు ఎప్పటివలె రాములమ్మ బొమ్మగుర్రంతో ఆడుకొంటున్నది. ఇంతలో అటుగా ఒకామె వచ్చింది. ఆమెతో చిన్నపిల్ల కూడా ఉన్నది. రాములమ్మంత వయసు ఉన్న ఆ పాపచేతిలో ఒక బొమ్మ ఉన్నది. ఆ బొమ్మ తనవద్ద ఉంటే బాగుండుననుకుంది.

"అమ్మా! నాకు ఆ చిన్న గుర్రం బొమ్మ కావాలి." రాములమ్మకు ఆ పాప అనడం వినిపించింది.

"అట్లానే, కొందాం," అన్నది వాళ్ళమ్మ. "ఈ చిన్న గుర్రం బొమ్మ ధర ఎంత?" అని అడిగింది.

"అది అమ్మేటందుకు కాదమ్మా", రాములమ్మతల్లి చెప్పింది.

"అది సరిగ్గా రాలేదు. మిగిలిన వాటిలో నుండి నీకేది కావాలంటే అది తీసుకో. ఇది బాగుంది కదా!" అని ఒక దాన్ని చూపింది.

"ఊహు", పాప ఒప్పుకోలేదు.

"ఇదేం మంచిగలేదు. నాకదే కావాలి! నాకదే కావాలి. దాని మొహం ముద్దుగా ఉంది", పాప మంకు పట్టుపట్టింది.

"దాని తల వంకరగా ఉందమ్మా", రాములమ్మ తల్లి నచ్చజెప్పింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


"వీటిలో నుండి ఇంకేదన్నా తీసుకో" – రాములమ్మ తల్లి చెప్పింది.

"నాకదే కావాలి, ఇంకేదీ వద్దు!" పాప ఏడుపు మొదలుపెట్టింది.

"నీకు ఎక్కువ డబ్బు ఇస్తా. మా పాపకు ఆ చిన్నగుర్రాన్నే ఇవ్వు" అని పాప తల్లి అన్నది.

"సరే అయితే" రాములమ్మతల్లి ఒప్పుకున్నది.

"ఇగో! అంటూ, రాములమ్మ గుర్రాన్ని ఆ పాపకిచ్చింది. రాములమ్మ కండ్లలో నీళ్ళు తిరిగాయి. అమ్మ చేసిన పెద్ద గుర్రం తనకు అవసరం లేదు. తను చేసుకున్న చిన్న గుర్రమే తనకు కావాలి. "నీ దగ్గరంత మంచి బొమ్మ ఉండగా నా గుర్రమే నీకు కావల్సి వచ్చిందా!" అని ఆ పాపను అడగాలనుకున్నది. కానీ మీదికి ఏం అనలేదు. తల అటు తిప్పుకుని కండ్లు తుడుచుకున్నది.



ఇంతలో వెనకనించి తన చేతిలో ఏదో పెట్టినట్టు అన్పించి కిందికి చూసింది. అది బొమ్మ – అందమైన బొమ్మ! "ఏడవకు", అన్నదా పాప! "నువ్వు నా బొమ్మ తీసుకో", రాములమ్మ వైపు చిరునవ్వుతో చూస్తూ, మెల్లిగ చెప్పింది. "నిజంగా నీ గుర్రం చాలా బాగుంది." అని చెప్పింది.

రాములమ్మ తన చేతిలో ఉన్న బొమ్మదిక్కు చూసింది. బొమ్మ మంచిగున్నది. "గుర్రం బొమ్మ ఎప్పుడైనా చేసుకోవచ్చు". కన్నీళ్ళు శుభ్రంగా తుడుచుకుని పాపవైపు చూసి రాములమ్మ కూడా నవ్వింది. టాటా చెప్పింది.

మూలం– చిల్డ్రన్ బుక్ ట్రస్ట్
దీపా అగర్వాల్



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి

### I. వినడం, ఆలోచించి మాట్లాడడం



(అ) ఈ కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

(ఆ) ఈ కథలో మీకు ఎవరు నచ్చారు? ఎందుకు?

(ఇ) రాములమ్మ బొమ్మగుర్రాన్ని తయారుచేసింది కదా! మీరు ఏఏ బొమ్మలు తయారు చేయగలరో చెప్పండి. వాటితో ఏంచేస్తారు?

### II. ధారాళంగా చదువడం, అర్థంచేసుకొని చెప్పడం, రాయడం



(అ) పాఠం చదువండి, కింది వాక్యాలు ఎక్కడున్నాయో పాఠంలో గుర్తించండి. ఈ వాక్యాలు ఎవరు ఎవరితో అన్నారో చెప్పండి.

(1) అవి నువ్వు ఆడుకునేందుకు కాదు.

(2) అమ్మా! నాకు ఆ చిన్న గుర్రం బొమ్మ కావాలి.

(3) అది అమ్మేటందుకు కాదమ్మా!

(4) దాని తల వంకరగా ఉందమ్మా!

(ఆ) కింది పేరా చదువండి. ఐదు ప్రశ్నలు రాయండి.

రాజు చాలా తెలివైనవాడు. తన పనులను చక్కగా పద్ధతి ప్రకారం చేసుకొనేవాడు. తరగతిలో అందరితో కలిసిమెలిసి ఉండేవాడు. వాళ్ళ నాన్న ఇచ్చిన డబ్బులను అనవసరంగా ఖర్చుచేయక, వాటిని దాచిపెట్టుకొనేవాడు. ఒక రోజు రాజు బడికి పోతుంటే దారి పక్కన ఒక ముసలమ్మ కనిపించింది. తరువాత రెండు రోజులు కూడ దారిలో ఆ ముసలమ్మ అట్లానే ఉన్నది. ఆమెను అట్లా చూస్తే రాజుకు జాలి వేసి "అవ్వా! ఏమైన తిన్నవా" అని అడిగాడు. నీరసంగా ఉన్న అవ్వ "లేదు కొడుకా! అని అడ్డంగా తలూపింది. వెంటనే రాజు ఇంటికి ఉరికి, నాన్న ఇచ్చిన డబ్బులతో దుకాణంలో కారాబూంది కొనితెచ్చి, ఆ పొట్లాన్ని అవ్వ చేతికిచ్చాడు. అవ్వ దానిని ఎంతో ఆతృతగా తీసుకొని సంతోషంగా రాజు వంక చూసి "నీ కడుపు సల్లగుండ" అన్నది.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## III. ఆలోచించి సొంతంగా రాయడం (స్వీయరచన)



(అ) రాములమ్మ అమ్మా, నాన్న ఎట్లా ఉంటారో తెల్సుకున్నారు కదా! మీ అమ్మా, నాన్న ఎట్లా ఉంటారో వర్ణించి రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

(ఆ) రాములమ్మ గురించి సొంతమాటల్లో రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## IV. పదజాలం



(అ) కింది పదాలలో ముందు నుండి చదివితే ఒక అర్థం, వెనుక నుండి చదివితే మరొక అర్థం వచ్చే పదాలు దాగి ఉన్నాయి. వాటిని వెతికి రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| టపా | వనజ | మునగ | కరదు | కలప | దారం |
| మిరప | కరచు | రుచి | దినం | జింక | పిలక |
| కంకి | సైదం | పడగ | చిలిపి | కడప | తడుము |

(1) దినం – నంది (2) ______ ______ (3) ______ ______

(4) ______ ______ (5) ______ ______ (6) ______ ______

(7) ______ ______ (8) ______ ______ (9) ______ ______

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఆ) రాములమ్మ వాళ్ళ నాన్న సుత్తె, పట్టుకార్లను; వాళ్ళ అమ్మ బొమ్మలను తయారుచేసి అమ్మేవారు కదా! మీ మిత్రుల అమ్మానాన్నలు జీవనాధారం కోసం ఏం పనులు చేస్తారో రాయండి.

| మీ మిత్రుల తల్లిదండ్రుల పేర్లు | జీవనాధారం కోసం చేసే పనులు |
|---|---|
| | |

## V. సృజనాత్మకత / ప్రశంస



(అ) మీరు తయారుచేసిన బొమ్మ మీతో మాట్లాడితే మీరిద్దరూ ఏం ముచ్చట్లు చెప్పుకుంటారో ఊహించి రాయండి. (జట్టుపని)

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది పేరా చదువండి. ( . , ) గుర్తులను సరైన చోట గుర్తించండి.

స్నిగ్ధ ఫణి రమ్య వర్ధన్ జంతుప్రదర్శనశాలకు వెళ్ళారు వాళ్ళు అక్కడ సింహం పులి ఏనుగు జిరాఫీ కోతి మొదలైన జంతువులను చూశారు అంతే కాకుండా చిలుక నెమలి పావురం లాంటి రకరకాల పక్షులను చూశారు జంతు ప్రదర్శనశాల ముందు పండ్ల బండి ఉన్నది వారు జామ బత్తాయి అరటి పండ్లు కొని తిన్నారు ఆటో ఎక్కి ఇంటికి వచ్చారు.

(ఆ) కింది పేరాను చదువండి. ( ? ) ఈ గుర్తుకు '◯' చుట్టండి.

రవి సెలవుల్లో తాతయ్యగారి ఇంటికి వెళ్ళాడు. దారిలో గోపయ్య ఎదురయ్యాడు. "ఎవరు బాబు నీవు? ఎవరింటికి పోవాలె? నీ పేరేమిటి? మీ ఊరు ఏది?" అంటూ ప్రశ్నించాడు. రవి చిరునవ్వుతో జవాబు చెప్పాడు.

**పిల్లలూ! నేను ( ? ) వాక్యం చివర ఉంటానని గుర్తించారు కదా! నన్ను ( ? ) 'ప్రశ్నార్థక చిహ్నం' అంటరు. నేను ( ? ) వాక్యాలకు చివరన ఉంటే ఆ వాక్యాలను "ప్రశ్నార్థక వాక్యాలు" అంటారు.**


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఇ) కింది పేరాను చదువండి. ( ! ) ఈ గుర్తుకు '◯' చుట్టండి.

రాజును ఎక్కడికి వెళ్ళావని టీచర్ అడిగింది. "జూకు వెళ్ళాం టీచర్. అబ్బో! జూ ఎంత పెద్దగా ఉన్నదో! రకరకాల జంతువులు, పక్షులు చూశాం" అన్నాడు. "ఏ జంతువులు చూశారు?" అని టీచర్ రాజును అడిగింది. "బాబోయ్! పెద్ద సింహం చూశాను టీచర్!" అన్నాడు. "అట్లాగా! ఇంకా ఏమేం చూశావ్?" అని టీచర్ అడిగింది.

**పిల్లలూ! నేను ( ! ) ఆశ్చర్యకరమైన వాక్యాల చివర ఉంటానని గుర్తించారు కదా! నన్నేమంటారో తెలుసా! నన్ను ( ! ) "ఆశ్చర్యార్థక చిహ్నం" అంటారు. ఈ గుర్తు చివరగల వాక్యాలను "ఆశ్చర్యార్థక వాక్యాలంటారు". సంబోధన, ఆశ్చర్యం, సంతోషం, భయం మొదలైన భావాలను తెలిపే పదాల తర్వాత కూడా నన్ను ( ! ) ఉపయోగిస్తారు.**

(ఈ) ఇంతకు ముందు ఉన్న పాఠాలు చూసి . " ! ? " గుర్తులు ఎక్కడెక్కడ ఉన్నవో చెప్పండి.

## ప్రాజెక్టు పని



రాములమ్మ వాళ్ళు బొమ్మలు తయారుచేసినట్లు తెలుసుకున్నారు కదా! ఇట్లా బొమ్మలు తయారుచేసే వాళ్ళు ఇంకా ఎవరెవరు ఉంటారో తెలుసుకొని వారి గురించి రాసి, ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా?

1. రాములమ్మ కథను సొంతమాటల్లో చెప్పగలను. అవును / కాదు
2. ఇచ్చిన వాక్యాలను పాఠంలో గుర్తించగలను.
   వాక్యాలు ఎవరు ఎవరితో అన్నారో చెప్పగలను. అవును / కాదు
3. రాములమ్మ గురించి సొంతమాటల్లో రాయగలను. అవును / కాదు
4. బొమ్మతో మాట్లాడటాన్ని ఊహించి రాయగలను. అవును / కాదు

**సూక్తి**


మనం సంతోషంగా ఉండడానికి అత్యంత సులువైన మార్గం ఇతరులను సంతోషపరచడమే





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



**చదువు**
**ఆనందించు**

# ఎవరు నేను?

ఎవరునేను? ఎవరునేను?
కొమ్మలతో ఎత్తుగా
రెమ్మలతో గుబురుగా
అవని అంత అలుముకున్న
ఆకు పచ్చదనం నేను

పూల పరిమళాలతో
గాలి చల్లదనంతో
పండ్ల తియ్యదనంతో
ప్రేమగ నే పిలుస్తాను

ఎవరునేను? ఎవరునేను?

పిట్టలు, పురుగులు
పాములు, చీమలు
నా కొమ్మల్లో రెమ్మల్లో
సందుల్లో తొర్రల్లో
గూళ్ళు కట్టుకుంటాయి
గుడ్లు పెట్టుకుంటాయి
పసిపిల్లలు మీరంతా
నా చుట్టూ కూడుతారు

నా నీడలో ఆడుతారు
నా కొమ్మల ఎక్కి ఎక్కి
నా రెమ్మల నక్కి నక్కి
పువ్వులతో పోటీపడి
నవ్వులు చిందిస్తారు
తీయనైన పండ్లతిని
మురిసి మురిసి పోతరు

గురుతొచ్చానా? పిల్లలూ!
గురుతొచ్చానా?
చెట్టును నేను! – పచ్చని
చెట్టును నేను!
మీ జాతి మనుగడకు,
తొలిమెట్టును నేను!

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 10. మాటల ప్రయాణం

**బొమ్మను చూడండి. ఆలోచించి మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- బొమ్మలో ఎవరెవరున్నారు? వాళ్ళు ఎక్కడున్నారు?
- అక్కడ ఏం జరుగుతున్నదో చెప్పండి.
- బొమ్మలోని పక్షి కాళ్ళతో ఏం పట్టుకున్నది? అందులో ఏముండవచ్చు?

**ఉద్దేశం**

మన సామాజిక సేవా సంస్థలలో ఒకటైన తపాలా వ్యవస్థ, దాని ప్రాధాన్యం గురించి తెలియజేయడం ఈ పాఠం ముఖ్య ఉద్దేశం.



**పిల్లలూ! ఇట్లా చేయండి.**

- పాఠంలోని బొమ్మలు చూడండి. బొమ్మల గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలు మీ మిత్రులను లేదా ఉపాధ్యాయులను అడిగి లేదా "పదాలు - అర్థాలు" అనే పట్టికలో చూసి తెలుసుకొండి.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**మనం చెప్పాలనుకున్న విషయాలను ఎదురుగా ఉన్న వాళ్ళకయితే మాటల్లో చెబుతాం. దూరంగా ఉన్న వాళ్ళకు ఇవే మాటలు చెప్పాలన్నా, విషయాలు తెలుపాలన్నా ఏం చేస్తాం? మన మాటలు, భావాలు వాళ్ళకు ఎలా చేరవేయవచ్చునో తెలుసుకోవాలనుందా?... అయితే చదువండి...**

'పోస్ట్' అని కేక వినిపించింది. డేవిడ్ పోస్ట్‌మ్యాన్ ఇచ్చిన ఉత్తరాన్ని తీసుకుని "నాన్నా! "మేరీ అక్క ఉత్తరం రాసింది" అన్నాడు. మేరీ పేరు విని అమ్మ లీనా లోపలి నుంచి వచ్చింది.

"నాన్నా! అక్క ఉత్తరం రాసింది కదా! మనం కూడా మళ్ళీ రాయాల్నా?" అని డేవిడ్ అడిగాడు.

"అవును తప్పకుండా రాయాలె."

"నువ్వే రాయాలి." అన్నాడు నాన్న.

"నేనా!... ఉత్తరం ఎట్లా రాయాల్నో నాకు తెలువదు." అన్నాడు డేవిడ్.

"తెలువదంటే ఎట్లా! అక్క రాసిన ఉత్తరం చూడు. ముందు దిక్కు కుడిభాగంలో ఏం రాసింది?" అన్నాడు నాన్న.



డేవిడ్‌చూసి, "ఆ! అర్థమయింది. ముందు తేదీ, దానికింద మన ఊరిపేరు రాయాలి" అన్నాడు.

"తరువాత చూడు! అక్క, పూజ్యులైన అమ్మానాన్నలకు అని రాసింది కదా! మేము పెద్దవాళ్ళం కాబట్టి అలా రాసింది. ఐతే పెద్దవాళ్ళం రాసేటప్పుడు ప్రియమైన మేరీకి, లేదా చిరంజీవి మేరీకి అని సంబోధిస్తూ రాయాలి. తరువాత మన బాగోగులు తెలుపుతూ, అక్క బాగోగులు అడగాలి. రాయాలనుకున్న విషయం మధ్యలో రాయాలి. చివరిలో ఉత్తరం వెనుక భాగంలో ఎడమవైపు మన పేరు, చిరునామా రాయాలి. కుడివైపు అక్క పేరు, చిరునామా రాయాలి."



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

నాన్నా! నేను మంచిగనే
చదువుతున్నా. వచ్చే సెలవులకు ఇంటికి
వస్తా. మన ఇంట్లో అందరూ మంచిగనే
ఉన్నరని అనుకుంటున్న. మన
గ్రామంలో జాతర ఎప్పుడు
జరుగుతది? మా దోస్తులు గూడ
జాతరకు వస్తమంటున్నరు. ఉంటా.

మీ ప్రియమైన
మేరీ
బాన్సువాడ,
నిజామాబాదు జిల్లా.

POST CARD पोस्ट कार्ड
प्र.प्र./SPP/HYD - 2008

शाह हीरालाल केसरीमल सर्राफ
सदर बाजार सागवाड़ा ☎ 252227
916 हॉलमार्क ज्वेलरी
एच. केसरीमल ज्वेलर्स
6-7 धनलक्ष्मी मार्केट सागवाड़ा ☎ 252722




కె. రాబర్ట్
పాల్వంచ,
ఖమ్మం జిల్లా,
తెలంగాణ.

पिन PIN 5 0 7 1 1 5

(इस लाइन के नीचे न तो लिखें और न ही मुद्रित करें Do not write or print below this line)

"సరే నాన్నా! నాకు పూర్తిగా అర్థమైంది. నువ్వు చెప్పినట్లు రాసి చూపిస్తా. ఏమి రాయాలో చెప్పండి చాలు" అన్నాడు డేవిడ్. రాబర్ట్ డేవిడ్‌కు ఏమి రాయాలో చెప్పాడు.

డేవిడ్ ఉత్తరం రాసి నాన్నకు చూపించాడు. "వెరీగుడ్! బాగా రాశావు." అని మెచ్చుకున్నాడు. "పోయి ఈ ఉత్తరాన్ని మన పోస్టాఫీసు ముందున్న పోస్ట్‌బాక్స్‌లో వేసిరా!" అన్నాడు నాన్న. "సరే నాన్నా!" అని డేవిడ్ వెళ్ళాడు.

ఉత్తరం పోస్టుబాక్సులో వేసిన తర్వాత డేవిడ్‌కు పోస్టాఫీసులో ఏం జరుగుతున్నది? ఉత్తరాలు ఎట్లా చేరుతాయి? అని తెలుసుకోవాలనే కుతూహలం కలిగింది. వెంటనే అక్కడున్న పోస్టుమ్యాన్‌కు నమస్కరించాడు. ఆయన పేరు ఇక్బాల్. "పోస్టు బాక్సులో నేను వేసిన ఉత్తరం మా అక్కకు ఎట్లా చేరుతుంది అంకుల్"? అని అడిగాడు. డేవిడ్ అడిగిన తీరు చూసి పోస్టుమ్యాన్ చిరునవ్వు నవ్వాడు.

"పోస్టుకార్డు మీద మీ అక్క చిరునామా, పిన్‌కోడ్ రాశారా?" అని పోస్టుమ్యాన్ అడిగాడు.

తేది : 12.9.2014,
పాల్వంచ.

ప్రియమైన మేరీకి,

అమ్మానాన్నా, దీవిస్తూ రాస్తున్నది, మేము క్షేమం. నువ్వు క్షేమమని తలుస్తాం.


నువ్వు మంచిగ చదువుతున్నట్లు తెలిసి సంతోషపడ్డం. నీ ఆరోగ్యం పదిలం. ఇక్కడ ఫిబ్రవరి నెల చివరి వారంలో జరిగే జాతరకు నువ్వు మీ దోస్తులను తప్పకుండా తీసుకొనిరా. జాతరతో పాటు థర్మల్ కేంద్రం, కిన్నెరసాని డ్యాం కూడా చూపిద్దాం. ఇక్కడ ఎంత మంచిగుంటుందో నీకు తెలుసుకదా! తమ్ముడు బాగా చదువుతున్నాడు. పొలం పనులు జరుగుతున్నాయి.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో
బాగా చదవాలని అందరూ
అంటున్నరు. తప్పనిసరిగా అన్నీ
అర్థంచేసుకొని చదువు, అవసరమైతే
మీ సార్లను అడిగి తెలుసుకో. మీ
దోస్తులందరినీ అడిగినట్లు చెప్పు.

నీ ప్రియమైన
అమ్మా, నాన్న,
పాల్వంచ,
ఖమ్మం జిల్లా.

शाह हीरालाल केसरीमल सर्राफ
सदर बाजार सागवाड़ा © 252227
916 हॉलमार्क ज्वेलरी
एच. केसरीमल ज्वेलर्स
6-7 धनलक्ष्मी मार्केट सागवाड़ा © 252722

भारत INDIA 50
महात्मा गाँधी MAHATMA GANDHI

प्र.मु./SPP/HYD - 2008 पोस्ट कार्ड POST CARD

కె. మేరీ, మొదటి సంవత్సరం
బాన్సు ఇంజనీరింగ్ కాలేజి,
బాన్సువాడ,
నిజామాబాదు జిల్లా.

पिन PIN 5 0 3 1 8 7

(इस लाइन के नीचे न तो लिखें और न ही मुद्रित करें Do not write or print below this line)

"ఆ! రాశాం అంకుల్. అయినా పిన్‌కోడ్ ఎందుకు రాయాలి?" అని డేవిడ్ అడిగాడు.

"మంచి ప్రశ్న, పిన్ (PIN) అంటే "పోస్టల్ ఇండెక్స్ నంబరు". ఆ ఆరంకెల సంఖ్యలో ఎడమ నుండి కుడికి మొదటి అంకె రాష్ట్రాన్ని, రెండో-మూడో అంకెలు జిల్లాను, చివరి మూడంకెలు తపాలా కార్యాలయాన్ని సూచిస్తాయి. పిన్‌కోడ్ ఆధారంగా మా దగ్గరకు వచ్చిన ఉత్తరాలను ప్రాంతాలవారీగా విభజించి మూటలు కట్టి బస్సులు, రైళ్ళు, ఓడలు, విమానాల ద్వారా ఆయా ప్రాంతాలకు పంపిస్తాం. అట్ల చేరిన ఉత్తరాలను పోస్ట్‌మ్యాన్‌ల ద్వారా వారి వారి చిరునామాలకు చేరవేస్తాం. మీ అక్కకు రాసిన ఉత్తరం కూడా అట్లాగే చేరుతుంది. పిన్‌కోడ్ రాయడం వల్ల ఉత్తరాలు ఖచ్చితంగా చేరవలసిన వారికి చేరుతాయి."




"పోస్టాఫీసుల నుండి కేవలం ఉత్తరాలే పంపుతారా?" అని డేవిడ్ అడిగాడు.

"ఉత్తరాలే కాదు మనిఆర్డర్లు, రిజిష్టర్డ్ పోస్టులు, స్పీడ్ పోస్టులు, పార్సిళ్ళు, పెండ్లి పత్రికలు, గ్రీటింగ్ కార్డులు కూడా పంపచ్చు. కానీ ఇప్పుడు ఉత్తరాలు రాసేవారి సంఖ్య బాగా తగ్గిపోయింది." అన్నాడు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




"ఎందుకు తగ్గింది?"


"ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరగడంవల్ల ప్రతి ఒక్కరి చేతిలో సెల్‌ఫోన్ ఉంటున్నది. కంప్యూటర్ పరిజ్ఞానం పెరగడంవల్ల పంపించాల్సిన సమాచారాన్ని ఎస్సెమ్మెస్‌లు (SMS), ఈ-మెయిళ్ళ (E.mail) ద్వారా రెప్పపాటుకాలంలో ఎదుటివారికి చేరవేస్తున్నారు."

"పోస్టాఫీసులు ఇంకా ఏం సేవలు అందిస్తున్నాయి?"

"సేవింగ్ అకౌంట్లు, రికరింగ్ డిపాజిట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, సంచయిక నిధుల ద్వారా డబ్బు పొదుపు చేసుకోవచ్చు. జీవితబీమా పాలసీలను పొందే సౌకర్యం కూడా ఉన్నది."

"మీకు ధన్యవాదాలు! ఎన్నో విషయాలు చెప్పారు. పోస్టాఫీసు సేవల గురించి ఇప్పుడే నా స్నేహితుడు రోహిత్‌కు ఉత్తరం రాస్తా."

అని చెప్పి డేవిడ్ ఇంటికి వెళ్ళి తపాలా వ్యవస్థ సేవలను వివరిస్తూ రోహిత్‌కు ఉత్తరం రాశాడు.




SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి

### I. వినడం, ఆలోచించి మాట్లాడడం



(అ) తపాలా కార్యాలయం ద్వారా మనం ఎట్లాంటి సేవలు పొందుతున్నామో చెప్పండి.

(ఆ) సమాచారం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఎన్ని రకాలుగా చేరవేయవచ్చు? ఈ రోజుల్లో ఉత్తరాలు రాసేవారి సంఖ్య తగ్గడానికిగల కారణాలు తెలుపండి.

### II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం



(అ) కింది లేఖను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

తేది : 18-12-2015,
గోపాల్‌పూర్.

ప్రియమైన జయకు,

నీవు బాగున్నావా? నేను ఇక్కడ మంచిగానే ఉన్నాను. నువ్వు ఊరికి ఎప్పుడొస్తావా అని ఎదురుచూస్తున్న. ఇంతకూ నీకు ఉత్తరం ఎందుకు రాస్తున్నానో తెలుసా? మన ఊరిలో అందరికీ విపరీతంగా జ్వరాలు వచ్చాయి. డాక్టర్లందరు మన ఊరిలో క్యాంపు పెట్టారు. చిన్న, పెద్ద అందరినీ పరీక్షించి మందులిచ్చారు. ఊరిలోని మురుగునీరు వల్ల దోమలు పెరిగి జ్వరాలు వస్తున్నాయని చెప్పారు. నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అప్పటి నుండి అందరూ ఊర్లో దోమల నిర్మూలన కోసం జాగ్రత్తలు తీసుకొంటున్నారు.

నువు ఇక్కడికి వచ్చాక ఇంకా చాలా ముచ్చట్లు చెప్తా. ఇంట్లో అందర్ని అడిగినట్లు చెప్పు.

ఇక ఉంటా!

ఇట్లు
జి. రేణుక
గోపాల్‌పూర్.

పి. జయ,
ఇ.నెం. 5-11-182/4E,
నయీంనగర్,
హన్మకొండ,
వరంగల్ జిల్లా - 506009.

SCERT TELANGANA




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(1) ఉత్తరం ఎవరు రాశారు? ఎవరికి రాశారు?

(2) ఊరిలో అందరికీ జ్వరాలు ఎందుకు వచ్చాయి?

(3) డాక్టర్లు ఏం చెప్పారు?

(4) జ్వరాలు రాకుండా ఉండుటకు ఏం జాగ్రత్తలు తీసుకొంటున్నారు?

(5) రేణుక ఎక్కడ ఉంటున్నది?

## III. ఆలోచించి సొంతంగా రాయడం (స్వీయరచన)



(అ) ఉత్తరాలు ఎవరెవరికి రాయవచ్చు? ఎందుకు?

(ఆ) పోస్టాఫీసు సేవల గురించి సొంతమాటల్లో రాయండి.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## IV. పదజాలం



(అ) కింది పట్టికలో నిలువు, అడ్డం వరుసల్లో పాఠానికి సంబంధించిన కొన్ని పదాలు ఉన్నాయి. ఆ పదాలు రాయండి. వీటిలోని కొన్ని పదాలతో వాక్యాలు పూరించండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఫ | సాం | కే | తి | క |
| లి | వ్య | వ | స్థ | కు |
| తం | రా | తు | ప్రా | తూ |
| సే | వ | లు | చీ | హ |
| బ | ట్వా | డా | న | లం |
| చి | రు | నా | మా | రా |
| ధి | పో | దు | పు | క |

(ఆ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

(1) చిరునామా : ______________________

(2) బట్వాడా : ______________________

(3) పిన్ కోడ్ : ______________________

(4) పోస్ట్‌మాన్ : ______________________

(ఇ) మన చుట్టూ ఎందరో ఏదో ఒక విధంగా మనకు సేవలను అందిస్తున్నవారే? మీ మిత్రులతో చర్చించి ఎవరెవరు ఎలాంటి సేవలందిస్తున్నారో రాయండి.

| వ్యక్తులు | వారు అందించే సేవలు |
|---|---|
| ఉపాధ్యాయుడు | |
| డాక్టరు | |
| సైనికుడు | |
| పోస్టుమ్యాన్ | |
| పాఠశాల వంట మనిషి | |
| ఆరోగ్య కార్యకర్త | |
| అంగన్‌వాడి కార్యకర్త | |
| కార్మికులు | |
| రైతులు | |
| బస్సు డ్రైవరు | |
| రోడ్లు శుభ్రం చేసేవారు | |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఈ) సమాచారాన్ని అందించే సాధనాల పేర్లు కింద ఉన్నవి. వాటికి సంబంధించిన పదాలను రాయండి.

ఉదా:- ఉత్తరం : ఊరు, తేది, అడ్రస్, విషయం, రాసినవారు, ........., .........

(1) సెల్‌ఫోన్ : ______________________

(2) కంప్యూటర్ : ______________________

(3) వార్తా పత్రికలు : ______________________

(4) పుస్తకాలు : ______________________

## V. సృజనాత్మకత / ప్రశంస



(అ) మీ పాఠశాల సమస్యల గురించి ప్రధానోపాధ్యాయులకు ఉత్తరం రాసి స్కూలు పోస్ట్‌బాక్సులో వేయండి.

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది పేరా చదువండి. ( . , ! ) గుర్తులను అవసరం ఉన్న చోట పెట్టండి.

అక్బరుపాదుషా మామిడిపండ్లు తింటున్నాడు. తాను తినగా మిగిలిన తొక్కలు టెంకలు మహారాణి పళ్ళెం దిక్కు జరిపి అక్బరు పాదుషా పకపక నవ్వుతూ "చూశావా బీర్బల్ ఎంత విచిత్రంగా ఉందో నేను ఇంతవరకు ఒక్క పండు కూడా తినలేదు కాని ఈ మహారాణి చూడు అప్పుడే ఎన్ని మామిడి పళ్ళు ఆరగించిందో" అన్నాడు బీర్బల్ ఆశ్చర్యంగా పాదుషావైపు చూసి "రాణిగారు మాత్రం ఎన్ని పండ్లు తిన్నారు హుజూర్? వారు మీకంటే మెల్లగనే ఆరగిస్తున్నారు కదా?" అన్నాడు. రాణి మాత్రం వంచిన తల ఎత్తలేదు మౌనంగా పాదుషా మాటలు వినసాగింది. పాదుషా రాణి పళ్ళెం వైపు చూపిస్తూ "సరిగా చూడు బీర్బల్ ఆమె పళ్ళెం పక్కన ఎన్ని తొక్కలు పడి ఉన్నాయో ఎన్నిటెంకెలు గుట్టపడి ఉన్నవో పాపం మహారాణికి ఎంత ఆకలిగా ఉన్నదో!" అన్నాడు నవ్వుతూ, "రాజా, రాణీగారు పళ్ళు తిని తొక్కలు టెంకలు మిగిల్చారు కాని మీరు అవి కూడా మిగల్చలేదు. తినడంలో మీరే పరాక్రమవంతులు" అన్నాడు బీర్బల్. అక్బర్ టక్కున నోరు మూసుకున్నాడు.

(అ) బ్రాకెట్‌లో గల ప్రశ్నార్థక పదాలు చదువండి. వీటి ఆధారంగా కింది వాక్యాలను ప్రశ్నార్థక వాక్యాలుగా రాయండి.

( ఎవరు, ఎప్పుడు, ఎందుకు, ఏమి, ఎలా, ఎక్కడ, ఏ )

ఉదా: నాయన బజారుకు పోయి కూరగాయలు తెచ్చాడు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

నాయన బజారుకు పోయి ఏమి తెచ్చాడు?

(1) అమ్మ చేసిన లడ్డూలు తమ్ముడు తిన్నాడు.

_______________

(2) లత తన పుస్తకం ఇవ్వమని అడిగింది.

_______________

(3) సూర్యుడు తూర్పు దిక్కున ఉదయిస్తాడు.

_______________

(4) కేస్లాపూర్‌లో నాగోబా జాతర జరుగుతుంది.

_______________

(5) ఐనవోలు జాతర చూసేటందుకు మేమందరం వెళ్ళాం.

_______________

(6) రమ సినిమాకు వెళ్ళలేదు.

**ప్రాజెక్టు పని**



**మీ బంధువుల పేర్లు, వాళ్ళ చిరునామాలు సేకరించి రాయండి. వాటిని గోడపత్రికలో ప్రదర్శించండి.**

## నేనివి చేయగలనా?

1. తపాలా కార్యాలయం ద్వారా మనం పొందే సేవల గురించి చెప్పగలను. — అవును / కాదు
2. పాఠం ధారాళంగా చదువగలను. పాఠం ఆధారంగా వాక్యాలు సరిచేసి రాయగలగను. — అవును / కాదు
3. తపాలా వ్యవస్థ గురించి, మనం పొందే సేవల గురించి సొంతమాటల్లో రాయగలను. — అవును / కాదు
4. పాఠశాల సమస్యల గురించి ప్రధానోపాధ్యాయులకు ఉత్తరం రాయగలను. — అవును / కాదు

**సూక్తి**

**ప్రభుత్వ ధనం అంటే ప్రజల ధనమే. అందుకే ప్రభుత్వ సేవలను సరిగా వినియోగించుకోవాలి.**





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

# పదాలు - అర్థాలు

**అ**

అంగడి = సంత
అంచు = చివర, కొస
అతిథి = తిథి, నియమములు చూసుకోకుండా వచ్చేవాడు
అదను = సమయం
అనువు = అనుకూలం, యోగ్యం
అపకారము = చెడు, కీడు
అమృతం = దేవతల ఆహారం (మరణం లేకుండా చేసేది)
అమితం = ఎక్కువ
అర్హత = తగిన, యోగ్యత
అలికిడి = చప్పుడు
అలుముకున్న = వ్యాపించియున్న
అవధులు = హద్దులు
అవని = భూమి
అవాక్కయ్యాడు = ఆశ్చర్యపోయాడు

**ఆ**

ఆకర్షణీయం = ఆకట్టుకోవడం
ఆకళింపు = గ్రహించు, అవగాహన చేసుకోవడం
ఆకృతి = ఆకారం
ఆత్రం = తొందర
ఆనకట్ట = నదికి, ఏటికి అడ్డుకట్ట
ఆవేదన = మనసులోబాధ తెలుపుట

**ఇ**

ఇనుపగజ్జలతల్లి = దరిద్రదేవత
ఇరవు = స్థానము, తగిన

**ఈ**

ఈసురోమని = బలహీనంతో, నీరసించి
ఈసు = కోపం, ఈర్ష్య

**ఉ**

ఉత్పత్తి = జననం, పుట్టుక
ఉపకారం = మంచి, మేలు

**ఎ**

ఎదగాలి = పెరగాలి, అభివృద్ధి చెందాలి
ఎన్నక = లెక్కించక, వెతుకక
ఎరిగి = తెలుసుకొని

**ఒ**

ఒసంగు = ఇచ్చు

**క**

కలకండ = నవోతు, పటికబెల్లం, మిశ్రి
కల్ల = అబద్ధము
కలిమి = సంపద
కవనము = కవిత్వం, పాండిత్యం
కాపుబడుట = కాచుట
కుతూహలం = సంతోషం, ఆనందం
కూడలి = నాలుగు తోవలు కలిసేచోటు
కూరిమి = ప్రేమ, స్నేహం, సోపతి
కేన్వాసు = చిత్రకారుడు చిత్రం గీయడానికి వస్త్రం బిగించిన చట్రం
కైత = కవిత
కొరత = వెలితి, కొదువ, తక్కువ
కోన = అడవి

**ఖ**

ఖడ్గం = కత్తి

**గ**

గజము = ఏనుగు
గణము = గుంపు, సమూహము
గని = బిలం, గొయ్యి
గగ్గెర = మోకాళ్లకిందివరకు ఉండే చిన్న లంగా
గోల = లొల్లి
గ్రావము = కొండంత పెద్దరాయి

**ఘ**

ఘనత = గొప్పదనం
ఘనుడు = గొప్పవాడు

**చ**

చను = పోవు
చవితి / చతుర్థి = పౌర్ణమి / అమావాస్య తరువాత నాలుగో రోజు / తిథి
చాటుట = చెప్పుట
చింతించుట = బాధపడుట, ఆలోచించుట
చెలిమి = స్నేహం, సోపతి

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**జ**

| | | |
|---|---|---|
| జలపాతం | = | కొండమీది నుంచి కిందికి జారే నీటి ప్రవాహం |
| జలాశయం | = | నీటితో కూడినది |
| జవాన్లు | = | సైనికులు |
| జాతీయసమైక్యత | = | జాతి అంతా ఒక్కటే అన్న భావన |
| జీను | = | గుర్రం వీపుమీద కూర్చోవడానికై వేసేది |
| జీవం | = | ప్రాణం |

**త**

| | | |
|---|---|---|
| తనయుడు | = | కొడుకు |
| తథ్యము | = | నిజము |
| తరగని | = | తగ్గిపోని |
| తరగలు | = | అలలు |
| తరుణం | = | సమయం, అవకాశం |
| తరువులు | = | చెట్లు |
| తళుకు | = | మెరుపు |
| తుద | = | చివర |
| తెప్పలుగ | = | ఎక్కువగా, వేగముగా |
| తెరువు | = | దారి, జోలి, పద్ధతి |
| తొలికారు | = | తొలికాలం |
| త్రివేణి సంగమం | = | మూడు నదులు కలిసే ప్రదేశం |

**ద**

| | | |
|---|---|---|
| దిక్కు | = | దిశ, వైపు |
| దీప్తి | = | ప్రకాశం |
| దీమసు | = | ధైర్యము |
| దూత | = | రాయబారి, ప్రతినిధి |

**న**

| | | |
|---|---|---|
| నందనుడు | = | కుమారుడు, కొడుకు |
| నలుగుపిండి | = | స్నానానికి ఉపయోగించే పిండి |
| నాదాలు | = | ధ్వనులు, శబ్దాలు |
| నింగి | = | ఆకాశము |
| నిక్కము | = | నిజము |
| నిగ్రహించి | = | ఓపికతో ఉండి, సహనం వహించి |
| నిమజ్జనం | = | అనుపుట, స్నానం, మునుగుట |
| నిమురు | = | ప్రేమగా చేతితో దువ్వడం |
| నెపము | = | తప్పు, వంక |
| నైవేద్యం | = | దేవునికి నివేదించేది (ప్రసాదం) |

**ప**

| | | |
|---|---|---|
| పదను | = | తడి |
| పదిలం | = | జాగ్రత్త, పైలం, భద్రం |
| పరవశించు | = | ఆనందించు |
| పరిష్కరించడం | = | చక్కబెట్టడం |
| పరులు | = | ఇతరులు |
| పలువురు | = | అనేకులు, అందరు |
| పవిత్రం | = | పరిశుద్ధం |
| పస | = | సారం, సమృద్ధి |
| పసచెడు | = | బలహీనం కావడం, సారం తగ్గడం |
| పసరు | = | ఆకురసం |
| పానవట్టం | = | లింగపీఠం |
| పామరుడు | = | తెలివి తక్కువవాడు |
| పాయ | = | చీలిక (ఒక నదిలో నుండి చీలిపారినది) |
| పిన్న | = | చిన్న |
| పుక్కిట | = | నోటి లోపలి భాగం |
| పుష్కరం | = | 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చేకాలం |
| పూని | = | ప్రయత్నించి, ఆరంభించి |
| పేరిణి | = | ఒక రకమైన నృత్యం |
| పొలి | = | లాభం |
| పొలికేక | = | పెద్దకేక |
| పోకడ | = | ప్రవర్తన, నడత |
| ప్రతిబింబించు | = | ప్రతిఫలించు |
| ప్రతిష్ట | = | గౌరవము, కీర్తి, నిలుపుట |
| ప్రతీక | = | గుర్తు |
| ప్రతీతి | = | ప్రసిద్ధి |
| ప్రదక్షిణం | = | చుట్టు తిరుగుట |
| ప్రమథగణాలు | = | శివుని భటుల సమూహాలు |
| ప్రశంస | = | స్తుతి, పొగడు, మెప్పు |
| ప్రసిద్ధి | = | ఖ్యాతి |
| ప్రాచీన గ్రంథం | = | పూర్వకాలపు పుస్తకం |
| ప్రాధాన్యం | = | ఘనత, ప్రాముఖ్యత, మహత్వం |
| ప్రారంభం | = | మొదలు |
| ప్రాల్మాలి | = | సోమరితనం |

**బ**

| | | |
|---|---|---|
| బంధువులు | = | చుట్టాలు |
| బట్వాడ | = | పంచిపెట్టడం |
| బాట | = | త్రోవ, దారి |

**భ**

| | | |
|---|---|---|
| భారీఎత్తున | = | పెద్దఎత్తున, గొప్పగా |
| భావించుట | = | అనుకొనుట |
| భాసిల్లుట | = | ప్రకాశించుట |
| భిన్నం | = | ప్రత్యేకం, విరిగిపోవడం |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

భిక్షాటన = బిచ్చమెత్తుకోవడం
భువి = భూమి, నేల
భూమీశులు = భూమికి అధిపతులు, రాజులు

మ

మంకు = మొండితనం
మతసామరస్యము = ఇతర మతాలను సమానంగా గౌరవించడం
మనుగడ = జీవనం, జీవనోపాయం
మనుజుడు = మనిషి
మర్మరాలు = బొంగులు, పేలాలు, బొనుగులు, ఒక రకమైన తినుపదార్థం
మలికారు = తరువాతి కాలం
మహి = భూమి
మావటివాడు = ఏనుగును నడిపించేవాడు
ముల్లోకములు = భూలోకము, స్వర్గలోకము, నరక లోకము
మూలాధారం = ముఖ్యమైనది
మోజు = ఆశ, అభిలాష, ఇష్టం

య

యశం = కీర్తి, గొప్పతనం
యుగం = నియమితకాలం

ర

రమ్యము = అందం, మనోహరం
రాజిల్లు = ప్రకాశించు
రౌతు = గుర్రపు స్వారి చేసేవాడు

ల

లావు = బలము
లెహంగా = లంగా

వ

వట్టివేర్లు = ఉశీరము (మంచి సువాసన గల ఒక గడ్డి మొక్క వేర్లు)
వడి = వేగం
వన్నెచిన్నెలు = అందాలు
వసార = అరుగు, వరండా
వ్యవస్థ = శాస్త్ర నిరూపిత నియమం, ఒడంబడిక
వ్యాధులు = రోగాలు
విందు = చుట్టాలు మొ॥ వారికి పెట్టే భోజనం
విఘ్నము = అడ్డు, అవాంతరం
విజ్ఞానం = మంచిజ్ఞానం, తెలివి
వినియోగం = ఉపయోగం
విపరీతము = గొప్ప, ఎక్కువ
విరసము = కొట్లాట, కలహము
విలపించు = దుఃఖించు, ఏడ్చు
వృథా = వ్యర్థం
వెదజల్లు = వ్యాపింపజేయు
వేగపడు = తొందరపడు
వేడుక = పండుగ
వేదిక = రంగస్థలం, అరుగు, మంచె
వేల్పు = దేవుడు
వైభవంగా = చాలా గొప్పగా

శ

శతకం = నూరు పద్యాలు కలది
శుభకార్యం = మంచిపని

స

సంచయిక = పొదుపు
సంపద = ఆస్తి, ఐశ్వర్యం, ధనం
సంప్రదాయం = తరతరాలుగా వచ్చే ఆచారం
సంహరించు = చంపు
సమయస్ఫూర్తి = సమయానికి తగ్గట్లుగా తెలివినుపయోగించడం
సరిహద్దు = పొలిమేర
సహకారం = సహాయం
సాగునీరు = వ్యవసాయానికి ఉపయోగించే నీరు
సాధనాలు = పనిముట్లు
స్థాపించు = నెలకొల్పు
సామరస్యం = సయోధ్య, సాన్నిహిత్యం, ఐకమత్యం
సాహసం = ధైర్యం, పరాక్రమం, శౌర్యం
సిరులు = సంపదలు
సుమతి = మంచిబుద్ధి
సేద్యం = పైరుపెట్టుట, కృషి, సాగు
సోన = సన్నవాన
సౌఖ్యం = సుఖం
సౌభాగ్యం = సుభగత్వం, మంచి, శుభం చేకూరడం
సౌరు = అందము

హ

హంగులు = సౌకర్యాలు
హడావుడి = తొందరపడు, ఆత్రము
హేమము = బంగారము

క్ష

క్షేత్రం = పొలం, భూమి



Downloaded from https:// www.studiestoday.com